www.peoplesnews.in

# హైదరాబాద్ పీపుల్స్ న్యూస్

ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 196 శనివారం, ఏప్రిల్ 11, 2026, పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad







## పేదల ప్రభుత్వంపై ప్రతిపక్షాల
# బురద రాజకీయం

- వారికంటిన బురదను మాకు అంటించే ప్రయత్నం
- సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం,ఏప్రిల్ 10 :** ప్రతిపక్షానికి చెందిన కొంతమంది వారికి అంటిన బురదని అధికార పార్టీకీ, అధికార పార్టీ నాయకులకు అంటించాలని చూస్తున్నారని ఎవరు ఎన్ని కారుకూతలు కూసినా భవిష్యత్తు లో ఇందిరమ్మ ప్రభుత్వంని ప్రజలు దీవించడానికి సిద్ధంగా ఉన్నారని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మిగతా2లో...




## రాజ్యసభ సభ్యుడిగా
# నితీశ్ ప్రమాణం

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 10 :** బీహార్ ముఖ్యమంత్రి నితీష్‌కుమార్ శుక్రవారం రాజ్యసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్యసభ చైర్మన్ మిగతా2లో...

## ప్రారంభోత్సవానికి రెడీ అవుతున్న
# భోగాపురం

- జూలైలో ప్రారంభోత్సవానికి తేదీలు ఖరారు
- జూలై 5వ తేదీ లేదా 8వ తేదీన డేట్లు ఫిక్స్ చేసిన ప్రభుత్వం
- ప్రారంభోత్సవానికి ప్రధాని మోడీకి ఆహ్వానం



**విశాఖపట్నం,ఏప్రిల్ 10 :** ఉత్తరాంధ్ర ప్రజల దశాబ్దాల కల, ఏపీ ప్రతిష్మాత్మక ప్రాజెక్టు భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం ప్రారంభోత్సవానికి ముహూర్తం ఖరారైంది. జూలై మొదటి వారంలో ఈ విమానాశ్రయం ప్రారంభం కానుండటంతో ఉత్తరాంధ్ర రూపురేఖలు మారిపోనున్నాయి. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులు తుది దశకు చేరుకున్నాయి. జూలై 5వ తేదీ లేదా 8వ తేదీన ఈ విమానాశ్రయాన్ని ప్రారంభించాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించారు. ఈ విమానాశ్రయ ప్రారంభోత్సవానికి రావాల్సిందిగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఇప్పటికే ఆహ్వానం పంపారు. మోదీ షెడ్యూల్ ఆధారంగా జూలై 5వ తేదీ లేదా 8వ తేదీల్లో ఒకటి ఖరారు కానుంది. జూన్ 30వ తేదీ కల్లా మిగిలిన అన్ని పనులను పూర్తి చేయాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఇందుకోసం అదనపు సిబ్బందిని మోహరించి రాత్రింబవళ్లు పనులు కొనసాగిస్తున్నారు. అంతర్జాతీయ విమానాల రాకపోకల కోసం అవసరమైన ఇమ్మిగ్రేషన్ స్టేటస్ నోటిఫికేషన్‌ను త్వరగా మిగతా2లో...



# పిచ్చి వాగుడు వాగితే ఖబర్దార్

- అంగన్‌వాడీలకు సెల్‌ఫోన్లపై దుష్ప్రచారమా: మండిపడ్డ మంత్రి సీతక్క

**భద్రాద్రి కొత్తగూడెం,ఏప్రిల్ 10 :** అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేయడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని స్త్రీ శిశు సంక్షేమ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క అన్నారు. అంగన్వాడీ అంటే అమ్మఒడి అంటూ సీతక్క అభివర్ణించారు. మినీ అంగన్వాడీలను కాంగ్రెస్ ప్రభుత్వం మిగతా2లో...

## పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై
# కాంగ్రెస్ ఫోకస్


- మహిళా బిల్లు, డిలిమిటేషన్ అంశాలపై చర్చ
- ఈ రెండు అంశాలపై కాంగ్రెస్ సుదీర్ఘ కసరత్తు
- రాజకీయ లబ్ధికోసంమే ప్రత్యేక సమావేశాలన్న ఖర్గే
- తెలంగాణలో డీ లిమిటేషన్‌నూ రేవంత్ నివేదిక సమర్పణ



**న్యూఢిల్లీ,ఏప్రిల్ 10 :** జాతీయ రాజకీయాల్లో రాబోయే మార్పులు, కేంద్ర ప్రభుత్వ వ్యూహాలను తిప్పికొట్టే దిశగా కాంగ్రెస్ అగ్రనాయకత్వం సమాలోచనలు చేసింది. ముఖ్యంగా పార్లమెంటు ప్రత్యేక సమావేశంలో అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించారు. మహిళా బిల్లు, సీట్లు పెంపుదల వంటి రెండు అంశాలపై వ్యూహాత్మకంగా ఉండాలని నిర్ణయించారు. దేశ రాజధాని ఢిల్లీ ఇందిరాభవన్‌లో మిగతా2లో...

# పదేళ్లలో తెలంగాణను ఆగం చేశారు

- ఇప్పుడేమో ఘనకార్యాలు చేసినట్లు బిల్డప్
- హరీష్ రావు వ్యాఖ్యలపై మండిపడ్డ జూపల్లి



**హైదరాబాద్,ఏప్రిల్ 10 :** గత ప్రభుత్వ నాయకులకు సరైన ఆలోచన, అవగాహన లేక రాష్ట్రానికి తీవ్ర నష్టం చేశారని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. నీళ్లు లేని చోట మాత్రం పదేళ్లలో అనేక ప్రాజెక్టులు కట్టారని విమర్శించారు. కాళేశ్వరం ఇందుకు నిదర్శనమని అన్నారు. పలమూరులో పదేళ్లుగా ఒక్క పని చేయలేదని అన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ధనిక రాష్ట్రం అప్పగిస్తే, రూ. 8 లక్షల కోట్లు ఎందుకు అప్పు చేశారని మిగతా2లో...

## కాళేశ్వరాన్ని రెండేళ్లుగా
# ఎందుకు నానబెట్టారు

- ఇప్పుడే రిపేర్లు చేయడంలో ఆంతర్యం ఏమిటో..?
- గతంలోనే చేసివుంటే రైతులకు మేలు జరిగేది కదా..?
- కేవలం కమిషన్ల కోసమేనేమో అన్న అనుమానాలు
- రియల్ ఎస్టేట్ కోసమే ఫ్యూచర్ సిటీ జపం
- జిహెచ్ఎంసిలో తీవ్ర అవినీతి జరుగుతోంది
- మీడియా సమావేశంలో జాగృతి అధ్యక్షురాలు కవిత



**హైదరాబాద్,ఏప్రిల్ 10 :** కాళేశ్వరాన్ని వినియోగంలోకి తేవాలని ప్రభుత్వం నిర్ణయించడాన్ని స్వాగతిస్తున్నట్లు తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత అన్నారు. రెండున్నరేళ్లు దారుణంగా వ్యవహరించి పంటలు ఎండబెట్టారని ఆరోపించారు. ఇప్పటికే ఈ న ఇర్ణయం తీసుకుని ఉంటే రైతులకు మేలు జరిగి ఉండేదని అన్నారు. హైదరాబాద్‌లో కవిత మీడియాతో మాట్లాడుతూ..కమిషన్ల కోసమే ఇప్పుడు కాళేశ్వరానికి మరమ్మతులు అంటున్నారని మండిపడ్డారు. మున్సిపల్, అర్బన్ ఫారెస్ట్రీలో తీవ్రమైన అవినీతి జరుగుతోందన్నారు. రియల్ ఎస్టేట్ కోసం ఫ్యూచర్ సిటీ పేరుతో హైదరాబాద్‌కు నష్టం చేయవద్దని కోరారు. అలాగే జీహెచ్ఎంసీలో తీవ్ర అవినీతి జరుగుతోందని కవిత ఆరోపించారు. అనేక గ్రామాలు జీహెచ్ఎంసీ పరిధిలో కలిసినా సరైన అభివృద్ధి జరగడం లేదని విమర్శించారు. హెచ్ఎండీఏ పరిధిలో 35 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టారని తెలిపారు. ఆ మొత్తాన్ని హైదరాబాద్ అభివృద్ధికి ఉపయోగించలేదని కవిత ఆరోపించారు. మిగతా2లో...

# కేబుల్ జర్నలిస్టులకు అక్రిడేషన్లు

- వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్న కమిషనర్

2లో

## రాష్ట్రపతి, ప్రధానులతో
# గవర్నర్ భేటీ

**న్యూఢిల్లీ,ఏప్రిల్ 10 (పిసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా శుక్రవారం ఢిల్లీలో రాష్ట్రపతి, ప్రధానులను మిగతా2లో...



## అన్నా.. నన్ను దేవుడే
# పంపిండు...

## మీతో కలిసి పని చేయమని చెప్పిండు

- ఎర్రవల్లిలో కెసిఆర్‌తో జీవన్ రెడ్డి భేటీ
- ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని పలకించిన కెసిఆర్



**గజ్వేల్,ఏప్రిల్ 10 :** బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి శుక్రవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి కేసీఆర్‌ను పలకరిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. ' అన్నా.. నన్ను దేవుడే పంపిండు. మీతో కలిసి పని చేయమని' అంటూ కేసీఆర్‌ను ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన మిగతా2లో...




# డిజిపి ఎదుట లొంగిపోయిన కేశాలు

- మొత్తం 42 మంది ఆయుధాలతో లొంగుబాటు
- వారికి పునరావాసం కల్పిస్తామన్న శివధర్ రెడ్డి

**హైదరాబాద్,ఏప్రిల్ 10 :** తెలంగాణ పోలీసుల ఎదుట మావోయిస్టు అగ్రనేత, పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ డిప్యూటీ కమాండర్ సోడిమల్ల కేశాలు లొంగిపోయారు. అతనితోపాటు మొత్తం 42 మంది మావోయిస్టులు సరెండర్ అయ్యారు. ఛత్తీస్‌గఢ్- తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టల నుంచి వచ్చి వీరంతా మిగతా2లో...

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక




## ప్రారంభోత్సవానికి రెడీ అవుతున్న భోగాపురం

(మొదటి పేజీ తరువాయి)

పూర్తి చేయాలని సీఎం చంద్రబాబు కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే ఈ విమానాశ్రయాన్ని కస్టమ్స్ ఎయిర్ పోర్ట్‌గా కేంద్రం నోటిఫై చేసింది. విమానాశ్రయానికి వెళ్లే ప్రయాణికులకు ట్రాఫిక్ కష్టాలు లేకుండా ప్రభుత్వం భారీ ప్రణాళికలు సిద్ధం చేసింది. విశాఖపట్నం నుంచి భోగాపురం వెళ్లే మార్గంలో అత్యంత రద్దీగా ఉండే ఆనందపురం జంక్షన్ వద్ద ట్రాఫిక్ సమస్యను పరిష్కరించడానికి ఫ్లైఓవర్ అలైన్‌మెంట్‌ను ఖరారు చేశారు. దీనికి సంబంధించిన డీపీఆర్ 45 రోజుల్లో సిద్ధం కానుంది. భోగాపురం వరకు మెట్రో సౌకర్యాన్ని కల్పించేందుకు సంస్థ సవరించిన డీపీఆర్‌ను సిద్ధం చేస్తోంది. ఇది డబుల్ డెక్కర్ మోడల్‌లో ఉండబోతోంది (కింద రోడ్డు, పైన మెట్రో). విశాఖ స్టీల్ ప్లాంట్ నుంచి భోగాపురం వరకు ఈ కారిడార్ విస్తరించనుంది. రోడ్ నంబర్ 12, 14 పనుల కోసం అటవీ, రక్షణ శాఖల అనుమతులను వేగవంతం చేశారు. తీర ప్రాంతం వెంట విశాఖను భోగాపురంతో కలిపే ప్రత్యేక కోస్టల్ కారిడార్ పనులు కూడా ఊపందుకున్నాయి. భోగాపురం ఎయిరోసిటీ, ఐటీ హబ్స్, లాజిస్టిక్ పార్కుల వల్ల ఈ ప్రాంతంలో వేలాది మందికి ఉపాధి లభించనుంది. అంతర్జాతీయ ప్రమాణాలతో కూడిన ఈ విమానాశ్రయం వల్ల ఉత్తరాంధ్రలోని పర్యాటక ప్రాంతాలకు అంతర్జాతీయ గుర్తింపు లభిస్తుంది. ఫార్మా, మత్స్య పరిశ్రమల ఎగుమతులకు ఈ విమానాశ్రయం కేంద్ర బిందువుగా మారనుంది. భోగాపురం ఎయిర్ పోర్టు, మూలపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టు త్వరలో పూర్తవుతాయని కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు వ్యాఖ్యానించారు. కేందప్రభుత్వ సహకారంతో ఏపీ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. భోగాపురం ఎయిర్ పోర్టు జూలై మొదటి వారంలో ప్రారంభించాటానికి చర్యలు చేపట్టామని తెలిపారు. ఉత్తరాంధ్ర ప్రాంతానికి ఇదో మైలు రాయని ఉద్ఘాటించారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ చేతుల మీదుగా భోగాపురం ఎయిర్ పోర్టు ప్రారంభించటానికి ప్రయత్నిస్తున్నామని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

## పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలపై కాంగ్రెస్ ఫోకస్

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీసమావేశం అత్యంత ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర ప్రభుత్వం త్వరలో నిర్వహించనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల నేపథ్యంలో ప్రధాన ప్రతిపక్షంగా అనుసరించాల్సిన వ్యూహాలపై చర్చించేందుకు ఈ భేటీని ఏర్పాటు చేసినట్లు సమాచారం. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే అధ్యక్షతన ఈ కీలక సమావేశం ప్రారంభమైంది. ఈ భేటీకి కాంగ్రెస్ పార్టీకి చెందిన అగ్రనేతలు, వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులు హాజరయ్యారు. అనారోగ్య కారణాల దృష్ట్యా సోనియా గాంధీ, సీనియర్ నేత పి. చిదంబరం వర్చువల్‌గా పాల్గొన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, కేసీ వేణుగోపాల్, జైరాం రమేశ్, సల్మాన్ ఖుర్షీద్, అంబికా సోనీ, సచిన్ పైలట్, భూపేశ్ బగేల్ తదితరులు ప్రత్యక్షంగా హాజరయ్యారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, కర్ణాటక సీఎం సిద్ధరామయ్య, హిమాచల్ ప్రదేశ్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుక్కు ఈ సమావేశంలో పాల్గొని తమ రాష్ట్రాల నివేదికలను సమర్పించారు. కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలను ప్రకటించిన నేపథ్యంలో కాంగ్రెస్ ప్రధానంగా ఈ క్రింది అంశాలపై తన వాణిని వినిపించాలని నిర్ణయించింది. చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుపై కాంగ్రెస్ పార్టీ స్పష్టమైన వైఖరిని ఖరారు చేయనుంది. ఓబీసీ మహిళలకు ఉప కోటా కల్పించాలనే డిమాండ్‌పై కూడా చర్చించారు. 2026 తర్వాత జరగనున్న నియోజకవర్గాల పునర్విభజన వల్ల దక్షిణాది రాష్ట్రాలకు జరిగే అన్యాయంపై సీఎంలు రేవంత్ రెడ్డి, సిద్ధరామయ్య తమ వాదనలు వినిపించారు. అంతర్జాతీయంగా నెలకొన్న ఉద్రిక్తతలు, భారతదేశంపై వాటి ప్రభావం, భారత్ అనుసరిస్తున్న విదేశాంగ విధానంపై చర్చించారు. కేవలం మూడు రోజుల పాటు జరగనున్న పార్లమెంటు ప్రత్యేక సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకురాబోయే బిల్లులను ఎలా అడ్డుకోవాలి లేదా చర్చలో ఎలా పైచేయి సాధించాలనే అంశంపై సభ్యులకు కాంగ్రెస్ అగ్రనేతలు దిశానిర్దేశం చేశారు. రాబోయే సార్వత్రిక ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని నరేంద్రమోదీ ప్రభుత్వం అనూహ్యంగా ప్రత్యేక సమావేశాలను పిలవడంతో ఈ అచిఅ భేటీకి ప్రాధాన్యం సంతరించుకుంది. ముఖ్యంగా తెలంగాణ వంటి రాష్ట్రాల్లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, పార్టీ బలోపేతంపై సీఎం రేవంత్‌రెడ్డి సీడబ్ల్యూసీ సమావేశంలో కీలక ప్రసంగం చేసే అవకాశం ఉంది. సీడబ్ల్యూసీ సమావేశంలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు ఎన్నికల ప్రయోజనాల కోసమేనని చెప్పారు. ఇప్పటివరకు కేంద్ర ప్రభుత్వం నుంచి అధికారికంగా ఎటువంటి ప్రతిపాదన కాంగ్రెస్ ముందుకు రాలేదని అన్నారు. మహిళా రిజర్వేషన్ల విషయంలో కాంగ్రెస్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. హైదరాబాద్‌లో జరిగిన సీడబ్ల్యూసీ సమావేశంలోనే మహిళా రిజర్వేషన్లపై స్పష్టతని ఇచ్చామని, కేంద్రాన్ని డిమాండ్ కూడా చేశామని ప్రస్తావించారు. వెస్ట్ బెంగాల్, తమిళనాడు ఎన్నికలు జరుగుతున్న వేళ హఠాత్తుగా మహిళా రిజర్వేషన్ల బిల్లు సవరణ, పునర్విభజన చట్టం సవరణ బిల్లులను తెరపైకి తీసుకువచ్చారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాక అఖిలపక్ష సమావేశం పెట్టాలని పార్లమెంటులో ప్రతిపక్ష పార్టీలన్నీ కోరాయని గుర్తుచేశారు. కేంద్ర ప్రభుత్వం తమ ప్రయోజనాల కోసం ప్రయత్నం చేస్తుందని మల్లికార్జున ఖర్గే పేర్కొన్నారు.

## కాళేశ్వరాన్ని రెండేళ్లుగా ఎందుకు నానబెట్టారు

(మొదటి పేజీ తరువాయి)

మరో 1,140 కోట్ల రూపాయలను అదే పద్ధతిలో కాంట్రాక్టులు ఇచ్చారని వెల్లడించారు. ఇది ఆర్థిక శాఖ నిబంధనలకు వ్యతిరేకమని చెప్పుకొచ్చారు. రూ.50 కోట్ల టెండర్ వేస్తే దాదాపు 50 శాతం తిరిగి ప్రభుత్వానికి ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని.. కానీ నామినేషన్ పద్ధతిలో ఇలాంటి లాభం లేకపోవడం అవినీతికి దారితీస్తోందని ఆరోపించారు. నర్సరీ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్న 6 వేల మంది స్కిల్డ్ లేబర్‌కు 23,800 రూపాయలు ఇవ్వాల్సి ఉందని కవిత తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో ఒక కంపెనీపై సీఎం రేవంత్ రెడ్డి సిట్ వేయించారని.. తర్వాత ఏమైందో తెలియాలని ప్రశ్నించారు. ఔటర్ రింగ్ రోడ్డులో గత ప్రభుత్వం ఇచ్చిన కాంట్రాక్టును రేవంత్ రెడ్డి సిఎం అయ్యాక కూడా కొనసాగిస్తున్నారని విమర్శించారు. దీనిపై ఆరోపణలు చేసిన రేవంత్ దీనిని ఎలా కొనసాగిస్తారని అన్నారు. ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌పై ముఖ్యమంత్రి దృష్టి పెడుతున్నారని.. సీఎం దగ్గర బ్యాగులు మోసే వ్యక్తి చెప్పినట్టు మాత్రమే పనులు జరుగుతున్నాయని కవిత ఆరోపించారు. జీహెచ్ఎంసీ అంటే గుంపు మేస్త్రి పాలనలో జరుగుతున్న మహా అవినీతి అని వ్యాఖ్యానించారు. అవినీతి కోసమే సీఎం 'ఫ్యూచర్ సిటీ' అంటున్నారని కవిత అన్నారు. నెల 25వ తేదీన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 21 కమిటీలు వేశామని కవిత చెప్పారు. 500 మంది వలంటీర్లు సేవలు అందిస్తారని తెలిపారు. మహిళా బిల్లు అమలు కాకపోవడంతో 12 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలు నష్టపోయారని చెప్పారు. 2027 జనగణన తర్వాత మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తే న్యాయం జరుగుతుందని అభిప్రాయపడ్డారు. బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతున్నట్లు చెప్పారు. ధర్మపురి అరవింద్‌లో పురుష అహంకారం కనిపిస్తోందని.. ప్రజలు ఆయన్ను ఎప్పుడో మర్చిపోయారని కవిత వ్యాఖ్యానించారు. తెలంగాణ ప్రజల పక్షాన పోరాటం చేస్తున్నాను... ఎవరో చెప్తే పార్టీ పెట్టే స్థాయిలో లేను' అని కవిత స్పష్టం చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను కేరళం ప్రజల దృష్టికి తీసుకెళ్లాలని తాము వీడియో రిలీజ్ చేశామని కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు.

## పేదల ప్రభుత్వంపై ప్రతిపక్షాల బురద రాజకీయం

(మొదటి పేజీ తరువాయి)

మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. శుక్రవారం నాడు ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం చేగొమ్మలో 1.52 కోట్లతో నిర్మించిన ప్యాక్స్ గోదాములను ప్రారంభించారు. అలాగే మండలంలో 191 మంది లబ్దిదారులకు మంజూరైన రూ. 58.58 లక్షల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎవరు ఎన్ని అవాకులు చవాకులు పేలిన ఈ ప్రభుత్వం పేదవారికి అండగా ఉంటుందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తామని ధాన్యం కొన్న వారం రోజుల్లోనే రైతుల ఖాతాలో నగదు జమ చేస్తున్నామని తెలిపారు. రైతును రాజు చేయడమే ప్రభుత్వ ప్రధాన సంకల్పమని పేర్కొన్నారు. కేవలం నాలుగు నెలల్లోనే రూ. 20,670 కోట్ల మేర రుణమాఫీ చేసి చరిత్ర సృష్టించామని ఏడాదికి ఎకరానికి రూ. 12 వేలు అందిస్తూ, సన్న వడ్లకు రూ. 500 బోనస్ ఇస్తున్నామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా కొత్త గా 3.80 లక్షల మందికి పాస్ పుస్తకాలను అందజేశామన్నారు. ధరణి తో రైతులు ఇబ్బందులు పడ్డారని దాన్ని బంగాళాఖాతంలో వేసి భూ భారతి తీసుకొచ్చామని తెలిపారు. అనంతరం వెంకటాపురంలో దేపంగి శ్రీకాంత్ నిర్మించుకున్న ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశంలో పాల్గొన్న మంత్రి.. అర్హులైన ప్రతి పేదవాడికి సొంతింటి కల నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. మంత్రి వెంట జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సీపీ సునీల్ దత్, మునిసిపల్ చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత, పాలేరు ప్రత్యేక అధికారి రమేష్, ఆర్డీఓ శ్రీనివాస్, వ్యవసాయ అధికారి పుల్లయ్య, తహసీల్దార్ సైదులు, ఎంపీడీఓ, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## పిచ్చి వాగుడు వాగితే ఖబర్దార్

(మొదటి పేజీ తరువాయి)

అప్ గ్రేడ్ చేసిందని.. ఆ టీచర్లకు ఇప్పుడు రూ.2 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్లు కూడా ఇస్తున్నామని పేర్కొన్నారు. అంగన్వాడీలకు గతంలో సెలవులు కూడా ఉండేవి కాదని.. కాంగ్రెస్ సర్కార్‌లో వారికి సెలవులు ఇస్తున్నట్లు మంత్రి సీతక్క వెల్లడించారు. అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసిన ఘనత మాజీ ప్రధాని, దివంగత ఇందిరా గాంధీకి దక్కుతుందని ప్రశంసించారు. మహిళా శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లో అంగన్వాడీ టీచర్లకు మంత్రి సీతక్క స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. స్మార్ట్ ఫోన్లు పంపిణీ సందర్భంగా తనపై వస్తున్న ఆరోపణలను సీతక్క ఖండించారు. తనపై కొంతమంది పిచ్చి వాగుడు వాగుతున్నారని ఆగ్రహించారు. అసత్య ప్రచారాలతో అబద్దాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. సెల్ ఫోన్ల కొనుగోలుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆన్ లైన్ టెండర్లు వేసిందని.. ఎక్కడా అవినీతి జరగలేదన్నారు. కేంద్రం ఇచ్చిన గైడ్ లైన్ల ద్వారా మాత్రమే రూ.11,600 తక్కువ రేటుతో సెల్ ఫోన్లు ఇస్తున్నామని పేర్కొన్నారు. తమ ప్రభుత్వం ఫోన్లు కొన్నది రూ.11 వేలకే అయితే రూ.14 వేలకు కొన్నట్లుగా ప్రచారం చేస్తున్నారని ఆగ్రహించారు సీతక్క. పేదలకు మంచి చేసే తమ లాంటి వాళ్ల మీద చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్న వారికి లీగల్ నోటీసులు ఇస్తామని మంత్రి హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పని చేసినా గత ప్రభుత్వ పాలకులకు నిద్రపట్టడం లేదని విమర్శించారు. నిజాలు ఉంటే నిరూపించాలని, అంతేగాని బట్ట కాల్చి మీద వేస్తామంటే ఉరుకునే పరిస్థితి లేదని మంత్రి సీతక్క హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు పాయం వెంకటేశ్వర్లు, జారే ఆదినారాయణ, జిల్లా కలెక్టర్ అంకిత్, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, అంగన్‌వాడీలు పాల్గొన్నారు.

## పదేళ్లలో తెలంగాణను ఆగం చేశారు

(మొదటి పేజీ తరువాయి)

విమర్శించారు. పాలమూరు ప్రాజెక్టు కాలువలకు ఇంకా అనుమతే రాలేదన్న జూపల్లి.. పాలమూరు ప్రాజెక్టుపై రాజకీయాలు చేస్తోంది మీరా? మేమా? అని నిలదీశారు. పాలమూరు ప్రాజెక్టును 80శాతం పూర్తి చేశామని అబద్దాలు చెబుతున్నారని మండిపడ్డారు. అబద్దాలతోనే పాలన చేశారని, ప్రజలను మోసం చేశారని అన్నారు. హరీష్ వ్యాఖ్యలపై మంత్రి మండిపడ్డారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు పనులు 80 శాతం పూర్తయ్యాయని హరీశ్‌రావు చెబుతున్న మాటల్లో ఏమాత్రం వాస్తవం లేదని మంత్రి జూపల్లి కృష్ణారావు స్పష్టం చేశారు. రూ.80 వేల కోట్ల అంచనా వ్యయం ఉన్న ప్రాజెక్టులో కేవలం రూ.25 వేల కోట్లు ఖర్చు చేసి 80 శాతం పనులు ఎలా పూర్తి చేశారని నిలదీశారు. కనీసం కాలువల నిర్మాణం పూర్తి చేయలేదని, భూసేకరణ చేపట్టలేదని, పరిపాలనా అనుమతులు కూడా లేవని విమర్శించారు. ఎన్నికల ముందు హడావుడిగా పంపులు ఆన్ చేసి ప్రజలను వంచించారు తప్ప, ఒక్క ఎకరాకైనా నీళ్లు ఇచ్చారా? అని ప్రశ్నించారు. గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం పాలమూరుపై రూ. 7 వేల కోట్లు ఖర్చు చేస్తే, ఉమ్మడి రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు రూ. 8,300 కోట్లు వెచ్చించాయని గుర్తు చేశారు. గొల్లపల్లి రిజర్వాయర్ భూసేకరణలో భాగంగా 2.5 శాతం మంది రైతులకు మాత్రమే నష్టం వాటిల్లుతోందనని... కానీ 97.5 శాతం మంది రైతులకు ప్రయోజనం చేకూరుతోందని తెలిపారు.

## రాజ్యసభ సభ్యుడిగా నితీశ్ ప్రమాణం

(మొదటి పేజీ తరువాయి)

సి.పి రాధాకృష్ణన్ తన ఛాంబర్‌లో నితీష్‌కుమార్ చేత ప్రమాణస్వీకారం చేయించారు. నితీష్‌కుమార్ హిందీలో ప్రమాణస్వీకారం చేశారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి, రాజ్యసభ నేత జెపి నడ్డా, ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్, న్యాయశాఖ సహాయ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్‌లు హాజరయ్యారు. అలాగే జెడియు నేత, ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సంజరు కుమార్ ఝా, కాంగ్రెస్ నేత జైరాం రమేష్, బిజెపి ఎంపి మాజీ కేంద్రమంత్రి అయిన రాజీవ్ ప్రతాప్ రూడీ తదితరులు ప్రమాణ స్వీకార కార్యక్రమానికి హాజరయ్యారు. ఎన్‌డిఎ తదుపరి బీహార్ సిఎం ఎవరనేది త్వరలోనే వెల్లడించనుంది. బహుశా ఏప్రిల్ 14న కొత్త ముఖ్యమంత్రిని ఎన్‌డిఎ ఎన్నుకునే అవకాశం ఉంది.

## అన్నా.. నన్ను దేవుడే పంపిండు...

(మొదటి పేజీ తరువాయి)

జీవన్ రెడ్డి , కుమారులు, జగిత్యాల జడ్పీ మాజీ చైర్ పర్సన్ వసంత సురేశ్ దంపతులు కేసీఆర్‌ను కలిసినవారిలో ఉన్నారు. ఈ సందర్భంగా ఇరువురు పలు అంశాలపై చర్చించారు. తాజా రాజకీయాలు, కాంగ్రెస్ తీరును ఆయన కెసిఆర్‌తో పంచుకున్నారు. ఈ సందర్భంగా ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసానికి తొలిసారి వచ్చిన జీవన్ రెడ్డిని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే డా. కె.సంజయ్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కె. విద్యాసాగర్ రావు, పార్టీ నేతలు గ్యాదరి బాలమల్లు, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.' తెలంగాణకు నష్టం జరుగుతున్న సమయంలో మీతో కలిసి పనిచేయాల్సిన అవసరమున్నదని, మీతో కలిసి పనిచేయమని దేవుడే నన్ను మీదగ్గరికి పంపించిండు. చాలా గ్యాప్ తర్వాత ఇన్నాళ్ల కైనా మీతో కలిసిపనిచేసే అవకాశం రావడం సంతోషంగా ఉంది' అంటూ మనసులోని మాటను వ్యక్తం చేశారు. ఈ సంధ్భంగా జీవన్‌రెడ్డిని కేసీఆర్ సన్మానించారు. జీవన్ రెడ్డి కూడా కెసిఆర్‌కు శాలువా కప్పి సన్మానించారు. కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నేతగా ఉండి, తెలంగాణ తనానికి దర్పణంగా నిలిచే జీవన్ రెడ్డి బీఆర్ఎస్‌లో చేరడం, కేసీఆర్‌ను 'అన్నా' అని సంబోధిస్తూ భావోద్వేగానికి లోనవ్వడం చూస్తుంటే.. రాబోయే రోజుల్లో రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు సంభవించబోతున్నాయని స్పష్టమవుతోంది. ముఖ్యంగా ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి ఈ చేరిక ఒక పెద్ద ఊతమివ్వనుంది.

## డిజిపి ఎదుట లొంగిపోయిన కేశాలు

(మొదటి పేజీ తరువాయి)

లొంగిపోయారు. ములుగు, భూపాలపల్లి మీదుగా పోలీసుల వద్దకు వెళ్లి లొంగిపోతున్నట్లు ప్రకటించారు. అనంతరం సరిహద్దుల నుంచి పోలీసులు వీరిని వాహనాల్లో హైదరాబాద్‌కు తరలించారు. మావోయిస్టు నేత హిడ్మా గెరిల్లాను వదిలి దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీకి వెళ్లిన తర్వాత బెటాలియన్ బాధ్యతలను బడ్సే దేవాకు, కేశాలుకు అప్పగించారు. అయితే, కొన్ని రోజులు కిందటే కమాండర్ దేవా.. తెలంగాణ పోలీసుల ఎదుట లొంగుపోయారు. ఆ తర్వాత బెటాలియన్ బాధ్యతలు నిర్వహిస్తున్న సోడిమల్ల కేశాలు సైతం తాజాగా శుక్రవారం లొంగిపోయారు. ఇతనికి సోడిమల్ల అలియాస్ కేశాలు అలియాస్ నిఖిల్ వంటి పేర్లున్నాయి. ఈ మేరకు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. మొత్తం 42 మంది మావోయిస్టులు ఆయుధాలతో లొంగిపోయినట్లు తెలిపారు. వీరిలో గెరిల్లా బెటాలియన్ కమాండర్ సోడిమల్ల అలియాస్ కేశాలు అలియాస్ నిఖిల్ ఉన్నారని వెల్లడించారు. తెలంగాణ పోలీసుల ఎదుట ఆయుధాలు, బంగారంతో లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసినట్లు చెప్పారు. 36 తుపాకులు, ఐదు ఏకే 47లు, నాలుగు ఎస్ఎల్ఆర్‌లు, 1,007 తూటాలతో పోలీసులు ముందు మావోలు లొంగిపోయినట్లు పేర్కొన్నారు. అలాగే 800 గ్రాముల బంగారం సైతం అప్పగించినట్లు వెల్లడించారు. వీరి లొంగుబాటుతో అత్యంత కీలకమైన పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ పూర్తిగా కనుమరుగైనట్లు డీజీపీ శివధర్ రెడ్డి ప్రకటించారు. గత ఏడాదిన్నర కాలంలో 763 మంది మావోయిస్టులు లొంగిపోయినట్లు డీజీపీ శివధర్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం 42 మంది మావోయిస్టులు ఆయుధాలతో సహా డీజీపీ ఎదుట లొంగిపోయారు. వీరిలో బెటాలియన్ డిప్యూటీ కమాండర్ కేశాలు కూడా ఉన్నారు. ఛత్తీస్‌గఢ్‌లో కూంబింగ్ పెరగడంతో మావోయిస్టులు తెలంగాణ పోలీసులను ఆశ్రయించారు. లొంగిపోయిన వారిలో ఒక్కరు మాత్రమే తెలంగాణకు చెందివారు కాగా.. ఎక్కువమంది ఛత్తీస్‌గఢ్‌కు చెందినవారే. 'లొంగిపోయిన వారికి పునరావాస ప్యాకేజీ కింద రూ.1.93 కోట్లు అందజేస్తున్నాం. సీఎం ఆదేశాల మేరకు ఆరోగ్య కార్డులు అందజేస్తాం. తెలంగాణకు చెందిన వాళ్లు సెంట్రల్ కమిటీలో 11 మంది ఉండేవారు. ఇప్పుడు ఇద్దరున్నారు. స్టేట్ కమిటీలో తెలంగాణ వాళ్లు 24 మంది ఉండేవారు. ఇప్పుడు ఇద్దరే ఉన్నారు. వాళ్లు కూడా లొంగిపోవాలని పిలుపునిస్తున్నాం అని డీజీపీ శివధర్‌రెడ్డి పేర్కొన్నారు.

## రాష్ట్రపతి, ప్రధానులతో గవర్నర్ భేటీ

(మొదటి పేజీ తరువాయి)

కలుసుకున్నారు. తెలంగాణ గవర్నర్‌గా నియమితులు అయ్యాక ఆయన తొలిసారి ఢిల్లీ పర్యటనకు వెళ్లారు. రాష్ట్రపతి భవన్‌లో రాష్ట్రపతి ముర్మును కలసారు. తనను గవర్నర్‌గా నియమించి పనచేసే అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రధాని మోడీతో కూడా ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా మోడీ గవర్నర్‌కు అభినందనలు తెలిపారు.

## కేబుల్ జర్నలిస్టులకు అక్రిడేషన్లు

- వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్న కమిషనర్



**హైదరాబాద్,ఏప్రిల్ 10 :** కేబుల్ న్యూస్ ఛానల్ జర్నలిస్టులు రాష్ట్ర,జిల్లా స్థాయి అక్రిడిటేషన్ కార్డులు పొందటానికి వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సమాచార మరియు పౌర సంబంధాల శాఖ కమిషనర్ సి హెచ్ ప్రియాంక ఒక ప్రకటనలో తెలిపారు. హైదరాబాద్ నగర కేంద్రంగా స్టూడియోలు కలిగి, స్థానికంగా, జిల్లాలలో ప్రసారాలు అందించే చానళ్ళు రాష్ట్ర,జిల్లా స్థాయిలో కార్డులు పొందటానికి, జిల్లా స్థాయిలో స్టూడియోలు కలిగిన వారు ఆయా జిల్లాల్లో కార్డులు పొందటానికి నేరుగా ఈ నెల 17 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. దరఖాస్తులో ఛానల్ పేరు మరియు స్టూడియో అడ్రస్ తో పాటు, ఎమ్ ఐ బి సర్టిఫికెట్, లేబర్ లైసెన్స్, ఎం ఎస్ ఓ లతో చేసుకున్న ఛానల్ ప్లేస్మెంట్ అగ్రిమెంట్ల కాపీలను జతచేసి దరఖాస్తు చేసుకోవాలని స్పష్టం చేశారు. అర్హత గల ఛానళ్లకు రాష్ట్ర మరియు జిల్లా స్థాయిలో అక్రిడేషన్స్ జారీ చేయబడతాయని వివరించారు.

# 500 బోరుబావులు, మేడిగడ్డ వద్ద బేస్ క్యాంప్ కాళేశ్వరం ప్రాజెక్ట్ మరమ్మతు పనులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు



**హైదరాబాద్ :**500 బోరుబావులు, మేడిగడ్డ వద్ద బేస్ క్యా ంప్.. కాళేశ్వరం ప్రాజెక్ట్ మరమ్మతు పనులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు కాళేశ్వరం ప్రాజెక్టు విషయంలో తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఈ ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీలకు వెంటనే మరమ్మతులు చేపట్టి, తిరిగి వినియోగంలోకి తేవాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సిఫార్సులకు అనుగుణంగా పనులను పూర్తి చేయాలని ఆయన అధికారు లకు సీఎం సూచించారు. సాధ్యమైనంత త్వరగా మరమ్మతు పనులు పూర్తి చేయాలని అధికారులను కోరారు. గురువారం రాత్రి జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో కలిసి కాళేశ్వరం ప్రాజెక్టుపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు.మరమ్మతు పనుల కోసం స్పెషల్ యాక్షన్ ప్లాన్ సిద్ధం చేయాలని.. పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. సంబంధిత అన్ని ఏజెన్సీలను అప్రమత్తంగా చేయాలని.. పనుల వేగం పెంచాలని సీఎం సూచించారు.సెంట్రల్ వాటర్ అండర్ పవర్ రీసెర్చ్ స్టేషన్ (సీడబ్ల్యూపీఆ ర్ఎస్) పర్యవేక్షణలో జరుగుతోన్న టెస్టులు, నమూనాల సేకరణను వర్షాకాలం రావడానికి ముందే పూర్తి చేయాలని సీఎం స్పష్టం చేశారు. జలవనరుల విభాగం, సీడబ్ల్యూపీఆర్ఎస్, బ్యారేజీ నిర్మాణ సంస్థలు, డిజైన్ కన్సల్టెంట్లతో కూడిన ఒక బృందాన్ని ఏర్పాటు చేయాలని సీఎం సూచించారు. పనుల్లోని ప్రతి అంశంలో కేంద్ర జలవనరుల సంఘం సభ్యులను భాగస్వాములను చేయాలని సీఎం ఆదేశించారు.

మేడిగడ్డ బ్యారేజీలో కుంగిన పిల్లర్మాత్రమే కాకుండా 1.6 కిలోమీటర్ల పొడవైన బ్యారేజీ మొత్తాన్ని అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని ఇంజినీర్లు ముఖ్యమంత్రికి తెలిపారు. మేడిగడ్డ వద్ద 500 బోరుబావులు తవ్వాలని.. దీనికోసం ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేయాలని సీఎం ఆదేశించారు. అవసరమైన యంత్రాలను ఏర్పాటు చేసి, పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని సీఎం అధికారులకు సూచించారు. రిపేర్లకు సంబంధించిన డిజైన్లు సిద్ధం చేయాలని ఇంజినీర్లకు సూచించిన ముఖ్యమంత్రి.. పనుల సమగ్ర షెడ్యూల్‌ను డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు.పనుల్లో జాప్యాన్ని సహించబోమన్న సీఎం.. మరమ్మతు పనులకు నిధుల కొరత ఏమాత్రం ఉండబోదన్నారు. మేడిగడ్డ వద్ద బేస్ క్యాంప్ ఏర్పాటు చేయాలని సీం సూచించారు. మరమ్మతు పనులు మొదలైన తర్వాత తాను స్వయంగా అక్కడికి వచ్చి పనులు జరుగుతున్న తీరును పరిశీలిస్తానన్నారు.మేడిగడ్డ బ్యారేజ్ సందర్శించిన ఎమ్మెల్యేలు

2023 అక్టోబర్లో కుంగిన మేడిగడ్డ బ్యారేజీ..కాళేశ్వరం ప్రాజెక్టులో కీలకమైన మేడిగడ్డ బ్యారేజీలోని ఏడో బ్లాక్‌లో పిల్లర్లు 2023 అక్టోబర్‌లో కుంగిపోయాయి. దీంతో అప్పటి నుంచి ఈ ప్రాజెక్టు కార్యకలాపాలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మేడిగడ్డతోపాటు అన్నారం , సుందిళ్ల బ్యారేజీల్లోనూ పగుళ్లు, లీకేజీలు కనిపించాయి. దీంతో భద్రతా కారణాలతో ఈ బ్యారేజీల్లో నీటిని నిల్వ చేయడం లేదు. ఫలితంగా ఎత్తిపోతల ప్రక్రియ సైతం నిలిచిపోయింది. రుణాలు తెచ్చి మరీ భారీ వ్యయంతో నిర్మించిన ఈ ప్రాజెక్టు గత రెండున్నరేళ్లుగా నిరుపయోగంగా మారింది. ఈ ప్రాజెక్టు విషయంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య రాజకీయంగా విమర్శలు, ప్రతి విమర్శలు సైతం చోటు చేసుకున్నాయి. మేడిగడ్డ బ్యారేజీ అత్యంత మేరకు మరమ్మతు పనులను యుద్ధ ప్రతిపాదికన చేపట్టాలని 2026 జనవరిలో తెలంగాణ ప్రభుత్వానికి కేంద్రం సూచించింది.

# తెలంగాణ పోలీసులకు లొంగిపోయిన పీఎల్జీఏ డిప్యూటీ కమాండర్



**హైదరాబాద్:** తెలంగాణ పోలీసుల ఎదుట మావోయిస్టు అగ్రనేత, పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ డిప్యూటీ కమాండర్ సోడిమల్ల కేశాలు లొంగిపోయారు. అతనితోపాటు మట్నత్తం 42 మంది మావోయిస్టులు సరెండర్ అయ్యారు. ఛత్తీస్‌గఢ్–తెలంగాణ సరిహద్దుల్లోని కర్రెగుట్టల నుంచి వచ్చి వీరంతా లొంగిపోయారు. ములుగు, భూపాలపల్లి మీదుగా పోలీసుల వద్దకు వెళ్లి లొంగిపో తున్నట్లు ప్రకటించారు.అనంతరం సరిహద్దుల నుంచి పోలీసులు వీరిని వాహనాల్లో హైదరాబాద్‌కు తరలించారు. మావోయిస్టు నేత హిడ్మా ను వదిలి దండకారణ్య స్పెషల్ జోన్ కమిటీకి వెళ్లిన తర్వాత బెటాలియన్ బాధ్యతలను బడ్సే దేవాకు, కేశాలుకు అప్పగించారు. అయితే, కొన్ని రోజులు కిందటే ్రాా+ూా కమాండర్ దేవా.. తెలంగాణ పోలీసుల ఎదుట లొంగుపోయారు. ఆ తర్వాత బెటాలియన్ బాధ్యతలు నిర్వహిస్తున్న సోడిమల్ల కేశాలు సైతం తాజాగా నేడు లొంగిపోయారు. ఇతనికి సోడిమల్ల అలియాస్ కేశాలు అలియాస్ నిఖిల్ వంటి పేర్లున్నాయి.గెరిల్లా ఆర్మీ ఇక లేదు: డీజీపీఈ మేరకు తెలంగాణ డీజీపీ శివధర్ రెడ్డి ప్రెస్ మీట్ నిర్వహించారు. ఇవాళ మట్నత్తం 42 మంది మావోయిస్టులు ఆయుధాలతో లొంగిపోయినట్లు తెలిపారు. వీరిలో ్రాా+ూా బెటాలియన్ కమాండర్ సోడిమల్ల అలియాస్ కేశాలు అలియాస్ నిఖిల్ ఉన్నారని వెల్లడించారు. తెలంగాణ పోలీసుల ఎదుట ఆయుధాలు, బంగారంతో లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలిసినట్లు చెప్పారు. 36 తుపాకులు, ఐదు ఏకే 47లు, నాలుగు ఎస్–ఎల్ఆర్‌లు, 1,007 తూటాలతో పోలీసులు ముందు మావోలు లొంగిపోయినట్లు పేర్కొన్నారు. అలాగే 800 గ్రాముల బంగారం సైతం అప్పగించినట్లు వెల్లడించారు. వీరి లొంగుబాటుతో అత్యంత కీలకమైన పీపుల్స్ లిబరేషన్ గెరిల్లా ఆర్మీ పూర్తిగా కనుమరుగైనట్లు డీజీపీ శివధర్ రెడ్డి ప్రకటించారు.

# పిచ్చిపిచ్చి ఆరోపణలు చేస్తే లీగల్ నోటీసులు ఇస్తాం



**భద్రాద్రి కొత్తగూడెం:** అంగన్వాడీ టీచర్లకు స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేయడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందని స్త్రీ శిశు సంక్షేమ, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి సీతక్క అన్నారు. అంగన్వాడీ అంటే అమ్మఒడి అంటూ సీతక్క అభివర్ణించారు. మినీ అంగన్వాడీలను కాంగ్రెస్ ప్రభుత్వం అప్ గ్రేడ్ చేసిందని.. ఆ టీచర్లకు ఇప్పుడు రూ.2 లక్షల రిటైర్మెంట్ బెనిఫిట్లు కూడా ఇస్తున్నామని పేర్కొన్నారు. అంగన్వాడీలకు గతంలో సెలవులు కూడా ఉండేవి కాదని.. కాంగ్రెస్ సర్కార్‌లో వారికి సెలవులు ఇస్తున్నట్లు మంత్రి సీతక్క వెల్లడించారు.అంగన్వాడీ కేంద్రాలను ఏర్పాటు చేసిన ఘనత మాజీ ప్రధాని, దివంగత ఇందిరా గాంధీకి దక్కుతుందని ప్రశంసించారు. మహిళా శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కొత్తగూడెం జిల్లా కలెక్టరేట్‌లో అంగన్వాడీ టీచర్లకు మంత్రి సీతక్క స్మార్ట్ ఫోన్లు పంపిణీ చేశారు. స్మార్ట్ ఫోన్లు పంపిణీ సందర్భంగా తనపై వస్తున్న ఆరోపణలను సీతక్క ఖండించారు. తనపై కొంతమంది పిచ్చి వాగుడు వాగుతున్నారని ఆగ్రహించారు. అసత్య ప్రచారాలతో అబద్ధాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు. సెల్ ఫోన్ల కొనుగోలుకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆన్‌లైన్ టెండర్లు వేసిందని.. ఎక్కడా అవినీతి జరగలేదన్నారు. కేంద్రం ఇచ్చిన గైడ్ లైన్ల ద్వారా మాత్రమే రూ.11,600 తక్కువ రేటుతో సెల్ ఫోన్లు ఇస్తున్నామని పేర్కొన్నారు.తమ ప్రభుత్వం ఫోన్లు కొన్నది రూ.11 వేలకే అయితే రూ.14 వేలకు కొన్నట్లుగా ప్రచారం చేస్తున్నారని ఆగ్రహించారు సీతక్క. పేదలకు మంచి చేసే తమ లాంటి వాళ్ల మీద చిల్లర రాజకీయాలు చేస్తున్నారని ధ్వజమెత్తారు. పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్న వారికి లీగల్ నోటీసులు ఇస్తామని మంత్రి హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏ పని చేసినా గత ప్రభుత్వ పాలకులకు నిద్రపట్టడం లేదని విమర్శించారు. నిజాలు ఉంటే నిరూపించాలని, అంతేగాని బట్ట కాల్చి మీద వేస్తామంటే ఉరుకునే పరిస్థితి లేదని మంత్రి సీతక్క హెచ్చరించారు.

# హైదరాబాద్‌లో మరో సైబర్ టవర్ – రూ.200 కోట్లతో ఐదెకరాల్లో నిర్మాణం

**హైదరాబాద్ :**హైదరాబాద్ అనగానే చార్మినార్, గోల్కొండ కోట, పెద్ద పెద్ద ఆకాశ హర్మ్యాలు, బిర్లా టెంపుల్, హైటెక్ సిటీలోని సైబర్ టవర్ గుర్తొస్తుంది. హైటెక్ హంగులతో త్వరలో మరో సైబర్ టవర్ హైదరాబాద్ నగరంలో నిర్మాణం కాబోతుంది. కొత్తగా ఏర్పాటైన సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) కోసం ఆ భవన సముదాయాన్ని నిర్మించబోతున్నారు. అందుకు కైత్లాపూర్‌లోని ఐదెకరాల భూమిని సీఎంసీ ఇప్పటికే ఎంపిక చేసింది. ప్రస్తుతం ఇంజినీర్లు భవన నిర్మాణానికి సంబంధించిన డిజైన్లను రూపొందిస్తున్నారు. తుది డిజైన్లు ఖరారవగానే ప్రభుత్వానికి చూపించి, ఆమోదం తీసుకుంటామని మున్సిపల్ శాఖ ఉన్నతాధికారులు స్పష్టం చేస్తున్నారు.3 జోన్లు 16 సర్కిళ్లు : సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో మణికొండ, నార్సింగి, శేరిలింగంపల్లి, మాదాపూర్, కొండాపూర్, మియాపూర్, తెల్లాపూర్, పటాన్‌చెరు, కొల్లూరు, అమీన్‌పూర్, కూకట్‌పల్లి, నిజాంపేట్, దుండిగల్, కుత్బుల్లాపూర్, గాజులరామారం, కొంపల్లి, మేడ్చల్ వంటి అత్యంత ప్రాధాన్యం ఉన్న ప్రాంతాలు ఉన్నాయి. మూడు జోన్లు, 16 సర్కిళ్లతో



ఏర్పాటైన సీఎంసీకి పూర్తిస్థాయిలో ప్రధాన కార్యాలయం నిర్మించాలని ప్రభుత్వం ఇటీవల నిర్ణయించింది. ప్రస్తుతం హైటెక్స్‌లోని న్యాక్ భవన సముదాయంలో సీఎంసీ కమిషనర్ కార్యాలయం నడుస్తుండగా నూతన భవన నిర్మాణానికి కమిషనర్ సృజన వేగవంతంగా చర్యలు ముమ్మరం చేశారు. రూ.200 కోట్ల అంచనా వ్యయంతో భవన నిర్మాణానికి నిపుణులైన ఇంజినీర్లు ప్రతిపాదనలు రూపొందిస్తున్నారు.ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్ భవనం : ఔటర్ రింగ్ రోడ్డు పరిధిని రాష్ట్ర ప్రభుత్వం క్యూర్(కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ)గా పేర్కొంటూ జీహెచ్ఎంసీని మూడు కార్పొరేషన్లుగా విభజించింది. నూతన పరిపాలన హద్దులతో జీహెచ్ఎంసీ, సీఎంసీ (సైబరాబా ద్ నగర పాలక సంస్థ), ఎంఎంసీ (మల్కాజిగిరి నగరపాలక సంస్థ)లను ఏర్పాటు చేశారు. మూడు కార్పొరేషన్ల హద్దులతో జలవండలి, పోలీసు కమిషనరేట్ల పునర్ వ్యవస్థీకరణ సైతం జరిగింది. విద్యుత్తుశాఖ, రెవెన్యూశాఖ హద్దులనూ పునర్ వ్యవస్థీకరించాలనే ఆలోచన మాత్రం ఇప్పటికీ ప్రభుత్వ పరిశీలనలోనే ఉంది.8 అరుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. సీఎంసీ కార్యాలయం, కమాండ్ కంట్రోల్ సెంట్రల్, జలమండలి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కార్యాలయం, విద్యుత్తు, రెవెన్యూ శాఖలకూ ఈ భవనంలో గదుల కేటాయింపు ఉంటుందని ఓ కీలక అధికారి చెబుతున్నారు. ప్రజలకు అన్ని సేవలు ఒకే భవనంలో లభించాలన్న ఉద్దేశంతో సమీకృత భవన సముదాయాన్ని నిర్మించాలని తెలంగాణ ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.జీహెచ్?ఎంసీ చట్టం స్థానంలో కోర్? అర్బన్ : ఔటర్ రింగ్?రోడ్డు వరకు కోర్ అర్బన్ పరిధిలోని మూడు కార్పొరేషన్లకు వర్తించేలా జీహెచ్?ఎంసీ చట్టం స్థానంలో కోర్ అర్బన్ చట్టం తయారు చేయాలని గతంలో సీఎం రేవంత్? రెడ్డి పురపాలక శాఖ అధికారులను ఆదేశించిన సంగతి తెలిసిందే. అనుమతులు, ఫీజులు, అభివృద్ధి పనుల నిర్వహణ, ఇతర వ్యవహారాలన్నింటికీ ఆ చట్టం ఆధారంగానే ఉండాలని పలు సూచనలు చేశారు. ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన 99 రోజుల కార్యక్రమంలో ముందుగా మున్సిపల్ పరిధిలో పనులు ఉంటాయని తెలిపారు. కోర్ అర్బన్ ప్రాంతంలో పారిశుద్ధ్యానికి ఎక్కువ ప్రాధాన్యం ఇవ్వాలని సీఎం సూచించారు. చెత్త వేయాల్సిన ప్రాంతాలను గుర్తించి, అక్కడ బోర్డులు ఏర్పాటు చేసి ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఆ తర్వాత నిర్దేశిత ప్రాంతాల్లో కాకుండా ఎక్కడపడితే అక్కడ చెత్త వేసే వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుతం మూడు కార్పొరేషన్లు కలిపి 300 డివిజన్లు, మూడు జోన్లు, 16 సర్కిళ్లతో ఏర్పాటయ్యాయి.

# జీహెచ్ఎంసీ అంటే గుంపు మేస్త్రి పాలన.. కవిత సంచలన వ్యాఖ్యలు



**హైదరాబాద్, ఏప్రిల్ 10:** జీహెచ్ఎంసీలో తీవ్ర అవినీతి జరుగుతోందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత ఆరోపించారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. అనేక గ్రామాలు జీహెచ్ఎంసీ పరిధిలో కలిసినా సరైన అభివృద్ధి జరగడం లేదని విమర్శించారు. హెచ్ఎండీఏ పరిధిలో 35 వేల కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను అమ్మకానికి పెట్టారని తెలిపారు. ఆ మొత్తాన్ని హైదరాబాద్ అభివృద్ధికి ఉపయోగించలేదని కవిత ఆరోపించారు. హెచ్ఎండీఏకు చైర్మన్‌గా, వైస్ చైర్మన్‌గా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నారని గుర్తు చేశారు.2017 నుంచి 2021 వరకు 480 కోట్ల రూపాయల పనులను నామినేషన్ పద్ధతిలో కాంట్రాక్టులు ఇచ్చారని కవిత తెలిపారు. రేవంత్ రెడ్డి సీఎం అయిన తర్వాత మరో 1,140 కోట్ల రూపాయలను అదే పద్ధతిలో కాంట్రాక్టులు ఇచ్చారని వెల్లడించారు. ఇది ఆర్థిక శాఖ నిబంధనలకు వ్యతిరేకమని చెప్పుకొచ్చారు. రూ.50 కోట్ల టెండర్ వేస్తే దాదాపు 50 శాతం తిరిగి ప్రభుత్వానికి ఆదాయం వచ్చే అవకాశం ఉంటుందని.. కానీ నామినేషన్ పద్ధతిలో ఇలాంటి లాభం లేకపో వడం అవినీతికి దారితీస్తోందని ఆరోపి ంచారు.నర్సరీ డిపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్న 6 వేల మంది స్కిల్డ్ లేబర్‌కు 23,800 రూపా యలు ఇవ్వాల్సి ఉందని కవిత తెలిపారు. ఔటర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో ఒక కంపెనీపై సీఎం రేవంత్ రెడ్డి సిట్ వేయించారని.. తర్వాత ఏమై ందో తెలియాలని ప్రశ్నించారు. ఔటర్ రింగ్ రోడ్డులో గత ప్రభుత్వం ఇచ్చిన కాంట్రాక్టును రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని విమర్శించారు. పెడుతున్నారని.. సీఎం దగ్గర బ్యాగులు మోసే వ్యక్తి చెప్పినట్టు మాత్రమే పనులు జరుగుతున్నాయని కవిత ఆరోపించారు. జీహెచ్ఎంసీ అంటే గుంపు మేస్త్రి పాలనలో జరుగుతున్న మహా అవినీతి అని వ్యాఖ్యా నించారు. అవినీతి కోసమే సీఎం 'ఫ్యూచర్ సిటీ' అంటున్నారని కవిత అన్నారు.ఈ నెల 25వ తేదీన పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా 21 కమిటీలు వేశామని కవిత చెప్పారు. 500 మంది వలంటీర్లు సేవలు అందిస్తారని తెలిపా రు. మహిళా బిల్లు అమలు కాకపోవడంతో 12 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల్లో మహిళలు నష్టపో యారని చెప్పారు. 2027 జనగణన తర్వాత మహిళా రిజర్వేషన్లు అమలు చేస్తే న్యాయం జరుగుతుందని అభిప్రా యపడ్డారు. బీసీ రిజర్వేషన్లు అమలు చేయాలని కోరు తున్నట్లు చెప్పారు. ధర్మపురి అరవింద్‌లో పురు ష అహం కారం కనిపిస్తోందని.. ప్రజలు ఆయ న్ను ఎప్పుడోమర్చిపోయారనికవిత వ్యాఖ్యానించారు.

# కేసీఆర్‌తో జీవన్ రెడ్డి భేటీ.



**సిద్దిపేట :** బీఆర్ఎస్ అధినేత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ ( ను మాజీ మంత్రి టి. జీవన్ రెడ్డి ( శుక్రవారం మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. ఈ సందర్భంగా జీవన్‌రెడ్డి కేసీఆర్‌ను పలకరిస్తూ భావోద్వేగానికి లోనయ్యారు. ' అన్నా.. నన్ను దేవుడే పంపిండు. మీతో కలిసి పని చేయమని' అంటూ కేసీఆర్‌ను ఆప్యాయంగా ఆలింగనం చేసుకున్నారు. ఇటీవల ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వైఖరిని నిరసిస్తూ కాంగ్రెస్‌కు రాజీనామా చేసిన జీవన్ రెడ్డి , కుమారులు, జగిత్యాల జడ్పీ మాజీ చైర్ పర్సన్ వసంత సురేశ్ దంపతులు కేసీఆర్‌ను కలిసినవారిలో ఉన్నారు.ఈ సందర్భంగా ఎర్రవెల్లిలోని కేసీఆర్ నివాసానికి తొలిసారి వచ్చిన జీవన్ రెడ్డిని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రులు కొప్పుల ఈశ్వర్, గంగుల కమలాకర్, ప్రశాంత్ రెడ్డి, ఎమ్మెల్సీ ఎల్ రమణ, ఎమ్మెల్యే డా. కె.సంజయ్, మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ ఎమ్మెల్యే కె. విద్యాసాగర్ రావు, పార్టీ నేతలు గ్యాదరి బాలమల్లు, మారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు.


# ముప్పారంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం



**నిడమనూరు, ఏప్రిల్ 10 :**


ధాన్యం కొనుగోలు కేంద్రాలతో రైతులకు ప్రయోజనం చేకూరుతుందని నిడమనూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యం అన్నారు. మండలంలోని ముప్పారం గ్రామంలో ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ధాన్యం విక్రయాల్లో రైతులు నాణ్యత ప్రమాణాలను పాటించాలని కోరారు. రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజకు మద్దతు ధర కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మునికృష్ణయ్య, ఏపీఎం నరహరి, నాయకులు కొండ శ్రీనివాస్ రెడ్డి, మేరెడ్డి వెంకటరమణ, ఆలంపల్లి మైసయ్య, కంచి పాపయ్య, గుదెగోపు లక్ష్మారెడ్డి, భాస్కరి నారాయణ, సీసీలు నరసింహ చారి, తంగమణి పాల్గొన్నారు.

# ర్యాగింగ్‌పై ఎన్ఎంసీ పోర్టల్‌లో కంప్లైంట్ – వెంటనే యాక్షన్




**వరంగల్ :**కాకతీయ వైద్య కళాశాల కేఎంసీలో ర్యాగింగ్ కలకలం రేపింది. ఎంబీబీఎస్ తృతీయ సంవత్సరం విద్యార్థులు ద్వితీయ సంవత్సరంమెడికోలను ర్యాగింగ్ చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. గురువారం ఏడుగురిని తృతీయ సంవత్సరం విద్యార్థులను ఆరునెలల పాటు సస్పెండ్ చేస్తూ ప్రిన్సిపల్ సంధ్య ఆదేశాలిచ్చారు. కోర్సు పూర్తయ్యే వరకు వసతిగృహంలో ఉండటానికి వీల్లేదని తేల్చి చెప్పారు. థర్డ్, సెకండ ఇయం విద్యార్థులకు పది రోజుల క్రితం గొడవ జరిగింది. ఇరువర్గాలు రాజీ కుదుర్చుకున్నాయి. మరుసటి రోజు జూనియర్స్‌తమ వాట్సప్ గ్రూపులో సీనియర్ల తీరుపై అసహనం, ఆగ్రహం వ్యక్తం చేస్తూ పోస్టులు పెట్టారు. దీనిపై సీనియర్లకు ఆగ్రహం తెప్పించింది.వీడియోతో సహా ఫిర్యాదు : కొంత మంది సీనియర్లు వసతిగృహం భవనంపైకి జూనియర్లను పిలిపించి వాట్సప్? పోస్టులపై ప్రశ్నించారు. మోకాళ్లపై కూర్చోబెట్టి తప్పయిందని, ఇక మీదట ఇలా చేయబోమని క్షమాపణ చెప్పించుకున్నారు. ఇలా వారిని రకరకాలుగా ఇబ్బందులకు గురి చేశారు. ఇవన్నీ దృశ్యాలు జూనియర్లు క్లియర్‌గా మొబైల్లో వీడియో రికార్డు చేశారు. ఆ తర్వాత దాన్ని జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసీ) ఫిర్యాదుల పోర్టల్‌కు పంపించారు. దీనిపై ఎన్ఎంసీ అధికారులు స్పందించి డీఎంఈకి లేఖ రాశారు.ఏడుగురి విద్యార్థులపై చర్యలు : ఈ నేపథ్యంలో డీఎంఈ కేఎంసీ ప్రిన్సిపల్‌కు సమాచారం అందించి ఆమెను విచారణకు ఆదేశించారు. అప్పటి వరకు ఇక్కడి అధికారులకు ర్యాగింగ్ విషయం తెలియకపో వడం విశేషం. ఆ తర్వాత ర్యాగింగ్ నిరోధక కమిటీ ప్రతినిధులు రెండురోజులుగా విచారించి ర్యాగింగ్ జరిగింది వాస్తవమేనని వెల్లడించారు. ఈ ర్యాగింగ్‌లో ఏడుగురు విద్యార్థులపై తీసుకున్న చర్యలను ఎన్ఎంసీకి, డీఎంఈకి కేఎంసీ ప్రిన్సిపల్ సంధ్య పేర్కొన్నారు.వివరాలు గోప్యం, చర్యల్లో వేగం : మెడికల్ కాలేజ్ ర్యాగింగ్ ఘటనలను కట్టడి చేసేందుకు జాతీయ వైద్య మండలి ఏర్పాటు చేశారు. ఈ పోర్టల్ ఫిర్యాదుల పరిషా విద్యార్థులు కళాశాలలో ఫిర్యాదు చేస్తే వారి పేరు బయటకు వస్తుందనే భయంతో కొన్ని సందర్భాల్లో మిన్నకుండి పోతున్నారు. పేర్కొన్నారు"మాకు యాంటీ ర్యాగింగ్ హెల్ప్ ద్వారా ఫిర్యాదు వచ్చింది. దానికి అనుగుణంగా వెంటనే యాక్షన్ తీసుకోవాలి. యాంటీ ర్యాగింగ్ హెల్ప్‌లైన ఆఫ్ యూజీసీ అంటారు. ఆ పోర్టల్‌ని విద్యార్థిని, విద్యార్థునిలు ఎలాంటి భయం లేకుండా ఉపయోగిం చుకోవచ్చు. కాలేజీ ఆధికారులకు చెబితే మా పేరు బయట పడుతుందని భయపడుతుంటారు అలాంటి వారి కోసం ఆ పోర్టల్ బాగా ఉపయోగ పడుతుంది. ఈ ఫిర్యాదు గురించి మేము వెంటనే అలర్ట్ అయిపోయి కాలేజీకి సంబంధించిన ర్యాగింగ్ కమిటీ అందరం కూడా కూర్చొని చాలా క్లీయర్?గా విచారణ చేయాల్సి వచ్చింది. ఈ ర్యాగింగ్?లో ఏడుగురు విద్యార్థులు ఉన్నారు. వారి పేర్లు ఫిర్యాదులో వచ్చాయి. దానికి అనుగుణంగా ఆ ఏడుగురిని పిలిచి విచారణ చేయగా మాకు తెలిసింది ఏంటంటే ర్యాగింగ్ జరిగింది అని నిర్ధారణ అయింది. దాంతో వెంటనే మేము అలర్ట్? అయిపోయి ఎన్ఎమ్సీ రూల్స్ అనుగుణంగా వారికి పనిష్మెంట్ విధించడం జరిగింది"

## రాను రాను వ్యవస్థలు క్లిష్టంగా మారుతున్నాయి



**అమరావతి, ఏప్రిల్ 10:** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుఅధ్యక్షతన ఏపీ కేబినెట్ సమావేశం జరిగింది. అజెండా అంశాలు ముగి శాక వివిధ అంశాలపై మంత్రులతో సీఎం చర్చించారు. కేబినెట్ సమావేశం ప్రారం భమైనా అజెండా మంత్రులకు రాలేదని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రస్తావించారు. అజెండా ముందే వస్తే స్టడీ చేసుకుని కేబినెట్‌కు వచ్చే వీలు ఉండేదన్నారు. దీంతో కార్యదర్శుల పనితీరుపై ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. వ్యవస్థలు రాను రాను మరింత ఉపయోగపడాల్సింది పోయి క్లిష్టంగా మారుతున్నాయంటూ అధికారుల తీరను ముఖ్యమంత్రి తప్పుబట్టారు.కార్యదర్శులు గతంలో సబ్జెక్టుల్లో భాగస్వాములవుతూ చర్చల్లో ఏ సందేహం వచ్చినా పూర్తిగా నివృత్తి చేసేందుకు చొరవ చూపేవారని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. ఇప్పుడా పరిస్థితి లేదంటూ అసంతృప్తి వ్యక్తం చేశారు. డీమ్డ్ యూనివర్సిటీలను రాష్ట్రంలో ఎక్కువ ప్రమోట్ చేయాలని సీఎం ఆదేశించారు. 10 ఎకరాలు తక్కువ కాకుండా నిబంధనలు పెట్టి నాణ్యత పెంచుతూ ఎక్కువ సంఖ్యలో డీమ్డ్ యూనివర్సిటీలను అందుబాటులోకి తీసుకురావాలన్నారు. ఇతర రాష్ట్రాలతో పోల్చితే ఏపీలో తక్కువ డీమ్డ్ యూనివర్సిటీలు ఉన్నాయని సీఎం తెలిపారు.మంత్రులు ఓనర్‌షిప్ తీసుకోవాలి: సీఎంజలధార, సూర్యఘర్, పీఎం కుసుమ్, పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీ, స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలను మంత్రులు ఓనర్ షిప్ తీసుకోవాలని సీఎం దిశానిర్దేశం చేశారు. ప్రతి మంత్రి పట్టాదారు పాస్ పుస్తకాల పంపిణీకి సంబంధించి నాలుగు కార్యక్రమాల్లో అయినా పాల్గొనాలని ఆదేశించారు. కూటమి ఎమ్మెల్యేలూ ఇదే అనుసరించాలన్నారు. జలధారకు ఉపాధి హామీ నిధులు అనుసంధానం అయ్యేలా పనులు చేపట్టాలని సీఎం నిర్దేశించారు. సూర్యఘర్, పీఎం కుసుమ్ కింద వీలైనన్ని ఎక్కువ కనెక్షన్లు ఇచ్చేలా కార్యాచరణ ఉండాలన్నారు. గ్రామాలను శుభ్రంగా ఉంచుకుంటూ వ్యాధుల నివారణకు కృషి చేసేలా స్వచ్ఛాంధ్ర కార్యక్రమాలు చేపట్టాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలు జారీ చేశారు.

# ఏపీ హైకోర్టులో మోహన్‌బాబుకు ఊరట.. పోలీసులకు కీలక ఆదేశాలు జారీ

ఏపీ హైకోర్టులో సినీ నటుడు మోహన్‌బాబు కు ఊరట దక్కింది. విద్యార్థి సంఘం నేతల కిడ్నాప్ కేసులో ఆయనకు తాత్కాలిక ఉపశమనం లభించింది. ఈ నెల 16న మోహన్‌బాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై నిర్ణయం వెల్లడిస్తామని హైకోర్టు తెలిపింది. అప్పటి వరకు మోహన్‌బాబుపై ఎలాంటి తొందరపాటు చర్యలు తీసుకోవద్దని హైకోర్టు పోలీసుల్ని ఆదేశించింది. విద్యార్థి సంఘం నేతల కిడ్నాప్ ఎపిసోడ్‌లో.. మోహన్‌బాబుపై తిరుపతి జిల్లా తిరుచానూరు పోలీసులు ఫిబ్రవరిలో కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ కేసులో ముందస్తు బెయిల్ కోసం హైకోర్టును ఆశ్రయించగా.. వాదనలు పూర్తికాగా బెయిల్‌పై నిర్ణయాన్ని 16న వెల్లడిస్తామని హైకోర్టు తెలిపింది.మోహన్‌బాబు ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో బలమైన వాదనలు జరిగాయి. మోహన్‌బాబుకు కిడ్నాప్‌కు సంబంధం లేదని .. ఈ ఘటన జరిగిన సమయంలో ఆయన అక్కడ లేరన్నారు. ఆ తర్వాత హైదరాబాద్ నుంచి తిరుపతికి






వచ్చారని ఆధారాలను కోర్టుకు సమర్పించారు. యూనివర్శిటీ ప్రతిష్టను దెబ్బ తీసేలా కొందరు ఇలా చేస్తున్నారని.. మోహన్‌బాబుకు పోలీసులు నోటీసులు ఇచ్చి వివరణ తీసుకునేలా ఆదేశాలు ఇవ్వాలని హైకోర్టును కోరారు. అయితే ఈ కిడ్నాప్ కేసులో మోహన్‌బాబు పాత్రపై ఆధారాలు ఉన్నాయని పోలీసుల తరఫున లాయర్ కూడా వాదించారు. మోహన్‌బాబు కిడ్నాప్ జరిగిన సమయంలో యూనివర్శిటీకి సంబంధించిన సిబ్బందితో మాట్లాడినట్లు ఫోన్ సంభాషణలు, మెసేజ్‌లు ఉన్నాయన్నారు. అరెస్ట్ నుంచి రక్షణ కల్పించొద్దని కోరారు. అలాగే ఈ కేసులో ఏ3గా ఉన్న మంచు విష్ణుకు నోటీసులు విచారణకు పిలిస్తే రాలేదని కూడా కోర్టుకు తెలిపారు. ఈ వాదనల తర్వాత కోర్టు బెయిల్‌పై ఈ నెల 16న తీర్పును ఇవ్వనుంది.తిరుపతి సమీపంలోని మోహన్ బాబు యూనివర్సిటీ యాజమాన్యం విద్యార్థుల నుంచి భారీగా ఫీజులు వసూళ్లు చేస్తుందనే ఆరోపణలు వచ్చాయి. ఈ అధిక ఫీజులకు వ్యతిరేకంగా విద్యార్థి సంఘాలు కలెక్టరేట్ దగ్గర ఆందోళనకు పిలుపునిచ్చాయి. అయితే ఈ క్రమంలో విద్యార్థి సంఘాల నేతలైన వినోద్, అక్బర్లను మోహన్‌బాబు యూనివర్శిటీకి సంబంధించిన వారు బలవంతంగా తీసుకెళ్లారు. ఆ వెంటనే మరో విద్యార్థి సంఘం నేత వినోద్, అక్బర్లు కిడ్నాప్ అయ్యారంటూ పోలీసులకు ఫిర్యాదు చేడయంతో కేసు నమోదు చేశారు. వెంటనే పోలీసులు కిడ్నాపైన విద్యార్థుల కోసం గాలించారు.. చివరికి వారి ఆచూకిని కనిపెట్టారు. ఇద్దరిని వారి చెర నుంచి విడిపించి బౌన్సర్లను అరెస్ట్ చేశారు, వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ క్రమంలో మోహన్‌బాబు సహా పలువురిపై పోలీసులు వివిధ సెక్షన్ల కింద పోలీసులు కేసు నమోదు చేశారు. మోహన్‌బాబు బెయిల్ కోసం ఏపీ హైకోర్టును ఆశ్రయించారు.

# విజయవాడ టూ హైదరాబాద్‌కు మరో విమాన సర్వీసు - ప్రారంభించిన మంత్రి రామ్మోహన్ నాయుడు

**విజయవాడ :** విజయవాడ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి హైదరాబాద్‌కు మరో విమాన సర్వీసును కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు శ్రీకాకుళం క్యాంప్ కార్యాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2024లో ప్రారంభమైన 'ఫ్లై91' సంస్థ ఉడాన్ పథకం ద్వారా అంచెలంచెలుగా ఎదిగి దక్షిణాది రాష్ట్రాల్లో విశేష విమాన సేవలు అందిస్తున్నట్లు కేంద్రమంత్రి కొనియాడారు. ఈ నెల 17వ తేదీ నుంచి హైదరాబాద్ వేదికగా 22 రాకపోకలు నిర్వహించేందుకు ముందుకొచ్చిన ఆ సంస్థ నిర్వాహకులను అభినందించారు.త్వరలో దుబాయ్, వారణాసి, కొచ్చితోపాటు ఇతర సర్వీసుల రాకపోకలకు చర్యలు చేపడుతున్నట్లు రామ్మోహన్ నాయుడు తెలిపారు. విజయవాడ, రాజమహేంద్రవరం, కడప విమానాశ్రయాల అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నట్లు వెల్లడించారు.




విశాఖపట్నంలోని భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయ పనులు జూన్ నాటికి పూర్తి చేసుకుని జులైలో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ప్రారంభించేందుకు చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు.విజయవాడ టూ హైదరాబాద్‌కు మరో విమాన సర్వీసు- ప్రారంభించిన మంత్రి రామ్మోహన్ నాయుడు ఏప్రిల్ 17 నుంచి మరో సర్వీసు: గోవా కేంద్రంగా దేశవ్యాప్తంగా ప్రాంతీయ విమాన సేవలు అందిస్తున్న ఈ సంస్థకు చెందిన సర్వీసును స్వచ్ఛాంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్‌తో కలిసి రాష్ట్ర మంత్రి కొల్లు రవీంద్ర ప్రయాణికులకు బోర్డింగ్ పాస్ అందజేసి ప్రారంభించారు. రాష్ట్రంలో విజయవాడతో పాటు రాజమండ్రి విమానాశ్రయం నుంచి తొలుత తన సర్వీసులను హైదరాబాద్‌కు ఫ్లై 91 సంస్థ ఆరంభిస్తోంది. విజయవాడ నుంచి ఉదయం 7.30కు బయలుదేరి హైదరాబాద్?కు 8.40కు ఈ రోజువారీ సర్వీసు చేరుకుంటుంది. ఏప్రిల్ 17 నుంచి మరో సర్వీసును కూడా విజయవాడ నుంచి హైదరాబాద్‌కు నడపనున్నట్లు అధికారులు తెలిపారు.'ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన గత సంవత్సరం ప్రారంభించిన ఉడాన్? పథకం ద్వారా విమానయాన శాఖ ఎంతో అభివృద్ధి చెందింది. మన రాష్ట్రంలో 7 విమానాశ్రయాలు శ్రీకాకుళం నుంచి ఆనంతపురం వరకు ఒకే విధమైన దూరంలో విస్తరించి ఉన్నాయి. మనకు ఎయిర్? కనెక్టివిటీ, పోర్టు కనెక్టివిటీ ఉంది. అందుకే అతిపెద్ద లాజిస్టిక్స్? హబ్?గా రాష్ట్రాన్ని తయారు చెయ్యాలని సీఎం చంద్రబాబు చర్యలు చేపడుతున్నారు.' -రామ్మోహన్ నాయుడు ,కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి

## ఐదు జీపీలను భద్రాచలంలో కలుపాల్సిందే.



**భద్రాచలం, ఏప్రిల్ 10 :** రాష్ట్ర విభజన సమయంలో ఏపీలో విలీనం చేసిన ఐదు గ్రామ పంచాయతీలను తిరిగి భద్రాచలంలో కలుపాలని, ఇందుకు సంబంధించిన బిల్లును ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టాలని గెజిటెడ్ ఆఫీసర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఏలూరి శ్రీనివాసరావు, భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం పట్టణంలోని హరిత హోటల్‌లో రాజకీయ అఖిలపక్షం, ఉద్యోగ సంఘం, ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్ల ఐక్యవేదిక ఆధ్వర్యంలో గురువారం సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏపీలో విలీనమైన ఐదు గ్రామ పంచాయతీలతో భద్రాచలం పట్టణానికి సాంకేతిక ఇబ్బందులతోపాటు సరిహద్దు సమస్యలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. పురుషోత్తపట్నం, ఎటపాక, కన్నాయిగూడెం, పిచికలపాడు, గుం డాల గ్రామ పంచాయతీల సాధన డిమాం డ్ భద్రాచలం నుంచి ఢిల్లీలోని పార్లమెంటుకు చేరేవరకు ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఇందుకోసం ఈ నెల 13న నిర్వహించే అఖిలపక్ష భేటీకి ఉద్యోగ సంఘాలు, రాజకీయ పార్టీలు, సకల జనులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా జేఏసీ నాయకులు అమరుని రామారావు, వెంకటపుల్లయ్య, చల్లగుండ నాగేశ్వరరావు, మోదుగు వేలాద్రి పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలపై అప్రమత్తంగా ఉండాలి



**అమరావతి, ఏప్రిల్ 10 :** స్థానిక సంస్థల ఎన్నికలపై ఆంధ్రప్రదేశ్ ఐటీ, విద్య శాఖల మంత్రి నారా లోకేశ్ ( కీలక వ్యాఖ్యలు చేశారు. స్థానిక ఎన్నికల్లో కష్టపడి పనిచేయాలని మంత్రులకు దిశానిర్దేశం చేశారు. (శుక్రవారం) మంత్రులతో సమావేశం అయ్యారు. ఈ సమా వేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. స్థానిక ఎన్నికలు రాబోతున్నాయని.. అందరు అప్రమత్తంగా ఉండాలని మార్గనిర్దేశం చేశారు. కార్యకర్తలను, నేతలను కూడా సిద్ధంగా ఉంచాలని సూచించారు.మంత్రులు అందరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పూర్తిగా అందుబాటులో ఉండాలని మంత్రి నారా లోకేశ్ ఆదేశించారు. ఎన్ని కార్యక్రమాలు ఉన్నా టీడీపీ కార్యాలయంలో జరిగే గ్రీవెన్స్‌కు అందుబాటులో ఉండి తీరాల్సిందేనని హుకుం జారీ చేశారు. పార్టీ ముఖ్యమనే విషయాన్ని అందరు గుర్తు పెట్టుకోవాలని దిశానిర్దేశం చేశారు. ఎందుకంటే పార్టీ కార్యకర్తలు ఇచ్చే విజ్ఞప్తులను మనం పూర్తిస్థాయిలో పరిష్కరించాలని మంత్రి నారా లోకేశ్ మార్గనిర్దేశం చేశారు.

# కొత్త పలుకు' వివాదంపై కేబినెట్‌లో చర్చ.. వైసీపీపై సీఎం ఫైర్

**అమరావతి, ఏప్రిల్ 10:**
ఏబీఎన్ ఆంధ్రజ్యోతిలో 'కొత్త పలుకు'పై వైసీపీ నేతలు చేస్తున్న వ్యాఖ్యలపై ఏబీ కేబినెట్‌లో(చర్చ జరిగింది. మంత్రి నిమ్మల రామానాయుడు ఈ అంశాన్ని ప్రస్తావించారు. 'కొత్త పలుకు కాదు... ఇక పలుకే ఉండదు' అని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి వ్యాఖ్యానించినట్లు రామానాయుడు కేబినెట్‌కు తెలియజేశారు. దీనిపై సీఎం చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. 'లేపేస్తాను అని అంటున్నారు. వైసీపీ అరాచకాలు పరాకాష్టకు చేరాయి. ఎవరిని లేపుతారు.. ఇటువంటి క్రిమినల్స్ చేసే బెదిరింపులకు ఎవరూ భయపడరు' అని సీఎం అన్నారు.క్రిమినల్స్‌ను ఎట్టి పరిస్థితుల్లోనూ ఫర్మ్‌గా డీల్ చేస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. బెదిరించి భయపెడదామని అనుకుంటున్నారని మండిపడ్డారు.



ఇటువంటి రాజకీయాలను ఎప్పటికప్పుడు జాగ్రత్తగా గమనించాలని, అన్ని విషయాలను ప్రజలకు తెలియజేయాలని మంత్రులకు సీఎం సూచించారు. 'క్రిమినల్స్ ఇలానే రాజకీయాలు చేస్తారు. వాళ్ల ఆటలు సాగనివ్వకూడదు. ప్రజలకు నిజాలు తెలియ చేస్తే సరిపోతుంది. డైవర్షన్ పాలిటిక్స్‌కు వాళ్లు అలవాటు పడ్డారు' అంటూ ముఖ్యమంత్రి విమ ర్శలు గుప్పించారు.కేబినెట్ అజెండా లీక్‌పై చర్చకేబినెట్ అజెండా లీక్ అవుతున్న విషయంపై కూడా సమావేశంలో చర్చ జరిగింది. 'కేబినెట్ అజెండా బయటకు వెళ్తుంది. అందరం బాధ్యతగా ఉండాలి. చాలా ముఖ్యమైన విషయాలు ఉంటాయి... ముందు మన వద్దకు వస్తుం' అని సీఎం అన్నారు. గతంలో బడ్జెట్ లీక్ అయితే 30 మంత్రులు రాజీనామా చేశారని, ఎన్టీఆర్ ఎవరు లేకుండా 15 రోజులు ప్రభుత్వాన్ని నడిపారని సీఎం గుర్తు చేశారు. పేపర్ లీక్ కేసులో ఆ రోజు బాలయోగి రాజీనామా చేశారని చెప్పారు. ఇప్పుడు సాంకేతికతతో ఎవరి నుంచి లీక్ అయిందో తేలికగా కనుక్కోవచ్చని స్పష్టం చేశారు. మంత్రులు, కార్యదర్శులు బాధ్యతగా ఉండాలని సీఎం చంద్రబాబు నాయుడు సూచించారు.


# 11 అంటూ జగన్‌ను ట్రోల్ చేస్తున్నారు కానీ.. హైందవ ధర్మంలో ఎంత గొప్పదో తెలుసా

**అమరావతి, ఏప్రిల్ 10:**
ఆంధ్రప్రదేశ్ రాజకీయాలకు సంబంధించి నిత్యం ఏదో ఒక అంశం సోషల్ మీడియాలో వైరల్ అవుతూ ఉంటుంది. అయితే 2024 ఏపీ అసెంబ్లీ ఎన్నికల తర్వాతి నుంచి 11 సంఖ్య సోషల్ మీడియాలో ఎక్కువగా ట్రోల్ అవుతోంది. నాటి ఎన్నికల్లో వైసీపీ 151 సీట్ల నుంచి 11 సీట్లకు దిగజారింది. ఇక అప్పటి నుంచి టీడీపీ ప్లస్ కూటమి పార్టీలు వీలు చిక్కినప్పుడల్లా 11ను, వైఎస్ జగన్, వైసీపీకి లింక్ పెట్టి ట్రోలింగ్ చేస్తూనే ఉన్నాయి. వాటికి వైసీపీ నుంచి కౌంటర్లు షరా మామూలుగా మారిపోయింది. అయితే 11 సంఖ్యకు హిందూ ధర్మంలో గొప్ప స్థానం ఉందంటున్నారు బీసీవై అధ్యక్షుడు బోడె రామచంద్ర యాదవ్ . ఇటీవల విలేకర్ల సమావేశం నిర్వహించిన రామచంద్ర యాదవ్.. 11 సంఖ్యకు హిందూ ధర్మంలో ఉన్న విశిష్టతను వివరించారు. ఈ వీడియో ఇప్పుడు నెట్టింట వైరల్ అవుతోంది." నిజంగా చెప్పాలంటే హైందవ ధర్మంలో 11 సంఖ్యకు గొప్ప స్థానం ఉంది. 11 అంటే ఏకాదశ రుద్రులు, ఏకాదశ వ్రతాలు, వైకుంఠ ఏకాదశి ఇలా చాలా మంచి స్థానం ఉంది. అలాంటి



సంఖ్యను వ్యక్తికి, పార్టీకి ఆపాదించి ట్రోల్ చేయడమనేది దురదృష్టకరం. వైఎస్ జగన్ గారిని, వైసీపీని లెవెన్ రెడ్డి, లెవెన్ పార్టీ అంటూ ఒకరకంగా జగన్‌కు వారు స్పిర్చువల్ పవర్ ఇస్తున్నారు" అని బోడె రామచంద్ర యాదవ్ అన్నారు. ఈ వీడియో ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.మరోవైపు అమరావతిలో కనీసం వేయి ఎకరాలను బీసీలకు కేటాయించాలని రామచంద్రయాదవ్ డిమాండ్ చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఏర్పడినప్పుడు, హైదరాబాద్ రాజధానిగా చేసిన తర్వాత.. హైదరాబాద్ చుట్టుపక్కల వేలాది ఎకరాల భూకేటాయింపులు జరిగాయని రామచంద్రయాదవ్ తెలిపారు. 90 పైసలు, 50 పైసలు చొప్పున భూములు కేటాయించారని.. జరిగినప్పటికీ.. బీసీల వాటా మాత్రం శూన్యమని విమర్శించారు. దీంతో బీసీ స్టడీ సర్కిల్, బీసీ భవన్‌ల నిర్మాణానికి కూడా భూములు లేవన్నారుఇవన్నీ ఆలోచన చేసిన తర్వాతే అమరావతిలో కనీసం వేయి ఎకరాలు బీసీలకు కేటాయించాలని బీసీవై పార్టీ తరుపున రామచంద్ర యాదవ్ డిమాండ్ చేశారు. అమరావతిలో మిగతా సంస్థలకు ఎలా అయితే భూకేటాయింపులు చేస్తున్నారో.. అదే తరహాలో బీసీలకు కనీసం వేయి ఎకరాలు భూకేటాయింపులు చేయాలని.. ఆ మొత్తాన్ని బీసీవై పార్టీ సేకరించి అందిస్తామన్నారు. మావిగన్ అంశంపైనా స్పందించిన బోడె రామచంద్ర యాదవ్.. వైఎస్ జగన్‌కు అవకాశమొస్తే ఏం చేయగలరనేది 2019 నుంచి ఐదేళ్ల కాలంలో నిరూపించుకున్నారని ఎద్దేవా చేశారు. జగన్ మాట్లాడిన అంశాలలో కేవలం మావిగన్ గురించే మాట్లాడుతున్నారే కానీ.. మిగతా అంశాలపై ఎందుకు చర్చించడం లేదని ప్రశ్నించారు. కృష్ణా, గుంటూరు, ఏలూరు జిల్లాలు సీఆర్డీఏ పరిధిలోకి వస్తాయని.. వైఎస్ జగన్ మచిలీపట్నాన్ని కూడా ఇందులో చేర్చాలని చెప్పారని.. దానిపై చర్చించాలి కానీ.. ఒక పదాన్ని పట్టుకుని ట్రోలింగ్ ఏంటని బోడె రామచంద్ర యాదవ్ విమర్శించారు.

## రామాయపట్నం పోర్టు పనులు వేగవంతం.. డ్రెడ్జింగ్, రోడ్డు-రైలు కనెక్టివిటీపై ఫోకస్



**అమరావతి, ఏప్రిల్ 10:** రామాయపట్నం పోర్టు పునరుద్ధరణ, డ్రెడ్జింగ్, అంతర్గత, బాహ్య రోడ్డు, రైలు కనెక్టివిటీని పెంచే ప్రతిపాదనలపై మంత్రివర్గ ఉప సంఘం రెండవ సారి సమావేశమైంది. సచివాలయం రెండవ బ్లాక్‌లో మంత్రులు పయ్యావుల కేశవ్, కందుల దుర్గేశ్, బీసీ జనార్దన్ రెడ్డి భేటీ అయ్యారు. రామాయపట్నం గ్రీన్ ఫీల్డ్ పోర్టు నిర్మాణ పనుల వేగవంతం, మౌలిక సదుపాయాల మెరుగుదలపై సమావేశంలో మంత్రుల బృందం చర్చించింది. పోర్టుకు సంబంధించి డ్రెడ్జింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలని, అలాగే అంతర్గత నిర్మాణ పనులను సకాలంలో పూర్తి చేయాలని నిర్ణయించింది.పోర్టు నుంచి సరుకు రవాణా సులభతరం చేసేందుకు బాహ్య రోడ్లు, రైలు కనెక్టివిటీని పెంచే ప్రతిపాదనలపై కమిటీ సుదీర్ఘంగా చర్చించింది. రామాయపట్నం పోర్టు అందుబాటులోకి వస్తే దక్షిణ ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతం పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని, స్థానికులకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు లభిస్తాయని మంత్రులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# 2027 జనగణన: గృహ గణనలో ఇప్పటికే 5.72 లక్షల కుటుంబాల సెల్ఫ్ ఎన్యుమరేషన్




**న్యూఢిల్లీ:** 2027 జనగణన తొలి విడతలో భాగంగా నిర్వహిస్తున్న గృహ గణన(నూూ)లో ఇప్పటివరకు 5.72 లక్షలకు పైగా కుటుంబాలు స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) సౌకర్యాన్ని వినియోగించుకున్నాయి. ఈ విషయాన్ని రిజిస్ట్రార్ జనరల్ అఫ్ ఇండియా (ఆర్‌జీఐ) మృత్యుంజయ్ కుమార్ నారాయణ్ వెల్లడించారు. ఈ అంశం జనగణనతో ముడిపడిన డిజిటల్ సదుపాయాల్లో పెరుగుతున్న ప్రజా భాగస్వామ్యాన్ని అద్దం పడుతోందని ఆయన తెలిపారు. లక్షలాది కుటుంబాలు ఆన్‌లైన్‌లోనే గృహ గణన సమాచారాన్ని సమర్పించడం ద్వారా దేశ నిర్మాణం కోసం వేగవంతమైన, స్మార్ట్‌గా, సౌకర్యవంతంగా ఉండే మార్గాన్ని ఎంచుకున్నారని చెప్పారు. ఈ మేరకు శుక్రవారం ఆర్‌జీఐ ఒక ట్వీట్ చేశారు.స్వీయ గణన – ఐడీ జనరేషన్ – వెరిఫికేషన్దేశంలో తొలి విడత గృహ గణన ప్రక్రియ ఏప్రిల్ 1న 5 రాష్ట్రాలు, 3 కేంద్రపాలిత ప్రాంతాల్లో ప్రారంభమైంది. ఈ జాబితాలో గోవా, కర్ణాటక, మిజోరాం, ఒడిశా, సిక్కిం, అండమాన్ నికోబార్ దీవులు, లక్షద్వీప్, ఢిల్లీ (న్యూఢిల్లీ మున్సిపల్ కౌన్సిల్ – చీణవీజ ప్రాంతం, ఢిల్లీ కంటోన్మెంట్ బోర్డు పరిధి మాత్రమే) ఉన్నాయి. ఈ రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని కుటుంబాలు ఏప్రిల్ 1 నుంచి 15 వరకు స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చు. కుటుంబాలకు స్వీయ గణన చేసుకునే అవకాశాన్ని ఇవ్వడం ఇదే తొలిసారి. ఇందుకోసం ప్రత్యేక పోర్టల్‌ను రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా అందుబాటులోకి తెచ్చింది. దీనిలో అడిగే ప్రశ్నలకు ప్రజలు స్వయంగా సమాధానాలను నమోదు చేయొచ్చు. అన్ని ప్రశ్నలకు సమాధానాలను ఇచ్చాక, ఎస్‌ఈ ఐడీ (రావశ్రీట–జుఅబఎవతీఫ్ఐశీఅ ×ఐ) జనరేట్ అవుతుంది. తదుపరిగా ఏప్రిల్ 16 నుంచి మే 15 వరకు జరగనున్న డోర్ టు డోర్ గృహ గణన సందర్భంగా వెరిఫికేషన్ కోసం తమ ఇంటికి వచ్చే ఎన్యువ ంరేటర్లకు ఎస్‌ఈ ఐడీని ప్రజలు అందిస్తారు.ప్రత్యేక మొబైల్ యాప్ – ప్రతీ కుటు ంబానికి 33 ప్రశ్న లుమ నదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత జరుగు తున్న 8వ జనగణన ఇది. దీన్ని రెండు దశల్లో నిర్వహిం చను న్నారు. తొలి దశలో ఏప్రిల్ నుంచి సెప్టెంబరు వరకు విడతలవారీగా అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో( యూటీలు) గృహ గణన జరుగుతుంది. రాష్ట్రాలు, యూటీలు తమ సౌలభ్యాన్ని బట్టి గరిష్ఠంగా 30 రోజులు కూడా ఈ ప్రక్రియను నిర్వహించుకోవచ్చు. తొలుత అన్ని రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల్లో 15 రోజుల పాటు స్వీయ గణన (సెల్ఫ్ ఎన్యుమరేషన్) కోసం ప్రజలకు అవకాశం ఇస్తారు. ఆ గడువు ముగిసిన మరుసటి రోజు నుంచే ఎన్యుమరేటర్లు ఇంటింటికి వెళ్లి వెరిఫికేషన్ మొదలుపెడతారు. ప్రతీ ఇంటికి చెందిన కుటుంబాన్ని 33 ప్రశ్నలు అడిగి సమాధానాలను నమోదు చేస్తారు. కుటుంబ పెద్ద సమాచారం, పేరు, లింగం, ఇంటి యాజమాన్యం వివరాలు, ఇంట్లోని కనీస వసతులపైనే ఈ ప్రశ్నలన్నీ ఉంటాయి. ఈ సమాచారం నమోదు కోసం ఎన్యుమరేటర్లు ప్రత్యేక మొబైల్ యాప్‌ను వినియోగిస్తారు. మొత్తం మీద ఈ ప్రక్రియ పూర్తిగా డిజిటల్‌గా జరుగుతుంది. ఇక జనగణన రెండో దశ 2027 ఫిబ్రవరిలో మొదలవుతుంది. అయితే మంచుతో కూడిన లద్దాఖ్, జమ్మూకశ్మీర్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ వంటి చోట్ల 2026 సెప్టెంబరులోనే జనగణన రెండో దశ ప్రక్రియను నిర్వహిస్తారు.తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో ఎప్పుడు?తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో సెల్ఫ్ ఎన్యుమరేషన్ వేర్వేరు తేదీల్లో జరగనుంది. ఆంధ్రప్రదేశ్‌లో సెల్ఫ్ ఎన్యుమరేషన్ కాలపరిమితి ఏప్రిల్ 16 నుంచి ఏప్రిల్ 30 వరకు ఉంటుంది. ఇంటింటి సర్వే మే 1 నుంచి మే 30 వరకు జరుగుతుంది. తెలంగాణలో సెల్ఫ్ ఎన్యుమరేషన్ కాలపరిమితి ఏప్రిల్ 26 నుంచి మే 10 వరకు ఉంటుంది. ఇంటింటి సర్వే మే 11 నుంచి జూన్ 9 వరకు జరుగుతుంది. ఆన్‌లైన్‌లో వివరాలు నమోదు చేసేటప్పుడు ఎలాంటి డాకు ్యమెంట్లను అప్‌లోడ్ చేయాల్సిన అవసరం లేదు.

## బీహార్ రాజకీయాల్లో చారిత్రాత్మక మార్పు.. రాజ్యసభ సభ్యునిగా నితీష్ ప్రమాణ స్వీకారం

**న్యూ ఢిల్లీ, ఏప్రిల్ 10:** బీహార్ రాజకీయాల్లో సుదీర్ఘకాలం పాటు ముఖ్యమంత్రిగా సేవలందించిన నితీష్ కుమార్, నేడు (ఏప్రిల్ 10, 2026) దేశ రాజధాని ఢిల్లీలో రాజ్యసభ సభ్యునిగా ప్రమాణ స్వీకారం చేశారు. రాజ్యసభ ఛైర్మన్ సమక్షంలో జరిగిన ఈ కార్యక్రమం, బీహార్ రాష్ట్ర రాజకీయాల్లో ఒక చారిత్రాత్మక మార్పుకు నాంది పలికింది.వ



ఝఖ్యమంత్రి పదవికి రాజీనామా?రాజ్యసభ సభ్యుడిగా బాధ్యతలు స్వీకరించిన నేపథ్యంలో, నితీష్ కుమార్ త్వరలోనే బీహార్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసే అవకాశం ఉంది. నిన్ననే (ఏప్రిల్ 9) ఆయన తన సన్నిహితులతో కలిసి ఢిల్లీ చేరుకున్నారు. తాజా సమాచారం ప్రకారం, ఆయన ఏప్రిల్ 13 లేదా 14వ తేదీల్లో ముఖ్యమంత్రి పదవికి అధికారికంగా రాజీనామా సమర్పించవచ్చని రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి.బీహార్ కొత్త వారసుడు ఎవరు?నితీష్ కుమార్ జాతీయ రాజకీయాల వైపు అడుగులు వేస్తుండటంతో, బీహార్ తదుపరి ముఖ్యమంత్రి ఎవరనే దానిపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. ఈ రేసులో ప్రధానంగా వినిపిస్తున్న పేర్లు:నిత్యానంద్ రాయ్: కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి.సామ్రాట్ చౌదరి: ప్రస్తుత ఉప ముఖ్యమంత్రి, బీహార్ బీజేపీ అధ్యక్షుడు.దిలీప్ కుమార్ జైస్వాల్: రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి.వీరితో పాటు నితీష్ కుమార్ కుమారుడు నిషాంత్ కుమార్ కూడా కేబినెట్‌లో కీలక బాధ్యతలు చేపట్టే అవకాశం ఉందనే ఊహాగానాలు వినిపిస్తున్నాయి.అరుదైన రికార్డు:రాజ్యసభ సభ్యుడిగా బాధ్యతలు చేపట్టడం ద్వారా నితీష్ కుమార్ ఒక అరుదైన ఘనతను సాధించారు. భారతదేశంలో శాసనసభ, శాసనమండలి, లోక్‌సభ, రాజ్యస భ.. ఈ నాలుగు సభలలోనూ సభ్యుడిగా ఉన్న అతికొద్ది మంది నాయకుల జాబితాలో నితీష్ చేరారు.భవిష్యత్ ప్రణాళిక:రాజ్యసభ సభ్యుడిగా ఢిల్లీ వెళ్లిన తర్వాత కూడా నితీష్ కుమార్ బీహార్ రాజకీయాల్లో తన పట్టును కోల్పోరని ఆయన అనుచరులు చెబుతున్నారు. చీణూ కూటమిలో కీలక వ్యూహకర్తగా ఆయన జాతీయ స్థాయిలో సేవలందించనున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఆయన కోసం ఢిల్లీలో 'టైప్–8' బంగ్లాను సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

## రాజ్యసభకు హరివంశ్‌ను నామినేట్ చేసిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**న్యూఢిల్లీ:** రాజ్యసభ మాజీ డిప్యూటీ ఛైర్మన్ హరివంశ్ నారాయణ్ సింగ్ తిరిగి రాజ్యసభకు రానున్నారు. ఆయనను రాజ్యసభకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము నామినేట్ చేశారు. ఈ మేరకు శుక్రవారంనాడు గెజిట్ నోటిఫికేషన్ జారీ అయింది. బిహార్ నుంచి జేడీ(యూ) సభ్యుడిగా ఉన్న హరివంశ్ పదవీ కాలం ఏప్రిల్ 9వ తేదీతో ముగిసింది. 2018 నుంచి రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా హరివంశ్ వ్యవహరిస్తున్నారు.రాజ్యాంగంలోని సెక్షన్3 లోని క్లాజ్ (1), సబ్ సెక్షన్ (ఎ) కింద 69 ఏళ్ల హరివంశ్‌ను రాష్ట్రపతి నామినేట్ చేశారు. రాజ్యసభ నామినేటెడ్ సభ్యుడైన రంజన్ గొగోయ్ ఇటీవల పదవీ విరమణ చేయడంతో ఖాళీ ఏర్పడింది. హరివంశ్‌ను నామినేట్ చేయడంతో ఈ ఖాళీని భర్తీ చేశారు.కాగా, హరివంశ్‌కు విశేషమైన పార్లమెంటరీ అనుభవం ఉంది. ఎగువ సభలో వివిధ కీలక కమిటీలకు ఆయన సేవలందించారు. 2014లో రాజ్యసభకు ఎన్నిక కావడంతో పార్లమెంటరీ జర్నీని ఆయన ప్రారంభించారు. 2020లో తిరిగి ఎన్నికయ్యారు. రాజ్యసభ చైర్మన్‌గా, గత బడ్జెట్ సమావేశాల్లో డిప్యూటీ స్పీకర్‌గా వ్యవహరించారు. క్లిష్ట పరిస్థితుల్లో ఆయన సభను నడిపించిన తీరు అధికార, ప్రతిపక్షాల ప్రశంసలు అందుకుంది. ఈ నేపథ్యంలో ఆయన సేవలను మరికొంత కాలం వినియోగించుకోవాలని కేంద్రం నిర్ణయించింది.

## భారత మహిళలకు ప్రధాని మోదీ క్షమాపణలు చెప్పాలి


**న్యూఢిల్లీ:** మహిళా రిజర్వేషన్ చట్టం అమలుపై మోదీ ప్రభుత్వం యూటర్న్ తీసుకుందని కాంగ్రెస్ విమర్శించింది. మోదీ సర్కార్ తన పాలనా వైఫల్యాలను, విదేశాంగ విధానంలో తగిలిన ఎదురుదెబ్బలను కప్పిపుచ్చుకోవడానికి ప్రయ త్నిస్తోందని ఆరోపించింది. 2024 ఎన్నికల నుంచే తాము 'నారీ శక్తి వందన్ అధినియం–2023' (మహిళా రిజర్వేషన్ చట్టం)ను అమలు చేయాలని కోరుతున్నామని, కానీ అలా చేయ కుండా జాప్యం చేస్తున్న ప్రధాని మోదీ భారత మహిళలకు 'క్షమాపణ' చెప్పాలని డిమాండ్ చేసింది."2023లో పార్లమెంట్? ఏకగ్రీవంగా నారీ శక్తి వందన్ అధినియంను ఆమోదించింది. దానిని 2024 నుంచే అమలు చేయాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. కానీ మోదీ సర్కార్ దానికి అంగీకరించలేదు. అందుకే ప్రధాని మోదీ భారత మహిళలకు క్షమాపణ చెప్పాలి. జనగణన, నియోజకవర్గాల పునర్విభజన (డీలివి ంటేషన్?) ప్రక్రియ పూర్తయ్యాకే రిజర్వేషన్లు అమలు చేస్తామని ప్రధాని కాలయాపన చేశారు. నారీ శక్తి వందన్ అధినియంను అమలు చేయ డంలో విఫలమయ్యారు."– జైరాం రమేశ్, కాంగ్రెస్ నేత, ఎక్స్ పోస్టుఎన్నికల సంఘం కేంద్ర హోం శాఖకు లోబడి పనిచేస్తోందని జైరాం రమేశ్ ఆరోపించారు. 'అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి



భయంతో 30 నెలల తర్వాత ప్రధాని తన మనస్సు మార్చుకున్నారు. వాస్తవానికి జనగణన, పునర్విభజనను మనం మర్చిపోవాలని మోదీ కోరుకుంటున్నారు. 2027 నాటికి ఫలితాలు వస్తాయని సెన్సెస్? రిజిస్ట్రార్ స్పష్టంగా చెప్పినప్పటికీ ఆయన ఇలా చేస్తున్నారు. తమిళనాడు, బంగాల్ మహిళలు బీజేపీ వైపు మొగ్గుచూపుతారనే ఆశతో ఇదంతా చేస్తున్నారు. ఆ రెండు రాష్ట్రాల్లో మరే ఇతర అంశంపై మాట్లాడడానికి బీజేపీ దగ్గర సరైన మ్యాటర్ లేదు' అని జైరాం రమేశ్ ఆరోపించారు.మోదీ కపటత్వానికి హద్దులు లేవు!పైగా మహిళా రిజర్వేషన్ చట్టం అమలుపై తీసుకున్న యూటర్న్?కు కూ డా మోదీ క్రెడిట్ తీసుకోవడంపై జైరాం రమేశ్ మండిపడ్డారు. "ఆయన వంచనకు, కపటత్వానికి అసలు హద్దులు లేవు. తన పాలనా వైఫల్యాలను, విదేశాంగ విధానంలో ఎదురైన దెబ్బలను కప్పిపుచ్చుకోవడానికి మోదీ ఇదంతా చేస్తున్నారు" అని ఆరోపించారం.మోదీ ఏమన్నారంటే?మరోవైపు, మహిళా రిజర్వేషన్ చట్టానికి ప్రతిపాదించిన సవరణలు కేవలం శాసన ప్రక్రియ మాత్రమే కాదని, ఇది కోట్లాది భారత మహిళల ఆకాంక్షలకు ప్రతిబింబమని మోదీ గురువారం పేర్కొన్నారు. ఇందుకు ఎంపీలు అందరూ మద్దతు ఇవ్వాలని కోరారు. తన వెబ్‌సైట్‌లో ఓ పోస్టు పెడుతూ, 'మహిళలు పురోగమించినప్పుడే సమాజం పురోగమిస్తుందనే సూత్రానికి ఈ చొరవ ఒక నిదర్శనమని' పేర్కొన్నారు. రానున్న 2029 లోక్?సభ ఎన్నికలు, వివిధ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు మహిళా రిజర్వేషన్లతోనే నిర్వహించడం అత్యవసరం అని ఆయన అన్నారు. ఇది ప్రజాస్వామ్య పునాదులను మరింత బలోపేతం చేయడానికి, సమానత్వం, సమగ్రత పట్ల మన నిబద్ధతను చాటిచెప్పడానికి ఒక అవకాశమని పేర్కొన్నారు. మహిళా రిజర్వేషన్లను ముందుకు తీసుకెళ్లే ముఖ్యమైన బిల్లుపై చర్చించి, ఆమోదించడానికి ఏప్రిల్ 16న పార్లమెంట్? ప్రత్యేకంగా సమావేశం అవుతుందని మోదీ తెలిపారు. ఇందుకోసం పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలను పొడిగించారు. దీని ప్రకారం ఏప్రిల్? 16 నుంచి 19 వరకు మూడు రోజుల పాటు పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు జరుగుతాయి. 2029 సాధారణ ఎన్నికల నుంచి 'నారీ శక్తి వందన్ అధినియం' అమలు చేసేలా ఈ సమావేశాల్లో సవరణలుక్?సభ, రాష్ట్ర అసెంబ్లీల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే నిబంధనను 2023లో లిమహిళా రిజర్వేషన్లు అమలులోకి తీసుకురావడం కుదరదు. అందుకే, 2029 ఎన్నికల నుంచే దీనిని అమలు చేయడానికి వీలుగా చట్టాన్ని సవరించాల్సిన అవసరం ఏర్పడింది. వాస్తవానికి నియోజకవర్గాల పునర్విభజన కోసం 2027 జనగణనను ప్రాతిపదికగా తీసుకోవాలి. కానీ ఇప్పుడు 2011 జనగణనను ప్రాతిపదికగా ఇదే ప్రక్రియను రాష్ట్ర అసెంబ్లీలకు కూడా వర్తింపజేస్తారు. ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం, లోక్?సభ స్థానాల సంఖ్య 543 నుంచి 816కు పెరుగుతుంది. ఇందులో 273 స్థానాలు మహిళలకు రిజర్వ్? అవుతాయి. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు కేటాయించిన సీట్లలో కూడా వర్టికల్ బేసిస్? (నిలువు వరుస) పద్ధతిలో అంతర్గత రిజర్వేషన్లు అమలు చేస్తారు.

## మహిళలకు, నిరుద్యోగులకు రూ.3000 ఆర్థిక సాయం- చొరబాట్లపై ఉక్కుపాదం- బంగాల్ బీజేపీ మేనిఫెస్టో ఇదే!

**న్యూఢిల్లీ:** బంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా బీజేపీ శుక్రవారం విడుదల చేసిన తన మేనిఫెస్టోలో వరాల జల్లు కురిపించింది. బీజేపీ కనుక అధికారంలోకి వస్తే చొరబాటుదారులపై కఠిన వైఖరి అవలంబిస్తామని స్పష్టం చేసింది. బంగాల్?లోని ప్రతి మహిళకు, నిరుద్యోగ యువతకు నెలకు రూ.3000 చొప్పున ఆర్థిక సాయం అందిస్తామని హామీ ఇచ్చింది. ప్రభుత్వ పగ్గాలు చేపట్టిన 45 రోజుల్లోనే రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల కోసం ఏడో వేతన సంఘం ఏర్పాటు చేస్తామని పేర్కొంది.బంగాల్ ఎన్నికల కోసం బీజేపీ శుక్రవారం సంకల్ప పత్రం (మేనిఫెస్టో) విడుదల చేసింది. ఈ సందర్భంగా కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బీజేపీ సంకల్ప పత్రం రైతులు, మహిళలు, యువతకు మార్గనిర్దేశం



చేస్తుందని అన్నారు. బంగాల్ సంస్కృతిని చూసి గర్వపడే ప్రతి పౌరుడికి ఇది సరికొత్త ఆశలు కల్పిస్తుందన్నారు. ఈ పత్రం 'సోనార్ బంగ్లా' (బంగారు బంగాల్) సృష్టికి ఒక రోడ్ మ్యాప్ అని పేర్కొన్నారు.మమతపై విమర్శల జల్లుమరోవైపు అధికారంలో ఉన్న మమత బెనర్జీ ప్రభుత్వంపై అమిత్ షా తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. గత 15 ఏళ్ల తృణమూల్ కాంగ్రెస్ పాలన ప్రజలకు ఒక పీడకలగా మారిందని విమర్శించారు. చొరబాట్లను, సరిహద్దు భద్రతను ప్రధాన ఎన్నికల అంశాలుగా బీజేపీ పరిగణిస్తోంది. అందుకే బంగాల్‌లో తమ సర్కార్ ఏర్పడితే చొరబాటుదా రులపై డిటెక్ట్, డిలీట్, డిపోర్ట్ (గుర్తించడం, తొలగించడం, బహిష్కరించడం) విధానాన్ని అనుసరిస్తుందని అమిత్? షా స్పష్టం చేశారు. ఈ విషయంతో తమ ప్రభుత్వం 'జీరో టాలరెన్స్' విధానంతో ముందుకెళ్తుందని తేల్చిచెప్పారు. బంగాల్‌లోని పౌరులందరికీ ఒకే చట్టం ఉండేలా చర్యలు తీసుకుంటామని అమిత్ షా పేర్కొన్నారు. అయితే ప్రతి ఒక్కరూ తమ మతాన్ని స్వేచ్ఛగా ఆచరించేలా బీజేపీ ఒక చట్టాన్ని తీసుకువస్తుందని అన్నారు. రాష్ట్ర సరిహద్దులను సురక్షితం చేస్తామని, పశువుల స్మగ్లింగ్‌కు స్వస్తి పలుకుతామని చెప్పారు.మహిళలకు రూ.3000మహిళా ఓటర్లను ఆకట్టుకులనేందుకు, రాష్ట్రంలోని మహిళలకు నెలకు రూ.3వేలు చొప్పున నగదు బదిలీ చేస్తామని తమ బీజేపీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చారు. అలాగే పోలీస్ ఫోర్స్‌తో సహా అన్ని ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని పేర్కొన్నారు. మరోవైపు నిరుద్యోగ యువతకు కూడా నెలకు రూ.3000 చొప్పున భృతి కల్పిస్తామని అమిత్? షా ప్రకటించారు.


## ఇజ్రాయెల్ ఆగ్రహం! పాక్ మంత్రి ట్వీట్‌ను డిలీట్ చేయించిన ఆర్మీ చీఫ్

**ఇజ్రాయెల్ :**మానవాళికి ఇజ్రాయెల్ ఒక శాపం అంటూ పాక్ రక్షణ శాఖ మంత్రి ఖవాజా ఆసిఫ్ పెట్టిన పోస్టు కలకలం రేపడంతో పాక్ ఆర్మీ చీఫ్ స్వయంగా రంగంలోకి దిగినట్టు సమాచారం. ఇజ్రాయెల్‌కు ఆగ్రహం తెప్పించిన ఆ ట్వీట్‌ను ఖవాజాతోనే డిలీట్ చేయించినట్టు తెలుస్తోంది. ఈ విషయాలను భారత ఇంటెలిజెన్స్ వర్గాలు వెల్లడించినట్టు జాతీయ మీడియాలో కథనాలు వెలువడ్డాయి. పాక్ మంత్రి ట్వీట్‌తో యూఎస్–ఇరాన్ మధ్య శాంతి చర్చలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉండటంతో ఆర్మీ చీఫ్ స్వయంగా రంగంలోకి దిగాల్సి వచ్చిందని సమాచారం.శాంతి చర్చలు కీలక దశలో ఉన్న వేళ పాక్ మంత్రి ఖవాజా ఇజ్రాయెల్‌ను తీవ్ర స్థాయిలో విమర్శిస్తూ ఎక్స్ వేదికగా పోస్టు పెట్టారు. ఇజ్రాయెల్ దుర్మార్గమైన దేశమని, మానవాళికి శాపం అని



పేర్కొన్నారు. ఓవైపు ఇస్లామాబాద్ వేదికగా శాంతి చర్చలు జరుగుతుంటే లెబనాన్‌లో ఇజ్రాయెల్ మానవ హననానికి పాల్పడుతోందని విమర్శించారు. మొదట గాజా, ఆ తరువాత ఇరాన్, ఇప్పుడు లెబనాన్‌లో అమాయక పౌరులను పొట్టన పెట్టుకుంటోందని మండిపడ్డారు. ఇజ్రాయెల్ క్యాన్సర్ లాంటిదని తీవ్ర విమర్శలకు దిగారు.

## వందేమాతరం వివాదం



**న్యూఢిల్లీ:** వందేమాతరం జాతీయ గీతాన్ని కాంగ్రెస్ పార్టీ అవమానిస్తోందని బీజేపీ ఆరోపించింది. జాతీయ విలువల కన్నా ఇండియా కూటమి ఓటు బ్యాంకు రాజకీయాలకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు బీజేపీ ఆరోపించింది. ఏప్రిల్ 8వ తేదీన ఇండోర్ మున్సిపల్ కార్పొరేషన్ బడ్జెట్ సమావేశ కార్యక్రమంలో వందేమాతరం గీతాన్ని పాడేందుకు ఇద్దరు కౌన్సిలర్లు వ్యతిరకించారు. వందేమాతరం పాడటాన్ని ఇస్లాం మతం వ్యతిరేకిస్తుందన్నారు. ఆ ఘటనపై ఇవాళ బీజేపీ రియాక్ట్ అయ్యింది. బీజేపీ జాతీయ ప్రతినిధి షెహజాద్ పూనావాలా.. ఇండియా బ్లాక్ కూటమిపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. విపక్షాల కూటమి యాంటీ–ఇండియాగా మారిందన్నారు. రాజ్యాంగం కన్నా రాజకీయ అవసరాలకు ఆ పార్టీ అధిక ప్రాధానత్య ఇస్తోందన్నారు.మున్సిపల్ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు ఫౌజియా షేక్ ఆలిమ్, రూబినా ఇక్బాల్.. వందేమాతరం పాడేందుకు కూటమి అన్నారు. రాజ్యాంగం కన్నా షెరియా చట్టానికి విలువ ఇస్తున్నారన్నారు. వందేమాతరం పాడేందుకు ఇండోర్ నేతలు వ్యతిరేకించారని, వాళ్లు ఒక్కరే కాదు, ఇంకా చాలా మంది ఉన్నట్లు చెప్పారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ ప్రధాని నెహ్రూ నుంచి రాహుల్ గాంధీ, సోనియా గాంధీ కూడా వందేమాతరం గీతాన్ని అగౌరవపరిచినట్లు ఆరోపించారు.

## అలహాబాద్ హైకోర్టు జడ్జి జస్టిస్ యశ్వంత్ వర్మ రాజీనామా

**అలహాబాద్ :**ఇంట్లో నోట్ల కట్టలు వెలుగుచూసిన వ్యవహారంలో ఆరోపణలు ఎదుర్కొంటున్న అలహాబాద్ హైకోర్టు జడ్జి జస్టిస్ యశ్వంత్ వర్మ రాజీనామా చేశారు. ఈ మేరకు తాను తక్షణమే పదవి నుంచి వైదొలుగుతున్నట్లు ఏప్రిల్ 9న రాష్ట్రపతికి రాజీనామా సమర్పించారు. తన నిర్ణయం వెనుక గల కారణాలతో రాష్ట్రతి కార్యాలయానికి భారం మోపడం ఇష్టం లేదని లేఖలో పేర్కొన్నారు. రాజీనామాపై తీవ్ర ఆవేదన వ్యక్తం చేసిన ఆయన, అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తిగా పనిచేయడం గౌరవంగా భావిస్తున్నానని అన్నారు. ఈ రాజీనామా ప్రతిని భారత ప్రధాన న్యాయమూర్తికి కూడా పంపారు. ఈ ఘటనలో ఆయనను తొలగించేందుకు అభి శంసన ప్రక్రియకు ప్రయత్నాలు జరుగు తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆయన తన రాజీనామాను



రాష్ట్రపతికి సమర్పించారు.

'తీవ్ర మనోవేదనతో అలహాబాద్ హైకోర్టు న్యాయమూర్తి పదవికి రాజీనామా చేస్తున్నా'

"ఈ లేఖను సమర్పించేలా నన్ను ప్రేరేపించిన కారణాలతో మీ అత్యున్నత కార్యాలయానికి భారం కలిగి ంచదలుచుకోలేదు. అయినప్పటికీ, తీవ్ర మనోవేదనతో అలహాబాద్ హైకోర్టు న్యాయ మూర్తి పదవికి నేను తక్షణమే రాజీనామా చేస్తున్నాను. ఈ పదవిలో సేవ చేయడం నాకు ఎంతో గౌరవప్రదమైన విషయం." అని ఏప్రిల్ 9న రాష్ట్రపతికి పంపిన రాజీనామా లేఖలో జస్టిస్ యశ్వంత్ వర్మ పేర్కొన్నారు.వర్మ నివాసంలో భారీ మొత్తంలో కాలిపోయిన నోట్ల కట్టలుగతేడాది మార్చి 14న దిల్లీ హైకోర్టు న్యాయమూర్తిగా ఉన్న సమయంలో జస్టిస్ యశ్వంత్ వర్మ అధికారిక నివాసంలో అగ్నిప్రమాదం జరిగింది. ఆ మంటలను ఆర్పేందుకు వచ్చిన అగ్నిమాపక సిబ్బంది కాలిపోయిన నోట్ల కట్టలను గుర్తించారు. ఆ ఘటన తర్వాత అక్కడ భారీ మొత్తంలో కాలిపోయిన నోట్ల కట్టలు బయటపడటం దేశవ్యాప్తంగా సంచలనం రేపడంతో ఆయనపై అవినీతి ఆరోపణలు వచ్చాయి. దీంతో అప్పట్లో దిల్లీ హైకోర్టులో పనిచేస్తున్న జస్టిస్ వర్మను తిరిగి అలహాబాద్ హైకోర్టుకు బదిలీ చేశారు.

అంతర్గత విచారణ కోసం ముగ్గురు హైకోర్టు న్యాయమూర్తులతో సీజేఐ కమిటీ

ఈ ఘటనపై అప్పటి సుప్రీం కోర్టు ప్రధాన న్యాయమూర్తి సంజీవ్ ఖన్నా, అంతర్గత విచారణ కోసం ముగ్గురు హైకోర్టు న్యాయ ంమూర్తులతో ఓ కమిటీని వేశారు. హిమాచల్‌ప్రదేశ్ హైకోర్టు చీఫ్ జస్టిస్ జీఎస్ సంధ వాలియా, పంజాబ్– హరియాణా హైకోర్టు చీఫ్ జస్టిస్ షీల్ నాగు, కర్ణాటక హైకోర్టు న్యాయ మూర్తి జస్టిస్ అనూ శివరామన్‌లతో కూడిన ముగ్గురు సభ్యుల కమిటీని మే 4న తన నివేదికను సమర్పించింది.

# మహిళా బిల్లుతో పాటు..సమాజ రుగ్మతలపైనా చర్చించాలి !

భారతదేశం స్వాతంత్ర్యం సముపార్జించి 80వ ఏట అడుగిడబోతున్నాం. సాధించిన విజయాలకన్నా అపజయాలే ఎక్కువగా చర్చించుకోవాలి. దేశంలో నేటికి సరైన విద్యావైద్యం అందడం లేదు. పేదలు పేదలుగానే జీవిస్తున్నారు. గృహవసతి అందని ద్రాక్షగా మారింది. విద్య డబ్బున్న వారికే అందుబాటులో ఉంది. విద్యకోసం మధ్యతరగతి, పేదలు అప్పులు చేయాల్సి వస్తోంది. సరైతన వైద్యం అందుబాటులోకి రావడం లేదు. కనీసం జిల్లాకో మంచి కార్పోరేట్ తరహా ఆస్పత్రి కట్టలేకపోయారు. ఫీజు రియంబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ లాంటి పథకాలకు వేలకోట్లు వెచ్చిస్తున్న ప్రభుత్వాలు సొంతంగా ఆస్పత్రులను నిర్మించలేక పోతున్నాయి. అన్నింటికి మించి గంజాయి, డ్రగ్స్ విచ్చలవిడిగా వాడేస్తున్నారు. అత్యాచారాలకు లెక్కేలేదు. మహిళల భద్రత డొల్ల అని చెప్పకతప్పదు. అమ్మాయిల అపహరణ కేసులు పెరుగుతున్నాయి. సమజాన్ని పట్టిపపీడిస్తున్న ఈ సమస్యలపై నిరంతరం చర్చించాలి. నిర్మూలనకు చర్యలు తీసుకోవాలి. ఈ క్రమంలో మహిళల రిజర్వేషన్లను ముందుకు తీసుకెళ్లే ముఖ్యమైన బిల్లుపై చర్చించేందుకు, ఆమోదిం చేందుకు ఏప్రిల్ 16న పార్లమెంటు సమావేశం కానుంది. దీనికి చట్టబద్ధత కల్పించడం ద్వారా చట్టసభల్లో మహిళలకు 33శాతం రిజర్వేషన్లు అమలు కానున్నాయి. దీంతో ఎంతోకాలంగా ఎదురు చూస్తున్న మహిళా రిజర్వేషన్ల క ల సాకారం కానుంది. 2029 ఎన్నికల నుంచి ఇది అమల్లోకి రానుంది. భారత్‌లోని కోట్లాది మహిళల ఆకాంక్షలకు ఇది ప్రతిబింబంగా చూడాలి. మహిళలు అభివృద్ధి సాధించినప్పుడే సమాజం పురోగమి స్తుందనే మన సుదీర్ఘ నాగరికతా స్ఫూర్తికి ఇది నిదర్శనం. దేశ జనాభాలో దాదాపు సగం మంది మహిళలే ఉన్నా వారికి ఇన్నాళ్లూ చట్టసభల్లో తగిన ప్రాతినిధ్యం దక్కలేదు. ఈ దేశానికి వారు అందిస్తున్న సేవలు అపారమైనవే కాదు... అమూల్యమైనవి. కూడా. అయినా ఇంకా చిన్నచూపు చూస్తూనే ఉన్నారు. పిల్లను క నే యంత్రాలుగా భావిస్తున్నారు. నిజానికి ప్రతిరంగంలోనూ మహిళలు సాధిస్తున్న అద్భుతమైన విజయాలకు ఎందరో దిక్సూచిగా నిలిచారు. శాస్త్ర, సాంకేతిక రంగాల నుంచి ఔత్సాహిక పారిశ్రామిక రంగం వరకు, క్రీడల నుంచి రక్షణ బలగాల వరకు, సంగీతం నుంచి లలితకళల వరకు దేశాభివృద్ధిలో మహిళలే అగ్రగామిగా ఉన్నారు. కొన్నేళ్లుగా చేసిన ప్రయత్నాలు స్త్రీ సాధికారత దిశగా అనుకూల వాతావరణాన్ని సృష్టించాయి. చదువుకునేందుకు విస్తృతంగా పెరిగిన అవకాశాలు, మెరుగైన ఆరోగ్య సేవలు, విస్తరించిన ఆర్థిక సమ్మిళితత్వం, అందుబాటులోకి వచ్చిన ప్రాథమిక అవసరాలు..ఆర్థిక, సామాజిక కార్యక్రమాల్లో మహిళల భాగస్వామ్యాన్ని విస్తృతం చేశాయి. అయినప్పటికీ.. సమాజంలో మహిళలు పోషిస్తున్న పాత్రకు అనుగుణంగా రాజకీయ రంగంలో, శాసనసభల్లో వారికి తగు ప్రాతినిధ్యం లభించలేదు. ఇది దురదృష్టకరం అని చెప్పుకోవాలి. దాదాపు 80 ఏళ్ల స్వాతంత్ర్యానంతరం ఇప్పుడు ఈ కల సాకారం కాబోతున్నది. పరిపాలనలో, నిర్ణయాధికారంలో మహిళలు భాగస్వాములైతే.. వారిదైన ఆలోచనలనూ, అనుభవాలనూ జోడించడం ద్వారా ప్రజోపయోగ చర్చలు, పాలనా సామర్థ్యం మరింత మెరుగవు తాయనడంలో సందేహం లేదు. రిజర్వేషన్ల బల్లు ఆఆమోదం దక్కాక రానున్న అంటే... 2029లో లోక్‌సభ, వివిధ రాష్ట్రాల శాసనసభలకు ఎన్నికలు జరిగే నాటికి మహిళా రిజర్వేషన్లను అమలుచేయడం ఇక అనివార్యం కానుంది. ప్రజాస్వామ్య వ్యవస్థలో మహిళలకు దక్కాల్సిన ప్రాధాన్యాన్ని అందించేందుకు గత ప్రభుత్వాలు కూడా దశాబ్దాలుగా తమవంతు ప్రయత్నం చేస్తూ వచ్చాయి. కమిటీలు ఏర్పాటయ్యాయి. ముసాయిదా బిల్లులను ప్రవేశపెట్టారు. కానీ అవేవీ కార్యరూపం దాల్చలేదు. అయినప్పటికీ... చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలన్న అంశంలో విస్తృత ఏకాభిప్రాయం వ్యక్తం అయింది. ఈ ఏకాభిప్రాయ స్ఫూర్తితోనే 2023 సెప్టెంబరులో నారీ శక్తి వందన్ అధీనియంను పార్లమెంటు ఆమోదించింది. భారత చరిత్రలో ఇదో సువర్ణాధ్యాయంగా చెప్పుకోవాలి. మహిళలను శక్తివంతంగా ఎదగడానికి ఇదో ప్రయత్నంగా చూడాలి. వారికి సమున్నత గౌరవం ఇచ్చే చర్యగా భావించాలి. మహిళలకు రిజర్వేషన్లు కల్పించే ఈ అవకాశం మన రాజ్యాంగ స్ఫూర్తికి నిదర్శనంగా చూడాలి. ఓ రకంగా ప్రపంచ దేశాలతో పోలిస్తే మనం ఎంతో ముందున్నామని చెప్పుకోవాలి. ఆచరణాత్మక రూపంలో సమానత్వానికి ప్రాతినిధ్యం ఉన్న సమాజాన్ని నిర్మించాలన్న మన రాజ్యాంగ నిర్మాతల ఆకాంక్షలను నెరవేర్చడంలో భాగంగా చేపడుతున్న ఈ ప్రయత్నం నిజంగా అభినందించదగ్గదే. శాసనవ్యవస్థల్లో మహిళల పాత్రను బలోపేతం చేయడం అంటే వారిని మనం గౌరవించుకోవడమే. వారి శక్తిని దేశానికి ఉపయోగించడమే అవుతుంది. ఒక ఇంటిని ఎలా అయితే మహిళ నిర్మిస్తుందో, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ప్రతి మహిళకు సమాన భాగస్వామ్యాన్ని అందించే సమాజాన్ని నిర్మించడంలో మనమంతా అవకాశం ఇవ్వాలి. నిజానికి ఇది ఎప్పుడో జరగాల్సిన సత్కార్యం. మహిళల ప్రాతినిధ్యాన్ని ముందుకు తీసుకెళ్లడంలో ఇప్పటికే జాప్యం జరిగింది. శాసన వ్యవస్థల్లో మహిళల భాగస్వామ్యాన్ని పెంపొందించాల్సిన అవసరాన్ని దశాబ్దాల కిందటే గుర్తించినా అడుగు ముందుకు వేయలేదు. ఈ అంశంపై చర్చించారు తప్ప చట్టం చేయలేదు. జనాభాలో సగ భాగంగా ఉన్న వారి ఆకాంక్షలను మన శాసన వ్యవస్థలు ప్రతిబింబించాల్సిన అవసరం ఉంది. మహిళా రిజర్వేషన్ బిల్లుకు లభించే ఆమోదంలో విస్తృత ఏకాభిప్రాయం ముఖ్యం. ఇక్కడ శశభిషలకు తావు లేకుండా ఏకగ్రీవంగా పార్లమెంట్ దీనిని ఆమోదించి తీరాలి. జాతీయ ప్రయోజనాలే పరమావధి అన్న సంకల్పంతో ముందుకు సాగాలి. భారతీయ మహిళల కోసం చేపడుతున్న ఈ ముఖ్యమైన కార్యక్రమానికి మద్దతు అందించాల్సి బాధ్యత అన్న పార్టీలకు ఉంది. ఇకపోతే ఇదే సందర్భంలో దేశాన్ని పట్టిపీడిస్తున్న కొన్న రుగ్మతలనైనా రూపుమాపేందుకు చర్చించాలి. దేశంలో వేళ్లూనుకు పోయిన కులవ్యవస్థపై చర్చంచాలి. కులాల వారీగా రిజర్వేషన్లు అనేవి ఉన్నా..కులాల ఉమ్మలాటలు ఆగడం లేదు. దేశ ప్రజలంతా సమానమే అన్న భావన రావాలంటే కుల వ్యవస్థను కూకటివేళ్లతో పెరికివేయాలి.

## హరివంశ్ నారాయణ సింగ్‌కు మరో ఛాన్స్

**రాష్ట్రపతి కోటాలో నామినేట్ చేసిన కేంద్రం**

**మరోమారు డిప్యూటి ఛైర్మన్ అయ్యే అవకాశం**

**న్యూఢిల్లీ,ఏప్రిల్10:** రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా హరివంశ్ నారాయణ్ సింగ్ కొనసాగే అవకాశముంది. అనుభవజ్ఞుడైన నాయకుడిగా, నిష్పక్షపాతంగా సభను నడిపించే సమర్థత కలిగిన వ్యక్తిగా ఆయనకు గుర్తింపు ఉంది. భారత పార్లమెంట్ ఎగువసభలో అత్యంత హుందాతనం గల నేతగా పేరుగాంచిన హరివంశ్.. మరోసారి రాజ్యసభ సభ్యుడిగా కొనసాగబోతున్నారు. మాజీ ప్రధాన న్యాయమూర్తి రంజన్ గొగోయ్ పదవీ విరమణతో ఏర్పడిన ఖాళీని భర్తీ చేస్తూ, రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయనను నామినేట్ చేశారు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 80 ప్రకారం.. సాహిత్యం, శాస్త్రం, కళలు, సామాజిక సేవ వంటి రంగాల్లో విశేష కృషి చేసిన 12 మందిని రాష్ట్రపతి రాజ్యసభకు నామినేట్ చేస్తారు. హరివంశ్ తనకున్న సుదీర్ఘ జర్నలిజం అనుభవం, సామాజిక స్పృహతో ఈ కోటాలో ఎంపికయ్యారు. బిహార్ నుంచి జేడీయూ తరపున ఎన్నికైన ఆయన సభ్యత్వ కాలం ఏప్రిల్ 9వ తేదీన ముగిసింది. సాధారణంగా పార్టీ కోటాలో సభ్యత్వం ముగిసిన తర్వాత తిరిగి పార్టీ టికెట్‌పైనే వస్తుంటారు. కానీ, కేంద్ర ప్రభుత్వం



ఆయన సేవలను ప్రత్యేకంగా గుర్తించి రాష్ట్రపతి కోటా ద్వారా నేరుగా సభకు పంపడం గమనార్హం. రాజ్యసభ 13వ డిప్యూటీ ఛైర్మన్‌గా ఆయన పనిచేసిన తీరు అమోఘం. క్లిష్టమైన బిల్లుల చర్చ సమయంలో సభలో గందరగోళం నెలకొన్నప్పుడు, ఆయన చూపిన ప్రతిభ, నిష్పక్షపాత నిర్ణయాలు అధికార, ప్రతిపక్షాల మన్ననలు పొందాయి. హరివంశ్ నారాయణ్ సింగ్‌ను మళ్లీ సభకు పంపడం వెనుక కేంద్ర ప్రభుత్వం కొన్ని కీలక వ్యూహాలను రచించిన్నట్లు రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఎగువ సభలో ప్రతిపక్షాల బలం గణనీయంగా ఉన్నప్పుడు, సభను సమర్థవంతంగా నడపగలిగే వ్యక్తుల అవసరం ప్రభుత్వానికి ఉంటుంది. హరివంశ్ ఆ విషయంలో ఇప్పటికే తన సత్తా చాటారు. తాజా నామినేషన్‌తో ఆయన మళ్లీ రాజ్యసభ డిప్యూటీ ఛైర్మన్‌గా ఎన్నికయ్యే అవకాశముంది. నామినేటెడ్ సభ్యుడిగా ఉంటూ ఈ బాధ్యతలు చేపడితే, అది సభకు మరింత గౌరవాన్ని తెస్తుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తోంది. సీనియర్ జర్నలిస్టుగా హరివంశ్‌కున్న విలువలు, రాజకీయాలకు అతీతంగా ఆయనకు ఉన్న ఆదరణ ప్రభుత్వానికి సానుకూల అంశమని రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు. రాజకీయాల్లో హుందాతనం తగ్గుతున్న కాలంలో, హరివంశ్ నారాయణ్ సింగ్ వంటి సీనియర్ల సేవలను వినియోగించుకోవడం ప్రజాస్వామ్యానికి శుభపరిణామమని తెలిపారు. రంజన్ గొగొయ్ స్థానంలో ఓ అనుభవజ్ఞుడైన పార్లమెంటేరియన్ రావడం సభ గౌరవాన్ని మరింత పెంచుతుందనడంలో సందేహం లేదని పేర్కొన్నారు. హరివంశ్ నారాయణ్ సింగ్ మళ్లీ డిప్యూటీ ఛైర్మన్ బాధ్యతలు చేపడితే.. సభలో చర్చల నాణ్యత మరింత మెరుగుపడుతుందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు.






## ఆపరేషన్ డ్రగ్ ఫ్రీ సిటీపై ఫోకస్



**రౌడీ షీటర్లకు డ్రగ్ టెస్టులతో**

**విస్తుపోయే నిజాలు**

**75శాతం మంది రౌడీషీటర్లు**

**గంజాయి బానిసలుగా గుర్తింపు**

**హైదరాబాద్,ఏప్రిల్10:** హైదరాబాద్ నగరంలో శాంతిభద్రతల పరిరక్షణెళి ధ్యేయంగా పోలీసులు చేపట్టిన 'ఆపరేషన్ డ్రగ్ ఫ్రీ సిటీ' ఇప్పుడు పెను సంచలనం సృష్టిస్తోంది. రౌడీషీటర్ల ఆగడాలకు అడ్డుకట్ట వేసేందుకు నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ తీసుకున్న సాహసోపేత నిర్ణయం ఇప్పుడు నేరగాళ్ల గుండెల్లో రైళ్లు పరిగెత్తిస్తోంది. భాగ్యనగరంలో పెరుగుతున్న నేరాలకు మత్తు పదార్థాలే కారణమని గుర్తించిన పోలీసులు, రౌడీషీటర్ల పని పట్టేందుకు సరికొత్త వ్యూహాన్ని అమలు చేస్తున్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రౌడీషీటర్లను పిలిపించి వారికి డ్రగ్ కిట్స్ ద్వారా పరీక్షలు నిర్వహించడంతో విస్తుపోయే నిజాలు వెలుగు చూశాయి. సీపీ సజ్జనార్ ఆదేశాలతో రౌడీషీటర్లకు డ్రగ్ టెస్టులు నిర్వహించారు. నగరంలో ప్రస్తుతం 1,300 మందికి పైగా రౌడీషీటర్లు ఉన్నారు. వారిలో 250 మందికిపైగా డ్రగ్ టెస్టులు నిర్వహించారు. 190 మందికి గంజాయి పాజిటివ్ వచ్చినట్లు పోలీసులు నిర్ధారించారు. ఈ రౌడీషీటర్లకు గంజాయి ఎక్కడి నుంచి సరఫరా అవుతోంది? దీని వెనుక ఉన్న ప్రధాన ముఠాలు ఎవరు? అనే కోణంలో పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. పాజిటివ్ వచ్చిన వారిని వెంటనే రీహ్యాబిటేషన్ కేంద్రాలకు తరలిస్తూనే, నగరంలో ఈ మత్తు నెట్‌వర్క్‌ను పూర్తిగా ఛేదించేందుకు పోలీసులు రంగంలోకి దిగారు. నగర ప్రజల భద్రత కోసం ఈ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని పోలీసు ఉన్నతాధికారులు స్పష్టం చేశారు. హైదరాబాద్ కమిషనరేట్ పరిధిలోని రౌడీషీటర్లందరినీ నిశితంగా గమనిస్తున్న పోలీసులు, వారి ప్రవర్తనలో మార్పులు రావడానికి ప్రధాన కారణం మత్తు పదార్థాలని తేల్చారు. కమిషనరేట్ పరిధిలో సుమారు 1300 మంది రౌడీషీటర్లు ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. మొదటి విడతలో సుమారు 250 మందికి డ్రగ్ పరీక్షలు నిర్వహించారు. పరీక్షలు చేసిన 250 మందిలో ఏకంగా 190 మందికి పాజిటివ్ వచ్చినట్లు సమాచారం. అంటే సుమారు 75శాతం మంది రౌడీషీటర్లు మత్తుకు బానిసైనట్లు స్పష్టమవుతోంది. పాజిటివ్ వచ్చిన వారిలో ఎక్కువ మంది గంజాయికి అలవాటు పడినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. నేరస్థులను కేవలం జైలుకు పంపడం ద్వారా మార్పురాదని సీపీ సజ్జనార్ భావించారు. ఈ సమస్యను మూలాల నుంచి తొలగించాలని నిర్ణయించారు. డ్రగ్స్ పాజిటివ్ వచ్చిన రౌడీషీటర్లను పోలీసులు వెంటనే రీహాబిలిటేషన్ కేంద్రాలకు తరలిస్తున్నారు. వారిని మత్తు నుంచి బయట పడేసి, సాధారణ పౌరులుగా మార్చడమే దీని ముఖ్య ఉద్దేశం. వెస్ట్ జోన్ పరిధిలో 20 మందికి పాజిటివ్ రావడంతో బంజారాహిల్స్ పోలీస్ స్టేషన్‌లో వారిని ఉంచి విచారిస్తున్నారు. రౌడీషీటర్లకు గంజాయి, ఇతర డ్రగ్స్ ఎక్కడి నుంచి అందుతున్నాయి?, వీటి వెనుక ఉన్న ప్రధాన నిందితులు ఎవరు? అనే కోణంలో పోలీసులు కూపీ లాగుతున్నారు. మత్తు పదార్థాల ప్రభావంతో రౌడీషీటర్లు విచక్షణ కోల్పోయి దాడులు, హత్యలు, బెదిరింపులకు పాల్పడుతున్నట్లు పోలీసులు గుర్తించారు. మత్తులో ఉన్నప్పుడు నేరం చేసేందుకు ఏమాత్రం వెనుకాడకపోవడంతో భాగ్యనగరంలో అశాంతి నెలకొంటోంది. ఈ క్రమంలో డ్రగ్ టెస్టులు నిర్వహించడం ద్వారా వారిని కట్టడి చేయడమే కాకుండా, మత్తు నెట్‌వర్క్‌ను ఛేదించవచ్చని పోలీసులు భావిస్తున్నారు. హైదరాబాద్ నగరాన్ని డ్రగ్స్ రహితంగా మార్చేందుకు ఈ ఆపరేషన్ నిరంతరం కొనసాగుతుందని పోలీసులు స్పష్టం చేశారు. కేవలం రౌడీషీటర్లే కాకుండా, డ్రగ్స్ సరఫరా చేసే పెడ్లర్లపై కఠినమైన పీడీ యాక్ట్ ప్రయోగించేందుకు సిద్ధమవుతున్నారు. నగరంలో శాంతికి విఘాతం కలిగించే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని పోలీసులు స్పష్టం చేశారు. ముఖ్యంగా యువతను పక్కదారి పట్టిస్తున్న మత్తు మహమ్మారిని అంతం చేసేందుకు ప్రజలు కూడా సహకరించాలని సూచించారు.

## హైదరాబాద్-విజయవాడ మధ్య విమాన సర్వీసు

**ఫ్లై 91 విమాన సర్వీసును ప్రారంభించిన రామ్మోహన్ నాయుడు**

**శ్రీకాకుళం/విజయవాడ,ఏప్రిల్10:** హైదరాబాద్ - విజయవాడ మధ్య ప్రయాణించే వారికి శుభవార్త. ప్రాంతీయ విమానయాన సంస్థ ఫ్లై 91 తన నూతన సర్వీసులను తెలుగు రాష్ట్రాల మధ్య అధికారికంగా ప్రారంభించింది. రెండు తెలుగు రాష్ట్రాల రాజధానుల మధ్య ప్రయాణ దూరాన్ని తగ్గించడంతో పాటు, సామాన్యులకు విమాన ప్రయాణాన్ని చేరువ చేసే లక్ష్యంతో ఫ్లై 91 సంస్థ తన కార్యకలాపాలను విస్తరించింది. కేంద్ర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఈ నూతన సర్వీసును శ్రీకాకుళం నుంచి వర్చువల్‌గా పచ్చజెండా ఊపి ఈ సర్వీసును శుక్రవారం ప్రారంభించారు. తక్కువ ధరలో వేగవంతమైన ప్రయాణాన్ని అందించడమే ఈ సంస్థ ప్రధాన ఉద్దేశ్యం. విమాన సర్వీసును ప్రారంభించిన అనంతరం కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా టైర్-2, టైర్-3 నగరాలను అనుసంధానించేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ప్రాంతీయ కనెక్టివిటీని పెంచడం ద్వారా సామాన్యులు కూడా విమానం ఎక్కాలన్న ప్రధానమంత్రి కల నిజమవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. విజయవాడ - హైదరాబాద్ మధ్య రద్దీ దృష్ట్యా ఈ సర్వీస్ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.రోడ్డు మార్గంలో సుమారు 5 నుంచి 6 గంటల సమయం పట్టే ప్రయాణం, విమానం ద్వారా కేవలం 50 నిమిషాల నుంచి గంటలో పూర్తవుతుంది. హైదరాబాద్‌లో ఐటీ రంగం, విజయవాడలో వ్యాపార రంగాలు బలంగా ఉన్న నేపథ్యంలో, ఈ విమాన సర్వీస్ వ్యాపారవేత్తలకు వరంలా మారనుంది. ఫ్లై 91 సంస్థ తన టికెట్ ధరలను ఇతర విమాన సంస్థలతో పోలిస్తే అందుబాటులో ఉంచేలా ప్రణాళికలు చేస్తోంది. ఈ సంస్థ గోవా కేంద్రంగా పనిచేస్తున్న ఒక ప్రాంతీయ విమానయాన సంస్థ. ఇది ప్రధానంగా తక్కువ దూరం ఉండే నగరాల మధ్య సర్వీసులను నడుపుతోంది. తెలుగు రాష్ట్రాల్లో తమ నెట్‌వర్క్‌ను పెంచుకోవడం ద్వారా ప్రయాణికులకు మరిన్నిసౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి. ఈ కొత్త సర్వీసు అందుబాటులోకి రావడం వల్ల అటు విజయవాడ ప్రాంత ప్రజలకు, ఇటు హైదరాబాద్ ప్రజలకు రవాణా పరంగా మరిన్ని వెసులుబాట్లు కలగనున్నాయి. ఈ విమాన సర్వీసు అందుబాటులోకి రావడం వల్ల రోడ్డు ప్రయాణంపై ఒత్తిడి తగ్గనుందని భావిస్తున్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే కృషి

**మున్సిపల్ చైర్ పర్సన్ ఆకాష్, వైస్ చైర్ పర్సన్ ఎండి అష్మద్**



**ఆసిఫాబాద్ :** పట్టణంలోని ప్రతి వార్డులో ఉన్న ప్రజా సమస్యల పరిష్కారం కోసమే నిరంతరం కృషి చేస్తామని మున్సిపల్ చైర్ పర్సన్ ఆకాష్, వైస్ చైర్ పర్సన్ ఎండి అహ్మద్ స్పష్టం చేశారు. పట్టణంలోని 12వ వార్డులో గత వారం రోజులుగా వాటర్ మోటార్ చెడిపోవడంతో కాలనీవాసులు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యను మున్సిపల్ చైర్ పర్సన్ ఆకాష్, వైస్ చైర్ పర్సన్ ఎండి అహ్మద్, కౌన్సిలర్ ఆత్రం కృష్ణమ్మ ల దృష్టికి కాలనీవాసులు తీసుకురావడంతో శుక్రవారం నూతన వాటర్ మోటార్‌ను ఏర్పాటు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ?12వ వార్డు ప్రజల విన్నపం మేరకు యుద్ధ ప్రాతిపదికన కొత్త మోటార్‌ను మంజూరు చేయించి, నీటి సరఫరాను పునరుద్ధరించామని వారు తెలిపారు. ప్రజా సేవలో భాగంగా వార్డుల అభివృద్ధికి తమ వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. తమ సమస్యను చెప్పిన వెంటనే స్పందించి పరిష్కరించినందుకు కాలనీవాసులు హర్షం వ్యక్తం చేస్తూ చైర్‌పర్సన్ ఆకాష్, వైస్ చైర్‌పర్సన్ అహ్మద్, శాలువాలతో ఘనంగా సన్మానించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్య

# రైతులకు పంట మార్పిడి పై అవగాహన





**కాగజ్ నగర్** మండలశీ లోనీ వ్యవసాయ కార్యాలయం లో ఏడిఏ మనోహర్ ఆధ్వర్యంలో రైతులకు పంట మార్పిడి పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇందులో భాగంగా రైతు సోదరులు ఆయిల్ పామ్ సాగు చేసి మంచి దిగుబడులు సాధించాలని అన్నారు. అలాగే పంట మార్పిడి చేయడం వాళ్ళ భూసారం పెరుగుతుంది అని అన్నారు. రైతు సోదరులు సేంద్రియ వ్యవసాయశీ పైన మొగ్గ చూపాలని అన్నారు. ఆలాగే ఆయిల్ పామ్ సాగు చేయడం వలన అధిక మొత్తంలో లాభాలు ఆర్జిస్తారు. అదే విధంగా వరి పంట సాగు చేసే ముందు జనుము,జిలుగు వేసి కలియ దున్నడం వల్ల భూ సారం పెరుగుతుంది. ఏవో రామకృష్ణ మాట్లాడుతూ యూరియా అధిక మోతాదులో వాడటం వలన పర్యావరణ కాలుష్యం కాకుండా భూ సారం దెబ్బ తింటుంది. కావున యూరియా వాడకం తగ్గించి రైతులు నానో ఎరువులు వైపు ముగ్గ చూపాలి. మరియు జీవామృతం మరి వేప నూనె వంటి సేంద్రీయ రసాయనాలు వాడాలి. ఈ కార్యక్రమంలో ఏఈఓ లు మరియు ఆత్మ శ్రీనివాస్,రైతులు పాల్గొన్నారు.

# కల్తీ కల్లు విక్రయాలను అరికట్టండి

**ఆబ్కారీ అధికారులకు వినతి పత్రం అందజేసిన బీఆర్ఎస్ కౌన్సిలర్లు**



**వికారాబాద్ జిల్లా ఏప్రిల్ 11** పరిగి డివిజన్ వికారాబాద్ జిల్లా పరిగి మున్సిపల్ పరిధిలో విచ్చలవిడిగా నిబంధనలకు విరుద్ధంగా కల్లు విక్రయాలు చేస్తున్నారు. అట్టి వ్యక్తులపై శాఖపరమైన చర్యలు తీసుకుని ప్రజలకు న్యాయం చేయాలని బి ఆర్ఎస్ కౌన్సిలర్లు మీదిగడ్డ శ్రీనివాస్ వారాల రవి నరేష్ యాదవ్ ఆనెం ఆంజనేయులు అధికారులను కోరారు.

# అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవు: ఎస్.ఐ

**అక్రమ ఇసుక రవాణా ట్రాక్టర్ పట్టివేత**

**కొమురం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా** పెంచికల్ పేట్‌లో అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్‌ను పోలీసులు పట్టుకున్నారు. గస్తీ నిర్వహిస్తున్న సమయంలో అనుమానాస్పదంగా కనిపించిన వాహనాన్ని ఆపి పరిశీలించగా అనుమతులు లేవని గుర్తించారు. ట్రాక్టర్‌ను స్వాధీనం చేసుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ అనిల్ కుమార్ తెలిపారు

# కాగజ్‌నగర్ మున్సిపల్ కౌన్సిల్ ఆదాయం పెరుగుదల

**మున్సిపల్ కమిషనర్ తిరుపతి**

**కాగజ్‌నగర్** మున్సిపల్ కౌన్సిల్ ఆదాయం పెరుగుదలకాగజ్‌నగర్ మున్సిపల్ పరిధిలోని తై బజార్‌కు సంబంధించిన ఆదాయం ఈ సంవత్సరం గణనీయంగా పెరిగింది. గత ఆర్థిక సంవత్సరం 2025–26లో రూ. 6,80,900/- ఆదాయం నమోదవగా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరం 2026–27లో అది రూ. 10,73,000/-కి చేరింది. ఈ ఆదాయం పెరుగుదలపై మున్సిపల్ కమిషనర్ బి తిరుపతి సంతోషం వ్యక్తం చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధి చర్యలు, మెరుగైన నిర్వహణ వల్ల ఆదాయం పెరిగిందని ఆయన తెలిపారు.

# వరల్డ్ హోమియోపతి ఫ్రీ హెల్త్ క్యాంప్




**మాడుగుల** పల్లి మండలం కనేకల్ గ్రామంలో హోమియోపతి డాక్టర్ చందన మేడం గారు మరియు ఫ్రీ హెల్త్ కం నిర్వహించడం జరిగింది ముఖ్యఅతిథిగా కన్నేకల్ గ్రామ సర్పంచ్ స్వర్ణాల నాగరాజ్ యాదవ్ మరియు యోగ ఇన్స్పెక్టర్ గీత మేడంగారు హోమియో పతి డాక్టర్ గారు మాట్లాడుతూ మనం తినే ఆహారం కల్తీ కావడం వల్ల ఆరోగ్యం దెబ్బతింటుంది కావున మనమందరం ఆకుకూరలు మినరల్ ఫుడ్స్ యోగ శిక్షణ ముఖ్యంగా గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నారులు పోషకాహారం ఎక్కువగా తీసుకోవాలని యోగ ఇన్స్పెక్టర్ గీతా మేడం యోగ చేయాలని చెప్పడం జరిగింది ఆరోగ్యం చాలా బాగుంటుందని హోమియోపతి డాక్టర్ చందన మేడం గారుఅన్నారు ఈ కార్యక్రమంలో వంశీకృష్ణ సాయి సైదులు శ్రీధర్ తేజ మనోజ్ మరియు తదితరులు పాల్గొన్నారు

# గర్భిణీ స్త్రీలు బాలింతలు పౌష్టికాహారం తప్పనిసరిగా తీసుకోవాలి ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పలత








**నారాయణఖేడ్ డిజైన్ రిపోర్టర్** పెద్ద శంకరంపేట గర్భిణీ స్త్రీలు బాలింతలు చిన్నారులు పౌష్టికా హారం తప్పనిసరిగా తీసు కోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ పుష్పలత పెద్దశంకరంపేట సర్పంచ్ జంగం రేణుక లు అన్నారు. శుక్రవారం పెద్ద శంకరంపేట లోని పూసల గల్లి అంగన్వాడి కేంద్రంలో పోషణ్ పక్వాడ కార్యక్రమంలో భాగం గా చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ అంగన్వాడి కేంద్రం ద్వారా అందుతున్న పథకాలను గర్భిణి స్త్రీలు బాలింతలు చిన్నారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈనెల 9 నుండి 23వ తేదీ వరకు పోషణ్ పక్వాడ పథకం ద్వారా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సరళ. అనురాధ సుజాత ఏఎన్ఎంలు చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీల పొట్టకొడుతున్న కేంద్ర ప్రభుత్వ నూతన చట్టాన్ని తిప్పికొట్టాలి

**ముంజం ఆనంద్ కుమార్,**

**-- పాత చట్టాన్ని కొనసాగించాలి,కనీస సౌకర్యాలు కల్పించని అధికారులు**





**కాగజ్నగర్** విబిజి రామ్ జి పేరుతో కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నూతన చట్టం ఉపాధి హామీ కూలీల జీవనోపాధిపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ ముంజం ఆనంద్ కుమార్, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కోట శ్రీనివాస్ తీవ్రంగా విమర్శించారు. వారు మాట్లాడుతూ, గ్రామీణ పేదలకు ఉపాధి హామీ పథకం జీవనాధారంగా మారిన ఈ సమయంలో, కూలీలకు ఉపాధి కల్పించాల్సిన బాధ్యతను వదిలేసి, కేంద్ర ప్రభుత్వం కొత్త చట్టం పేరుతో ఉపాధి అవకాశాలను తగ్గించే ప్రయత్నం చేస్తోందన్నారు. ఈ చట్టం అమలు చేస్తే, వేలాది మంది కూలీలు నిరుద్యోగులవుతారని, వారి కుటుంబాలు ఆర్థికంగా కష్టాల్లో పడతాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాల్సిన కేంద్ర ప్రభుత్వం, వారికి భరోసా కల్పించాల్సింది పోయి, ఈ చట్టం ద్వారా కూలీలకు ఉరితాడుగా మారిందని విమర్శించారు. వెంటనే ఈ నూతన చట్టాన్ని రద్దు చేసి, పాత చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు. అలాగే, కూలీలకు కనీస వేతనాలు, సమయానికి చెల్లింపులు, పనిదినాల పెంపు వంటి అంశాలను ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఉపాధి హామీ కూలీలు ఐక్యంగా పోరాటం చేసి తమ హక్కులను సాధించుకోవాలని పిలుపునిచ్చారు. ముంజం ఆనంద్ కుమార్ జిల్లా కన్వీనర్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం కోట శ్రీనివాస్‌జిల్లా ఉపాధ్యక్షుడు,తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం

# పరిగి మండల్ మాల మహానాడు నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన మాల యాదయ్య



**వికారాబాద్ జిల్లా ఏప్రిల్ 11** పరిగి డివిజన్ వికారాబాద్ జిల్లా మాల మానాడు జిల్లా అధ్యక్షులు సుల్తాన్పూర్ వెంకటయ్య , ప్రధాన కార్యదర్శి కదుమూరు రాజు ఆధ్వర్యంలో శుక్రవారం రోజు పరిగి మండల మాల మహానాడు నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. అధ్యక్షులుగా మాల యాదయ్య (యాబాజి గూడెం), అధ్యక్షులుగా శ్రీరంగాపురం నాగేష్ (నరసయ్య గూడెం), ప్రధాన కార్యదర్శిగా కట్ట శ్రీనివాస్ (లక్ష్మీదేవి పల్లి), ఉపాధ్యక్షులు బేగరి యాదయ్య (గడిసింగా పూర్), శివ రెడ్డి పల్లి యాదయ్య (లక్నాపూర్) , గాయుదు శ్రీనివాస్ (రూప్ ఖాన్ పెట్), కళ్లెం చెన్నయ్య (పెద్ద మాదారం), కార్యదర్శులు సుంకరి నరసింహులు (లక్నాపూర్), బ్యాగరి రమేష్ ( జాఫర్ పల్లి), బ్యాగరి వెంకటయ్య (రాపోల్), మాసని శ్రీనివాస్ (గడిసింగాపూర్), కావలి గోపాల్ (నారాయణపూర్), తలారి జంగయ్య (కుదావం పూర్), కోశాధికారులు కొత్తూరు శ్రీనివాస్ (సుల్తాన్పూర్), కంచి చెన్న కేశవులు (నరసయ్యగూడ), మీడియా కన్వీనర్లు సుంకరి సురేష్ (లక్నాపూర్ ), తటికల మహేష్ (రూప్ ఖాన్ పెట్), సలహాదారులు కట్ట నరేష్ (లక్ష్మీదేవి పల్లి), జీ నర్సింలు సర్పంచ్ (గడిసింగాపూర్), ఎం యాదయ్య సర్పంచ్ (కుదాన్పూర్), ఎం అంజయ్య ఉప సర్పంచ్ ( జాపరపల్లి), బి రాములు (సైజు పల్లి),కార్యవర్గ సభ్యులు సుంకరి ఆంజనేయులు (లక్నాపూర్) చిట్టెంపల్లి నవీన్ కుమార్ (లక్ష్మీదేవి పల్లి)ఆశమ్ముల రమేష్ (సుల్తాన్పూర్)మాల అంజయ్య (బసిరెడ్డిపల్లి)గంగాపురి (నరసయ్యగూడ) శివారెడ్డిపల్లి వెంకటేష్ ( లక్నాపూర్)బ్యాగరి వీరయ్య (చిట్యాల) బ్యాగరి శ్రీనివాస్ (నారాయణపూర్)నియమితులయ్యారు. నియమితులైన మాల మహానాడు పరిగి మండల కమిటీ సభ్యులందరికీ వికారాబాద్ జిల్లా అధ్యక్షులు వెంకటయ్య ,అంబేద్కర్ విజ్ఞాన వేదిక నాయకులు,మంచనపల్లి శ్రీనివాస్, నర్సిములు రూప్ఖంపెట్ ,కుదంపూర్ నర్సిములు, రాంచెందర్,శ్రీశైలం,రాజేందర్,దాసు మరియు మాల మహానాడు నాయకులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు

# నాదర్గుల్ 373 ఎకరాల ప్రభుత్వ భూములపై అక్రమాల ఆరోపణలు అడిషనల్ కలెక్టర్‌కు బీఆర్ఎస్ నేతల ఫిర్యాదు





**మహేశ్వరం ప్రతినిధి.** నాదర్గుల్‌లో 373 ఎకరాల ప్రభుత్వ భూముల అన్యాక్రమణ అంశంపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎల్పీ ఉప నేత, మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు అడిషనల్ కలెక్టర్ చంద్రారెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కె.పీ. వివేకానంద, ఎమ్మెల్సీలు దాసోజు శ్రావణ్, వాణిదేవి, జిల్లా పార్టీ అధ్యక్షుడు మంచిరెడ్డి కిషన్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు అంజయ్య, పట్నం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ, సర్వే నంబర్ 673లో కొందరు కాంగ్రెస్ నేతలు అక్రమాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. సుమారు 600 మంది రైతులను బౌన్సర్లు, గుండాలను ఉపయోగించి బెదిరిస్తూ భూములను కబ్జా చేస్తున్నారని అన్నారు. ల్యాండ్ సీలింగ్ యాక్ట్‌కు విరుద్ధంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్నారని, అలాంటి కాంగ్రెస్ నేతలపై తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. చుట్టూ రేకులతో బారికేడ్లు నిర్మించి రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కోర్టులకు సంబంధించిన భూముల్లో రైతుల బోర్లు పగలకొట్టి, వ్యవసాయం చేసుకునే రైతులను బలవంతంగా వెళ్లగొడుతున్నారని మండిపడ్డారు. ప్రభుత్వ భూముల్లో అక్రమంగా షెడ్లు నిర్మిస్తున్నా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శించారు. స్థానిక ఆర్డీవోకు ఫిర్యాదు చేసినప్పటికీ స్పందన లేకపోవడం బాధాకరమన్నారు. కోట్ల రూపాయల విలువైన ప్రభుత్వ భూములను కాపాడటానికి అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని బీఆర్ఎస్ నేతలు డిమాండ్ చేశారు.

# అంబేద్కర్ యువజన సంఘం మండల కమిటీ ఎంపిక..

**:శంకరపట్నం/ ఏప్రిల్10:**తెలంగాణ అంబేద్కర్ యువజన సంఘం శంకరపట్నం మండల శాఖలో ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీకి సంబంధించి స్థానిక ప్రైవేట్ హోటల్‌లో శుక్రవారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా ప్రధాన కార్యదర్శి బొజ్జ రవి,జిల్లా కార్యదర్శి దేవునూరి కిష్టయ్య ముఖ్య అతిథులుగా హాజరై నియామక ప్రక్రియను పర్యవేక్షించారు. శంకరపట్నం మండల అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు అరేపెల్లి ఓదెలు, మండల ప్రధాన కార్యదర్శిగా దామెర అశోక్ కుమార్, మండల కార్యదర్శిగా మేరుగు సురేష్,మండల సంయుక్త కార్యదర్శిగా కొయ్యడ రాకేష్, మండల కోశాధికారిగా దాసారపు కళ్యాణ్,మండల ప్రచార కార్యదర్శిగా కనకం కుమార్, నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ ముఖ్య నాయకుడు కొయ్యడ సమ్మయ్యతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.



# ప్రమాదాలకు కేరాఫ్...

### వెలుతుర్లపల్లి క్రాస్ జంక్షన్



**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10 (పీపుల్స్ న్యూస్):**పాలంపేట పరకాల రహదారి పై ఉన్న వెలుతుర్లపల్లి క్రాస్ జంక్షన్ ప్రమాదాల కేరాఫ్ అడ్రస్ గా మారింది శుక్రవారం తెల్లవారుజామున కూలీలతో వెళుతున్న ఆటోను టిప్పర్ ఢీకొన్న ఘటనలో పలువురు తీవ్రంగా గాయపడ్డారు మూడు నెలల కాలంలోనే ఇక్కడ జరిగిన వేరువేరు ప్రమాదాల్లో ఇద్దరు యువకులు ప్రాణాలు కోల్పోవడం గమనార్హం వరస ప్రమాదాలు జరుగుతున్న అధికారులు కనీసం రక్షణ చర్యలు చేపట్టకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

# అడవికి నష్టం చేస్తే ఊరుకునేది లేదు

### ములుగు ఎఫ్ ఆర్ ఓ






**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10 (పీపుల్స్ న్యూస్):**అటవీ సంపదకు నష్టం కలిగిస్తే ఊరుకునేది లేదని ములుగు ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ శంకర్ అన్నారు చాకలి రేవు గూడెం వాసులు చెట్లను నరికేశారని చెప్పారు వన్య ప్రాణులను చంపుతున్నారని తెలిపారు జంతువులకు తాగునీటి కోసం ఏర్పాటుచేసిన సోలార్ సిస్టం దొంగిలించారన్నారు ఉట్ల చాకలి రేవు బండ్లపాడు గూడెంకు నోటీసులు ఇచ్చామన్నారు గడువు లోగో కాళీ చేయకుంటే బలవంతంగా తొలగించాల్సి వస్తుందని స్పష్టం చేశారు

# నేడు ములుగు కు టీపిసిసి చీఫ్



**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10 (పీపుల్స్ న్యూస్)** :టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నేడు ములుగు జిల్లా పర్యటనకు వస్తున్నారు గట్టమ్మ తల్లిని దర్శించుకున్న తర్వాత ములుగు లోని డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ లో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల కార్యకర్తలతో సమావేశం అవుతారు పిసిసి చీఫ్ టూర్ ను విజయవంతం చేసేందుకు నేతలు సన్నహాలు చేస్తున్నారు భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ ములుగు మండల అధ్యక్షుడు చాంద్ పాషా ఆధ్వర్యంలో నాయకులు సమావేశమయ్యారు

# ఏయే డ్రైఫ్రూట్స్‌ను అసలు రోజులో ఏ సమయంలో తీసుకుంటే మేలు చేస్తాయి..?



డ్రైఫ్రూట్స్ ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని సాధారణంగా భావిస్తారు. వీటిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రోటీన్, ఫైబర్, విటమిన్లు, యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా ఉంటాయి. క్రమం తప్పకుండా వీటిని తీసుకోవడం వల్ల గుండె ఆరోగ్యం మెరుగుపడటం, కొలెస్ట్రాల్ స్థాయిలు నియంత్రణలో ఉండటం, రోజంతా శక్తి నిల్వ ఉండటం వంటి ప్రయోజనాలు లభిస్తాయి. అయితే డ్రైఫ్రూట్స్‌ను ఎప్పుడు తింటామనే విషయం కూడా వాటి ప్రయోజనాలపై ప్రభావం చూపుతుందని, డ్రైఫ్రూట్స్‌ను సరైన సమయంలో తీసుకోవడం వల్ల శరీరానికి ఎక్కువ ప్రయోజనం అందుతుందని పోషకాహార నిపుణులు తెలియజేస్తున్నారు. వివిధ రకాల డ్రై ఫ్రూట్స్ ను ఏయే సమయంలో తీసుకోవడం వల్ల ఆరోగ్యానికి మేలు కలుగుతుందో ఇప్పుడు తెలుసుకుందాం.బాదంపప్పు, జీడిపప్పు..ముందుగా బాదం గురించి చెప్పాలంటే, ఉదయం ఖాళీ కడుపుతో తినడం ఉత్తమ సమయంగా నిపుణులు సూచించారు. నానబెట్టిన బాదం తింటే మెటాబాలిజం వేగం పెరుగుతుంది. ఇవి శరీరానికి స్థిరమైన శక్తిని అందించడంతో పాటు ఏకాగ్రతను మెరుగుపరుస్తాయి. అలాగే ఎక్కువసేపు ఆకలి లేకుండా ఉంచుతాయి. వాల్‌నట్స్‌ను సాయంత్రం సమయంలో తినడం మంచిది. ఇవి పోషకాలు శరీరంలో సులభంగా శోషించేందుకు సహాయపడతాయి. ఒమెగా-3 ఫ్యాటీ యాసిడ్లు, మెలటోనిన్ కలిగి ఉండటం వల్ల మెదడు పనితీరును మెరుగుపరచడంతోపాటు నిద్ర నాణ్యతను పెంచుతాయి. జీడిపప్పును మధ్యాహ్నం స్నాక్‌గా తీసుకోవడం ఉత్తమం. ఇవి మెగ్నీషియం, మంచి కొవ్వులు కలిగి ఉండి శరీరానికి దీర్ఘకాలిక శక్తిని అందిస్తాయి. అయితే రాత్రి సమయంలో వీటిని తినడం మంచిది కాదని, అధిక కొవ్వు, ప్రోటీన్ ఉండటం వల్ల జీర్ణక్రియ నెమ్మదించవచ్చని నిపుణులు హెచ్చరిస్తున్నారు.పిస్తా..ఇక పిస్తా విషయానికి వస్తే, ఆరోగ్య లక్ష్యాలపై ఆధారపడి వీటిని తీసుకునే సమయం మారవచ్చు. సాధారణంగా పగటి సమయంలో స్నాక్‌గా తీసుకోవడం మంచిది. ఇవి ప్రోటీన్, ఫైబర్ సమృద్ధిగా ఉండి శక్తిని నిల్వ ఉంచడంలో సహాయపడతాయి.సరైన డ్రైఫ్రూట్స్‌ను సరైన సమయంలో తీసుకోవడం వల్ల శరీరానికి అనేక లాభాలు కలుగుతాయి. శక్తి స్థాయిలు మెరుగుపడటం, జీర్ణక్రియ బాగుపడటం, అవసరం లేని ఆకలి తగ్గడం, నిద్ర నాణ్యత పెరగడం, రోజంతా సమతుల్యమైన ఆహారపు అలవాట్లు ఏర్పడడం వంటి ప్రయోజనాలు అందుతాయి. ఆరోగ్యకరమైన ఆహారం అంటే ఏం తింటామన్నది మాత్రమే కాదు, ఎప్పుడు తింటామన్నది కూడా అంతే ముఖ్యమని నిపుణులు చెబుతున్నారు. చిన్న మార్పులు చేస్తే శరీరం ఇచ్చే ఫలితాల్లో పెద్ద తేడా కనిపిస్తుందని వారు సూచిస్తున్నారు.

# రాష్ట్రంలో కొరవడిన ప్రభుత్వ వ్యవస్థల సహకారం...

### -- వృద్ధులపై ఆగని అఘాయిత్యాలు సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరికు సీనియర్ సిటిజన్స్ మొర



**బాలానగర్ ఏప్రిల్ 11 ( పీపుల్స్ న్యూస్):**రాష్ట్ర వయోవృద్ధుల సంక్షేమ సంస్థల కాన్ఫెడరేషన్ సీని యర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ హనుమకొండ జిల్లా ప్రతినిధులు సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ను సచివాలయంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. రాష్ట్రంలో వయోవృద్ధుల స్థితిగతులు, వయోవృద్ధుల సంరక్షణ పోషణ సంరక్షణ చట్టం 2007 నియమావళి 2011 అమలుపై సుదీర్ఘంగా చర్చించారు. తల్లిదండ్రులను పోషించని ఉద్యోగుల వేతనం నుండి 15శాతం కోత విధించేందుకు శాసనసభలో ఇటీవల చట్టం చేసిన సందర్భంగా ముఖ్య మంత్రికి, సంక్షేమ శాఖ మంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. రాష్ట్ర, జిల్లాస్థాయిలో తల్లిదండ్రులు, వృద్ధుల పోషణ సంరక్షణ చట్టం అమలు కమిటీలు నిలిచిపోయాయని, సమావేశాలు జరగటంలేదని, ఫలితంగా వయోవృద్ధుల సమస్యలకు ప్రభుత్వపరంగా అందించవలసిన సేవలలో జాప్యం జరుగుతున్నదని వివరించారు. చట్టం, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ ఇచ్చిన ఉత్తర్వులు అమలులో ప్రతి పోలీస్ స్టేషన్లలో వృద్ధ మిత్ర స్వచ్ఛంద కమిటీల ఏర్పాటులో తీవ్రమైన జాప్యం జరగడం వల్ల పోలీస్ స్టేషన్లలో వయోవృద్ధుల నుండి వచ్చే ఫిర్యాదుల పరిష్కారంలో తీవ్రమైన జాప్యం జరుగుతున్నదని మంత్రి దృష్టికి తీసుకొచ్చారు. ఫలితంగా గ్రామీణ పట్టణ ప్రాంతాలలో వయో వృద్ధులు తీవ్రమైన ఆవేదనకు గురవుతున్నారన్నారు. కుటుంబీకులు నిరాదరణకు, ఈసడింపులకు, అఘాయిత్యాలకు పాల్పడుతుండడంతో నిరాశనిస్పృహలతో ఆత్మహత్యలు చేసుకుంటున్నారన్నారు. చట్టం అమలులో ప్రభుత్వ వ్యవస్థలు ఉదాసీనంగా వ్యవహరించుట వల్ల వయోవృద్ధులపై అత్యా చారాలు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దానిని అరికట్టడంలో స్వచ్ఛంద వయో వృద్ధుల సంక్షేమ సంస్థలు ఎంత కృషి చేసినా వ్యవస్థల సహకారం లేకపోవడంతో అఘాయిత్యాలు కొనసాగుతూనే ఉన్నాయని సీనియర్ సిటిజన్స్ తెలిపారు. జిల్లా ఆసుపత్రులలో వయోవృద్ధులకు ఔట్ పేషెంట్ వార్డులను తప్పనిసరి చేస్తూ చట్టం చేసినా వరంగల్ ఎంజీఎంలో మాత్రమే ఆ విభాగం పనిచేస్తున్నదని, మిగతా జిల్లాలలో ఈ వ్యవస్థ లేదని, ప్రభుత్వపరంగా హనుమకొండ జిల్లాలో వృద్ధాశ్రమం మంజూరై స్థల సేకరణ జరిగినా నిర్మాణం జరగలేదని మంత్రి ద ష్టికి తెచ్చారు. రాష్ట్ర, జిల్లా స్థాయిలో వయోవృద్ధుల సంక్షేమ అధికారుల, సిబ్బంది నియామకం జరగని ఫలితంగా ఆయా శాఖలలో పనులు నిలిచిపోతున్నాయని, కనుక మంత్రి ఉమ్మడి వరం గల్ జిల్లాలో స్వయంగా పర్యటించి చట్టం అమలు జరుగుతున్న తీరుపై సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయాల్సిందిగా మంత్రి అడ్లూరిని సాదరంగా ఆహ్వానించారు. జిల్లా కార్యాలయాలలో వయోవృద్ధుల గుర్తింపు కార్డులు జారీని పునరుద్ధరించాలన్నారు. సానుకూలంగా స్పందించిన మంత్రి సమస్యల పరిష్కారానికి శాఖాపరమైన చర్యలు తీసుకొనుటకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రయ్య, దయానందలు, హన్మకొండ జిల్లా అధ్యక్షుడు దామెర నర్సయ్య, కార్యదర్శి తేరాల యుగంధర్ లు పాల్గొన్నారు

# అర్హులైన ప్రతి పేద కుటుంబానికి మూడు విడతలలో ఇందిరమ్మ ఇండ్లు.

### నేలకొండపల్లి మండలంలో పర్యటించిన రాష్ట్ర మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి.





**నేలకొండపల్లి/ఖమ్మం /ఏప్రిల్ 10/(పీపుల్స్ న్యూస్ )**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం నేలకొండపల్లి మండలంలో పర్యటించి, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ తో కలిసి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసి, లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను అందజేశారు.ముందుగా నేలకొండపల్లిలో 34 లక్షలతో చేపట్టిన సింగారెడ్డిపాలెం టి.జి.ఎస్.డబ్ల్యు. ఆర్.ఎస్. బాలికల జూనియర్ కళాశాల భవన మరమ్మతు, మౌళిక వసతి పనులకు, నాచేపల్లి గ్రామం ఎస్సీకాలనీలో 23 లక్షలతో చేపట్టిన అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, నేలకొండపల్లి తహసిల్దార్ కార్యాలయంలో మండలానికి చెందిన (27) మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను, (132) మందికి మొత్తం 45 లక్షల 66 వేల విలువ గల సిఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ప్రజల దీవెనెలతో ఉన్న ప్రజా ప్రభుత్వంలో పేదల వైద్యం, ఆరోగ్యానికి పెద్దపీట వేయడమే కాకుండా పేదలకు అండగా ఉండేలా అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం, నూతన రేషన్ కార్డులు, సన్న బియ్యం పంపిణి, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ల సరఫరా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కళ్యాణ లక్ష్మి చెక్కులు, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి వంటి అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేకపోయినా పేదల సంక్షేమం కోసం ఎటువంటి రాజీ లేకుండా కృషి చేస్తున్నామని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో మొదటి విడతలో 3 వేల 500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, ఏప్రిల్ నెలాఖరు లేదా మే మొదటి వారంలో రెండో విడత ఇందిరమ్మ ఇండ్లు మంజూరు ఉంటుందని మంత్రి తెలిపారు. అర్హులైన నిరుపేదలందరికి ఇండ్లు అందిస్తామని మంత్రి అన్నారు.గత 10 సంవత్సరాలలో ఒక ఇల్లు కూడా ఇవ్వలేదని, తమ ప్రభుత్వం భారీ ఎత్తున నిధులు ఖర్చు చేస్తూ నిరుపేదలకు ఇండ్లు అందిస్తున్నట్లు తెలిపారు. విద్య, వైద్యానికి ప్రజలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం పూర్తి స్థాయిలో అండగా ఉంటుందని మంత్రి తెలిపారు ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఈ యాకోబు, పంచాయతీ రాజ్ ఎస్ఈ వెంకట్ రెడ్డి, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, ఖమ్మం ఆర్డీఓ శ్రీనివాస్, మండల తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ, సర్పంచ్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# యోగాసనాలు వేసిన మంత్రి సీతక్క

**ములుగు జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 10 ( పీపుల్స్ న్యూస్):**
ములుగు గిరిజన భవన్ లో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక హెల్త్ వీక్ లో భాగంగా ప్రపంచ హోమియోపతి దినోత్సవ యోగ కార్యక్రమం ఘనంగా జరిగింది మంత్రి సీతక్క కలెక్టర్ టిఎస్ దివాకర్ కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు ఆరోగ్య సంరక్షణలో యోగ ఆయుష్ విధానాల ప్రాముఖ్యతను వారు వివరించారు అనంతరం సీతక్క యోగా అభ్యాసంలో చురుగ్గా పాల్గొన్నారు





# ఒకప్పుడు పూర్వీకులు తిన్న ఆహారాలు ఇవి.. ఇప్పుడు ఎందుకు సూపర్ ఫుడ్‌గా మారాయి..?

శతాబ్దాలుగా ప్రాచీన ధాన్యాలు ప్రపంచంలోని అనేక నాగరికతలకు నిశ్శబ్దంగా పోషణ అందించాయి. మిల్లెట్లు కఠిన వాతావరణాల్లో కూడా ప్రజలను నిలబెట్టాయి. పప్పుధాన్యాలు వ్యవసాయ ఆధారిత జీవనశైలికి శక్తినిచ్చాయి. సంప్రదాయ మొలకల విధానాలు సాధారణ ధాన్యాలను పోషక విలువలతో నిండిన ఆహారంగా మార్చాయి. ఇప్పుడు ఆశ్చర్యకరంగా ఈ పాతకాలపు ఆహారాలు మళ్లీ ప్రాచుర్యం పొందుతున్నాయి. నోస్టాల్జియా కోసం కాదు, ఆధునిక పోషకాహారంలో కీలక పాత్ర పోషించే పర్ఫార్మెన్స్ ఫుడ్ గా తిరిగి వస్తున్నాయి. ఇటీవల కాలంలో తినే అలవాట్లు భారీగా మారాయి. ఇప్పుడు ప్రజలు కేవలం ఆకలి తీర్చే ఆహారం కాకుండా, శక్తి, ఏకాగ్రత, మొత్తం ఆరోగ్యాన్ని మెరుగుపరిచే స్నాక్స్‌ను కోరుకుంటున్నారు. జొన్నలు, క్వినోవా, ఎర్రబియ్యం, శనగలు, పప్పుధాన్యాలు వంటి ప్రాచీన ధాన్యాలు సహజంగా ప్రోటీన్, ఫైబర్, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లను సమృద్ధిగా అందిస్తాయి. ఇవి నెమ్మదిగా శక్తిని విడుదల చేస్తాయి కాబట్టి అకస్మాత్తుగా చక్కెర పెరగకుండా రోజంతా స్థిరమైన శక్తిని అందిస్తాయి.మొలకలుగా మారితే మరిన్ని పోషకాలు..రిఫైన్డ్ గ్రెయిన్స్‌తో తయారైన స్నాక్స్ ఎక్కువగా ఖాళీ క్యాలరీలను మాత్రమే అందిస్తే, ప్రాచీన ధాన్యాలు పోషక సాంద్రతను అందిస్తాయి. ఇవి పర్యావరణానికి కూడా మేలు చేసే పంటలు. తక్కువ వనరులతో పెరిగే వీటి వల్ల ప్రకృతికి కూడా నష్టం తక్కువ. అయితే ఈ ధాన్యాల అసలు శక్తి మొలకలు వేయించినప్పుడు బయటపడుతుంది. మొలకలు వేయించడం అనేది మనిషి ఉపయోగించిన పురాతన ఆహార తయారీ విధానాల్లో ఒకటి. ధాన్యాలు మొలకెత్తే సమయంలో ఎంజైములు చురుకుగా మారి సంక్లిష్ట కార్బోహైడ్రేట్లు, ప్రోటీన్లను సులభంగా జీర్ణమయ్యే రూపంలోకి మార్చుతాయి. ఈ ప్రక్రియ పోషకాల శోషణను మెరుగుపరుస్తుంది, జీర్ణక్రియను సులభం చేస్తుంది. అలాగే ముందుగా నిశ్చేష్టంగా ఉన్న విటమిన్లు, యాంటీఆక్సిడెంట్లు చురుకుగా మారతాయి.శక్తి అధికంగా అవసరం..సరళంగా చెప్పాలంటే, మొలకల ద్వారా ధాన్యం ఒక సాధారణ పదార్థం నుంచి పోషక శక్తి కేంద్రంగా మారుతుంది. అందుకే భారతీయ వంటల్లో మొలకలు వేసిన పప్పులు, మధ్యప్రాచ్య దేశాల్లో ఫెర్మెంటెడ్ ధాన్యాలు వంటి సంప్రదాయ ఆహారాల్లో ఇవి ముఖ్యంగా కనిపిస్తాయి. ఇప్పటి వేగవంతమైన జీవనశైలిలో ప్రజలకు ఎక్కువ శక్తి అవసరం అవుతోంది. పని ఒత్తిడి, వ్యాయామం, ప్రయాణం వంటి అంశాలు శరీరాన్ని అలసటకు గురిచేస్తాయి. ఈ నేపథ్యంలో కొత్త తరహా పర్ఫార్మెన్స్ స్నాక్స్ మార్కెట్లోకి వస్తున్నాయి. మొలకలు వేసిన ధాన్యాలను ఆధునిక ఫుడ్ సైన్స్‌తో కలిపి తయారు చేస్తున్న ఈ స్నాక్స్ ప్రోటీన్, ఫైబర్‌ను అందిస్తూ ఎక్కువగా ఫ్రై చేయకుండా బేక్ చేసి ఆరోగ్యాన్ని కాపాడుతున్నాయి.స్మార్ట్ స్నాక్స్ అందుబాటులోకి.. మునుపటి కాలంలో ఆరోగ్యకరమైన ఆహారం అంటే రుచి లేకపోవడం అనే అభిప్రాయం ఉండేది. కానీ ఇప్పుడు ఆ పరిస్థితి మారుతోంది.



ప్రాచీన ధాన్యాలతో కొత్త రుచులు, టెక్స్చర్లు కలిపి తయారు చేస్తున్న స్నాక్స్ ఆరోగ్యాన్ని కాపాడటమే కాకుండా రుచిలో కూడా మెప్పిస్తున్నాయి. క్రంచీ స్టిక్స్, పఫ్స్, గ్రెయిన్ బైట్స్ వంటి కొత్త రూపాల్లో ఇవి అందుబాటులోకి వస్తున్నాయి. ఇది కేవలం ఒక ఫుడ్ ట్రెండ్ మాత్రమే కాదు, జీవనశైలిలో మార్పు కూడా. ఇప్పుడు ప్రజలు స్మార్ట్ స్నాకింగ్ వైపు అడుగులు వేస్తున్నారు. అంటే రుచి, సౌలభ్యం, పోషక విలువలు ఉండే ఆహారాన్ని ఎంచుకుంటున్నారు. ఈ నేపథ్యంలో ప్రాచీన ధాన్యాలు, మొలకల పదార్థాలు సంప్రదాయం, ఆధునికతను కలిపే వంతెనగా నిలుస్తున్నాయి. భవిష్యత్తు ఆహారం గతంలో ఉన్న జ్ఞానంలోనే వేర్లు కలిగి ఉందని చెప్పవచ్చు. మొలకలు వేయడం, సంపూర్ణ ధాన్యాలు, వృక్షాధారిత ప్రోటీన్లు వంటివి కొత్త ట్రెండ్స్ కాదు, మన పూర్వీకులు అనుసరించిన మార్గాలు. ఇప్పుడు వాటిని ఆధునిక రూపంలో తీసుకువస్తూ, ఆరోగ్యకరమైన ఆహారానికి కొత్త నిర్వచనాన్ని అందిస్తున్నారు.

# మార్కండేయుని చిరంజీవి చేసిన 'మృత్యు వినాశిని' తీర్థం- ఎక్కడుందో తెలుసా?

సప్త చిరంజీవుల్లో ఒకరైన మార్కండేయుడు జన్మతః అల్పాయుష్కుడు. కానీ తన పట్టుదలతో, శివభక్తితో తపస్సు ఆచరించి చిరంజీవిగా వరం పొందాడు. అలాంటి మార్కండేయుడు స్నానం ఆచరించి చిరంజీవిగా వర్ధిల్లిన తీర్థం ఎక్కడుందో తెలుసా? ఈ కథనంలో మార్కండేయుని చిరజీవిని చేసిన మృత్యువినాశిని తీర్థం వెలసి ఉన్న క్షేత్రం గురించిన విశేషాలు తెలుసుకుందాం.



### ఎవరీ మార్కండేయుడు?

మృత్యువును జయించిన చిరంజీవిగా మార్కండేయ మహర్షి ప్రసిద్ధి చెందిన పురాణం పురుషుడు. మార్కండేయుడు మృకండు మహర్షి, మరుద్వతిల కుమారుడు. మార్కండేయుడు మహా శివ భక్తుడు. అనునిత్యం పరమశివుడిని పూజించేవాడు. ఆ స్వామి సేవలో, ఆ స్వామి నామ స్మరణలో మునిగి తేలేవాడు. అలాంటి మార్కండేయుడు అల్పా యుష్కుడుగా జన్మించాడు. తనకు కేవలం 16 ఏళ్ల ఆయుష్షు మాత్రమే ఉందన్న విషయం తల్లి ద్వారా గ్రహించిన మార్కండేయుడు శివుని గురించి తపస్సు చేసుకోవడానికి ఇల్లు విడిచి వెళ్లిపోతాడు.

### మార్కండేయునిపై యమపాశం

నారదుని ఆశీర్వాదంతో శివుని గురించి ఘోరమైన తపస్సు చేయడం ప్రారంభించాడు. శివపూజలో ఏళ్లు గడిచి పోయి మార్కండేయుని ఆయుర్దాయం తీరే రోజు వచ్చింది. యమధర్మరాజు మార్కండేయుని ప్రాణాలు తీసుకెళ్లడానికి పాశాలతో వచ్చాడు. యముని పాశాలకు భీతి చెందిన మార్కండేయుడు తాను పూజిస్తున్న శివలింగాన్ని గట్టిగా ఆలింగనం చేసుకున్నాడు. యముడు విసిరిన పాశం బాల మార్కండేయునితో పాటు, అతడు ఆలింగనం చేసుకున్న శివుని కూడా చుట్టుకుంటుంది.

### పరమశివుని ఆగ్రహం

ఓ వైపు తన భక్తుని హింసిస్తున్నాడన్న ఆగ్రహంతో పాటు యముడు తన మీదకే పాశం విసిరాడన్న కోపంతో పరమేశ్వరుడు యమధర్మరాజు పైకి తన త్రిశూలాన్ని విసిరాడు. శివుని త్రిశూలం యమధర్మరాజును ముల్లోకాలు తరమ సాగింది. చివరకు దేవతల ప్రార్ధనతో శాంతించిన శివుడు యముని క్షమించి విడిచి పెడతాడు. తన భక్తుల జోలికి రావద్దని యముని కఠినంగా ఆదేశించాడు. బాల మార్కండేయుని ప్రేమగా దగ్గరకు తీసుకుని 'ఇకనుంచి నీవు చిరంజీవిగా వర్ధిల్లుత ‌ావని' ఆశీర్వదిస్తాడు ఆ భోళాశంకరుడు.

### మృత్యు వినాశిని తీర్థం

మార్కండేయుడు మృత్యువు నుంచి బయట పడి చిరంజీవిగా మారడానికి మృత్యు వినాశిని అనే తీర్థంలో స్నానమాచరించడం కూడా ఒక కారణమని 'తిరుప్పేర్ నగర్' స్థలపురాణం చెబుతోంది.

### 'తిరుప్పేర్ నగర్ ఎక్కడుంది?

108 దివ్య తిరుపతులలో ఒకటైన 'తిరుప్పేర్ నగర్' క్షేత్రాన్ని 'బృహత్పురి' అని కూడా పిలుస్తారు. తమిళనాడు రాష్ట్రంలోని తిరుచిరాపల్లి నుంచి 20 కిలోమీటర్ల దూరంలో ఈ ఆలయం వెలసి ఉంది. శ్రీ మహావిష్ణువు ఇక్కడ 'అప్పకుడత్తాన్' పేరుతోను, అమ్మవారు కమలవల్లీ తాయారు పేరుతో పూజాభిషేకాలు అందుకుంటున్నారు.

### శ్రీ వైష్ణవ దివ్య క్షేత్రం

నాలాయిర దివ్య ప్రబంధంలో 12 మంది ఆళ్వార్ సంతులు స్తుతించిన విష్ణు దేవాలయాలలో ఇది ఒకటి. ఈ దేవాలయం కావేరి నది తీరాన ఉంది. ఇది కావేరి నది తీరంలో ఉన్న ఐదు పంచరంగ క్షేత్రాలలో ఒకటిగా పరిగణించబడుతుంది. తిరుప్పేర్ నగర్ భారతదేశంలోని ప్రసిద్ధ శ్రీ వైష్ణవ దివ్యక్షేత్రంగా విరాజిల్లుతోంది.

### 'అప్పకుడత్తాన్ పేరు ఇలా వచ్చింది

ఇక్కడ వెలసిన పెరుమాళ్ కు 'అప్పాలు' అంటే చాలా ఇష్టమట! అందువల్లనే ఆయనకి ఆ పేరు వచ్చిందని అంటారు. ఇక్కడి మృత్యు వినాశిని తీర్థంలోనే మార్కండేయుడు స్నానమాచరించి దీర్ఘాయువును పొందాడని చెబుతారు. ఇక్కడ స్వామి వారు పరాశర మహర్షికి ప్రత్యక్ష దర్శనం ఇచ్చాడని ఆలయ స్థల పురాణం ద్వారా తెలుస్తోంది.

### దీర్ఘాయుష్షు కలిగించే మృత్యు వినాశిని తీర్థం

మార్కండేయుడు స్నానమాచరించి చిరంజీవిగా మారిన ఈ తీర్థంలో స్నానమాచరిస్తే అపమృత్యు దోషాలు, అకాల మృత్యు దోషాలు తొలగి దీర్ఘాయుష్షు కలుగుతుందని విశ్వాసం.

# రైల్వే ప్రయాణికులకు గుడ్ న్యూస్ వందే భారత్ స్లీపర్ రైలు ట్రయల్ రన్ సక్సెస్.

ఇప్పటికే దేశ వ్యాప్తంగా వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైళ్లు పట్టాలపై విజయవంతంగా, వేగంగా పరుగులు పెడుతున్నాయి. ఈ నేపథ్యంలోనే ఆధునీకరించబడిన వందే భారత్ స్లీపర్ ట్రైన్స్ కూడా సిద్ధమవుతున్నాయి. త్వరలో అనేక స్లీపర్ ట్రైన్స్ ఒకేసారి పట్టాలపై పరుగులు పెట్టనున్నాయి. దేశంలో సుమారు 200 వందే భారత్ స్లీపర్ రైళ్లను భారతీయ రైల్వే యోచిస్తోంది. ఇందులో ఎక్కువ వందే భారత్ రైళ్లు మధ్యప్రదేశ్‌లోని ప్రధాన మార్గాల్లో నడవనున్నాయి. ప్రస్తుతం 10 వందే భారత్ స్లీపర్ రైళ్ల ఉత్పత్తి పనులు జరుగుతున్నాయి. ఇదిలా ఉండగా.. మధ్యప్రదేశ్‌లో వందే భారత్ స్లీపర్ ట్రైన్ ఫీల్డ్ ట్రయల్ రన్ నిర్వహించారు. దీన్ని యుపి నుంచి ఎంపి వరకు రెండు రోజుల పాటు నడిపారు. దీన్ని మధ్యప్రదేశ్‌లోని కజురహో నుంచి ఉత్తరప్రదేశ్‌లోని మహోబా రైల్వేస్టేషన్ వరకు నడిపారు.ఝాన్సీ రైల్వే బోర్డ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ మనోజ్‌కుమార్ సింగ్ తెలిపిన వివరాల మేరకు.. ఈ వందే భారత్ స్లీపర్ ట్రైన్ శుక్రవారం మహోబాకు చేరుకుంది. మొదటి ఫీల్డ్ ట్రయల్ రన్‌లో భాగంగా రైలు వేగం నుంచి మెకానికల్, టెక్నికల్ అంశాలన్నింటినీ పూర్తిగా పరిశీలించారు. అంతేకాదు ఈ ట్రైన్లో "కవచ్ రక్షణ వ్యవస్థ" కూడా పరీక్షించబడింది. ఈ స్లీపర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో ూ=ణూతో పాటు, రైల్వే, టెక్నికల్ టీమ్, ×జఖీ చెన్నై టీమ్ కూడా రైలులో ఉన్నారుఝాన్సీ రైల్వే బోర్డ్ పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ మనోజ్‌కుమార్ సింగ్ తెలిపిన వివరాల మేరకు.. ఈ వందే భారత్ స్లీపర్ ట్రైన్ శుక్రవారం మహోబాకు చేరుకుంది. మొదటి ఫీల్డ్ ట్రయల్ రన్‌లో భాగంగా రైలు వేగం నుంచి మెకానికల్, టెక్నికల్ అంశాలన్నింటినీ "కవచ్ రక్షణ వ్యవస్థ" కూడా పరీక్షించబడింది. ఈ స్లీపర్ వందే భారత్ ఎక్స్‌ప్రెస్ రైలులో ూ=ణూతో పాటు, రైల్వే, టెక్నికల్ టీమ్, ×జఖీ చెన్నై టీమ్ కూడా రైలులో ఉన్నారుఇప్పటివరకు అందిన సమాచారం మేరకు, వందే భారత్ స్లీపర్ ట్రైన్లో మొత్తం 16 కోచ్‌లు ఉంటాయి. వీటిలో 10 బోగీలు థర్డ్ ఏసీ, సెకండ్ ఏసీ 4 కోచ్‌లు, ఫస్ట్ ఏసీకి ఒక కోచ్ కేటాయించనున ‌్నారు. వీటితో పాటు 2 సీటింగ్ కమ్ లగేజ్ కోచెస్ కూడా ఉంటాయి. ఈ వందే భారత్ స్లీపర్ రైలు తొలి దశలో గంటలకు 130 కిలోమీటర్ల వేగంతో పట్టాలపై పరుగులు పెట్టనుంది. అనంతరం క్రమం ఈ రైలు వేగాన్ని పెంచేలా ప్లాన్ చేస్తున్నట్లు నివేదికల ద్వారా తెలుస్తోంది. ఈ రైలు గరిష్ట వేగం 160 నుంచి 220 కిలోమీటర్ల వరకు ఉంటుందని అధికారులు చెబుతున్నారు.వందే భారత్ స్లీపర్ రైలు పట్టాలపై పరుగులు పెట్టకముందే బుల్లెట్ రైలు గురించి ఓ అప్డేట్ వచ్చింది. ఈ ప్రాజెక్టు కూడా ఢిల్లీ-ముంబై నుంచే ప్రారంభం కానున్నట్లు సమాచారం. 'మేక్ ఇన్ ఇండియ ా'లో భాగంగా ఇప్పటికే స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణం దాదాపు పూర్తయ్యింది. గుజరాత్ రాష్ట్రంలోని వడోదర సమీపంలో ఢిల్లీ-ముంబై జాతీయ ఎక్స్ ప్రెస్ హైవేపై ఈ వంతెనను నిర్మించారు.












# అతడు కళ్లు తెరిచేసరికి లోకం మారిపోయింది! ఇంతకీ ఏం జరిగింది



ఈ రోజు ఉదయం కళ్లు తెరవగానే.. ఏదో కొత్త ప్రపంచంలోకి వెళ్లిపోయా. నా ఇల్లు మొత్తం మారిపోయింది. నేను వేరే లోకంలో ఉన్నట్లు అనిపించింది. నాలో ఏదో తెలియని ఆనందం. జువీ×ల మెసేజ్ చూసుకోడానికి నా చేతిలో ఫోన్ లేదు. అంటే, నేను ఫోన్లు లేని ప్రపంచంలో ఉన్నట్లు అర్థమైంది. ఇక నేను , అద్దెలు కట్టక్కర్లేదని చాలా సంతోషించా. జీవితం ఇంత అందంగా ఉంటుందా అనిపించింది. నిన్నటివరకు అనుభవించిన కష్టాలు కాసేపు త్రీడీలో కనిపించాయి. కానీ, వాటిని మళ్లీ చూడాలని అనుకోలేదు. త్రీడీ గ్లాస్ పక్కన పెట్టి.. వేడి వేడి టీ తాగా. పేపరు చూస్తే.. కిలో ఉల్లి ధర రూ.2 అని ఉంది. విదేశాల నుంచి వెనక్కి తెచ్చిన నల్లధనంతో ఇండియాలో పేదరికం పోయిందనే వార్త చదివి.. జై నమో అనుకున్నా.ఇంతలో బోరున వర్షం.. ముఖం మీద నీళ్లు కుమ్మరించిన అను భూతి. కళ్ల ముందు అందమైన అమ్మాయి కోప ంగా చూస్తోంది. ఆమెను చూడగానే.. అర్థవె ‌ైంది. ఆమె నా అర్ధాంగి అని, ఇప్పటివరకు తాను కలల లోకంలో ఉన్నానని. ఇల్లూ మారలేదు, ఇల్లాలు మారలేదు. పిల్లలు కూడా అలాగే ఉన్నారు. అదేంటీ.. రాత్రి కేక్ కూడా కట్ చేశానే, మా పొరిగింటి వాళ్లు భూమి దద్దరిల్లేలా పటాసులు కూడా పేల్చారే. మా ఫ్రెండ్సయితే.. కరువొచ్చినట్లు బీర్లు తాగేస్తుంటే, రేపటి నుంచి స్టాకు ఉండదేమో, ప్రపం చమంతా మారిపోతుందని అనుకున్నా. కానీ, అంతా అలాగే ఉందేంటి అనుకున్నా. ఈ విషయం మా ఆవిడకు చెప్పా. నా వెటకారానికి ఒళ్లు మండిందో ఏమో.. ఆమె చేతిలో ఉన్న చన్నీళ్లు వేడెక్కి పొగలుగక్కాయి.

మొత్తానికి నిద్రలేచా.. తెల్లవారుజామున కలలు నిజమవుతాయనే సంతోషం నా ముఖంలో అలాగే ఉంది. ఇంతలో నా ఫోన్ రింగైంది. నేను హాయ్ చెప్పేలోపే పెద్ద గొంతు బిగ్గరగా వినిపించింది. ' హ్యాపీ న్యూ ఇయర్ ' అని అవతలి వ్యక్తి నుంచి అరుపు. చెవిలో తుప్పు వదిలింది. ఇయర్ ఇప్పుడే కదా ఏమిటా అని రోజు నుంచి నేటి వరకు నా మదిలో ఇదే సందేహం. దేవుడి దయవల్ల నెలలను నెంబర్లలో చెప్పలేదు. 12 వరకు వచ్చి మళ్లీ రిపీట్ అవుతాయి. లేకపోతే.. 'హ్యాపీ న్యూ మంత్' అంటూ ప్రతి నెల 31న జనాలు పీపాల్లా తాగి పడిపోయేవారు అనుకున్నా. లిఫ్టులో దెయ్యం? నిఘా కెమేరాలో యువతి ఆఖరి క్షణాలు, మరణానికి ముందు వింత చేష్టలుకానీ, ఇప్పటికీ కొత్త సంవత్సరం రాగానే ఏదో అద్భుతం జరుగుతుందనే ఆశ అలాగే ఉంది. అంతా ఇంతగా సెలబ్రేట్ చేసుకుంటున్నారంటే.. ఏదో విషయం ఉండే ఉంటాదనిపించింది. కానీ, ప్రతిసారి నాకు తెలిసేది ఒక్కటే.. కొత్త ఏడాది అంటే, మారేది తేదీ మాత్రమే.. జీవితం కాదు అని. ఇలా ఏవేవో.. రకరకాల ఆలోచనలు మైండ్ బ్లాక్ చేస్తుంటే. నా మొబైల్ 'టింగ్' అంది. బ్యాంకు నుంచి మెసేజ్. "నూతన సంవత్సర శు భాకాంక్షలు.. ఈ నెల 7వ తేదీన సైకిల్ లోనుకు ఈఎంఐ కట్టాలి. తగిన నగదును మీ అకౌంట్లో ఉంచండి" అంటూ.ఈ కుర్చీ చంపేస్తుంది.. 200 ఏళ్లలో ఎన్నో మరణాలు, 'డెత్ ఛైర్' వెనుక థ్రిల్లింగ్ హిస్టరీ!ఆ తర్వాత మొబైల్ డాటా ఆన్ చేసి వాట్సాప్ తెరిచా.. సునామీలా శుభాకాంక్షల వెల్లువ. ప్రతి ఒక్కరు, నేను.. నా కుటుంబం బాగుండాలని కోరుతూ శుభాకాంక్షలు చెప్పారు. అప్పుడు అనిపించింది. కొత్త ఏడాది జీవితాలను మార్చకపోవచ్చు. కానీ, నీ మంచిని కోరుకొనేవారు.. ఆ ఏడాది మొత్తం శుభం జరగాలని ఆకాంక్షిస్తూ ఇచ్చే సందేశం ఆత్మవిశ్వాసం పెంచుతుందని, కొత్త ఆశలు చిగురింపజేస్తుందని. సంతోషాన్ని పంచుకోడానికి ఏదైనా ఒక రోజు ఉంటే బాగుంటుందనే ఉద్దేశంతో.. ఈ న్యూ ఇయర్ కనిపెట్టి ఉండవచ్చు అనిపించింది. ఈ విషయం తెలుసుకోడానికి నాకు ఇంత టైమ్ పట్టింది. అందరికీ కాస్త ఆలస్యంగా నూతన సంవత్సర శుభాకాంక్షలు."

# లిఫ్టులో దెయ్యం నిఘా కెమేరాలో యువతి ఆఖరి క్షణాలు, మరణానికి ముందు వింత చేష్టలు



యువతి హోటల్‌లో రూమ్ తీసుకుని ఉంటోంది. అకస్మాత్తుగా ఆమె కనిపించకుండా పోయింది. వారం రోజులవుతున్నా ఆమె ఆచూకీ తెలియలేదు. ఆమె తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు ఆ హోటల్‌లో సోదాలు చేసిన పోలీసులకు ఆమె ఆచూకీ లభించలేదు. దీంతో ఆమె ఆ హోటల్‌కు వచ్చిన రోజు సీసీటీవీ కెమేరాల్లో రికార్డైన వీడియోలను పరిశీలి చారు. ఆమె కనిపించకుండా పోయిన రోజు చివరిగా లిఫ్టులో కనిపించింది. ఆమె ఎవరినో చూసి లిఫ్టులోకి వచ్చి దాక్కుంది. లిఫ్టులోని అన్ని ఫ్లోర్ బటన్లు నొక్కింది. మధ్య మధ్యలో భయంగా బయటకు చూసింది. తన ఎదుట ఎవరో ఉన్నట్లుగా ప్రవర్తించింది. చివరికి అదే హోటల్ వాటర్ ట్యాంకులో శవమై తేలింది. ఇంతకీ ఆమెను ఎవరు చంపారు? ఆమె దేన్ని చూసి భయపడింది. అసలు ఏం జరిగింది?అది 2013. కెనడా కాలేజ్‌లో చదువుతున్న 21 ఏళ్ల ఎలిసా లామ్ అనే విద్యార్థిని జనవరి 31న లాస్ ఏంజిల్స్‌లోని సెసిల్ హోటల్ (జవఎఱశ్రీ ఎశీవశ్రీ)లో రూమ్ తీసుకుంది. ఆ తర్వాత ఏమైందో ఏమో ఆమె అకస్మాత్తుగా మాయమైంది. హోటల్‌లో లిఫ్టులోని ఓ సీసీటీవీ కెమేరాను పరిశీలించిన పోలీసులకు ఆమె ఆఖరి క్షణాల్లో వింతగా ప్రవర్తించడం చూశారు. ఆమె ఎవరినో చూసి భయపడతున్నట్లుగా కనిపించింది. లిఫ్టులో అన్ని బటన్లు నొక్కడం.. బయటకు తొంగి చూడటం, లిఫ్ట నుంచి బయటకు లోపలికి రావడం వంటి పనులు చేసింది. చిత్రంగా ఆ లిఫ్ట కూడా వెంటనే మూసుకోకుండా తెరుచుకునే ఉన్నాయి. చివరికి ఆమె బయటకు వచ్చి ఎవరితోనో మాట్లాడుతున్న సమయంలో లిఫ్ట తలుపులు మూసుకున్నాయి. ఆ తరువాత ఏం జరిగిం దనేది ఎవరికీ తెలియదు. ఎలిసా లిఫ్టులోకి వెళ్లిన దృశ్యాలను ఈ కింది వీడియోలో చూడండి.ఎలిసా మిస్సయిన కొద్ది రోజుల తర్వాత హోటల్‌లో నీళ్లు కుళ్లు కంపు కొట్టడం మొదలైంది. నీటి ప్రెజర్ కూడా తగ్గింది. కస్టమర్లు కూడా దీనిపై హోటల్ సిబ్బందికి ఫిర్యాదు చేశారు. దీంతో మెయింటెనెన్స్ వర్కర్ శాంటియగో లోపెజ్ హోటల్‌పై ఉన్న నాలుగు వాటర్ ట్యాంకులను పరిశీలించాడు. అందులో ఓ ట్యాంకు మూత తెరిచి ఉండటంతో లోపల ఏముందా అని పరిశీలించాడు. అంతే.. అతడి గుండె ఆగినంత పనైంది. ఆ ట్యాంకులో ఉబ్బిపోయి భయానక స్థితిలో ఉన్న ఎలిసా నిర్జీవంగా తేలుతూ కనిపించింది. ఈ విషయం తెలియగానే హోటల్ సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేశారు.ఆమె శవం వాటర్ ట్యాంకులో చూసిన పోలీసులు ఆశ్చర్యపోయారు. వాటిపైకి ఎక్కాలంటే ఒకరి వల్ల కాదని, మరొకరి సాయం ఉండాలని డిటెక్టీవ్‌లు తెలిపారు. ఒక వేళ ఆమె ఆత్మహత్యే చేసుకోవాలంటే.. ఆ భవనం మీద నుంచి దూకి కూడా చనిపోవచ్చు. కానీ, నీటి ట్యాంకులోకే ఎందుకెళ్లిందనేది చిక్కు ప్రశ్నగా మారింది. అయితే, లిఫ్ట వీడియోలను దృష్టిలో పెట్టుకుని ఆలోచిస్తే.. ఆమెను వెంటాడుతున్న వ్యక్తికి భయపడి ఆమె నీటి ట్యాంకులోకి వెళ్లి ఉండవచ్చని భావించారు. కానీ, అలాంటి వ్యక్తులెవరూ సీసీటీవీ కెమేరాకు చిక్కలేదు. కానీ, ఆమె దేన్నో చూసి భయపడటం ఒక్కటే స్పష్టంగా తెలుస్తోంది. దీంతో కొందరు ఆమెను ఆత్మ వెంటాడి ఉండవచ్చని అంటున్నారు.ఎలిసాను ఆఖరిసారి చూసిన వ్యక్తి కాటీ ఆర్వాన్, ఆయన ఆ హోటల్ పక్కన ఉన్న బుక్ స్టోర్ యజమాని. ఆమె తన బుక్ స్టోర్‌కు రావడం చూశానని, తన ఇంట్లోవారి కోసం కొన్ని పుస్తకాలు, మ్యూజిక్ సీడీలను కొనుగోలు చేసిందని పోలీసులకు తెలిపాడు. ఈ నేపథ్యంలో ఆమె ఆత్మహత్య చేసుకోడానికి అవకాశాలైతే లేవని నిర్ణయానికి వచ్చారు. కానీ, ఆమె డిప్రెషన్ కోసం మందులు వాడుతోందని, వాటి వల్ల మతిస్థిమితం కోల్పోయి ఇలా చేసి ఉంటుందా అనే కోణంలోనూ ఆలోచించారు.ఎలిసా బైపోలార్ డిజార్డర్‌తో బాధపడుతోందని, దాని నుంచి బయటపడేందుకు ఆమె కొన్ని మందులు తీసుకొనేందని పోస్టుమార్టం రిపోర్టులో పేర్కొన్నారు. చనిపోయిన రోజు ఆమె ఎలాంటి మద్యం, డ్రగ్స్ తీసుకోలేదని స్పష్టం చేశారు. దీన్ని మరింత లోతుగా అన్వేషించిన నిపుణ ‌ులు.. ఆమె తన మానసిక స్థితిని కంట్రోల్‌లో ఉంచే మందును చనిపోయే రోజు తీసుకుని ఉండకపోవచ్చని, దానివల్లే ఆమె ఎవరో తనని వెంటాడుతున్నట్లు భావించి లిఫ్టులో దాక్కోడానికి ప్రయత్నించి ఉంటుందని పేర్కొన్నారు. అదేవిధంగా ఆమె హోటల్ నీటి ట్యాంకుల మీదకు ఎక్కి నీటిలోకి దూకి ఉండవచ్చని, పైకి రాలేక అందులోనే మునిగి చనిపోయి ఉండవచ్చని తెలిపారు. దీంతో లాస్ ఏంజెల్స్ కోర్టు ఇది కనీవినీ ఎరుగని కేసు అని పేర్కొంది.



# ధోనినే నా రోల్ మోడల్'..

**● ముకుల్ చౌదరి కీలక వ్యాఖ్యలు**

ఐపీఎల్ అంటేనే అనామక ఆటగాళ్లను రాత్రికి రాత్రే స్టార్లుగా మార్చే వేదిక. 2026 సీజన్‌లో అటువంటి ఒక అద్భుత సంచలనం నమోదైంది. కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్‌లో కేకేఆర్ బౌలర్లను ఉతికి ఆరేసిన ముకుల్ చౌదరి ఇప్పుడు క్రికెట్ ప్రపంచంలో హాట్ టాపిక్ అయ్యాడు. కేవలం 27 బంతుల్లోనే మెరుపు హాఫ్ సెంచరీతో లక్నో సూపర్ జెయింట్స్ కి అద్భుత విజయాన్ని అందించిన ఈ కుర్రాడి వెనుక ఒక స్ఫూర్తిదాయకమైన కథ ఉంది. ముకుల్ చౌదరి రాజస్థాన్‌లోని ఒక సాధారణ సైనిక కుటుంబం నుండి వచ్చాడు. అతని తండ్రి భారత సైన్యంలో జవాన్‌గా దేశ సేవ చేశారు. "పోరాటం నా రక్తంలోనే ఉంది" అని ముకుల్ గర్వంగా చెబుతుంటాడు. చిన్నప్పటి నుండి క్రమశిక్షణతో కూడిన వాతావరణంలో పెరిగిన ముకుల్, తన తండ్రి నుండి మొండి పట్టుదలను నేర్చుకున్నాడు. మైదానంలో ఎంతటి క్లిష్ట పరిస్థితులు ఎదురైనా లొంగిపోకుండా పోరాడే గుణం అతనికి తన తండ్రి వల్లే వచ్చిందని మ్యాచ్ అనంతరం ముకుల్ భావోద్వేగంతో వెల్లడించాడు. ఈడెన్ గార్డెన్స్‌లో జరిగిన మ్యాచ్‌లో లక్నో జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు ముకుల్ క్రీజులోకి వచ్చాడు. సునీల్ నరైన్, మిచెల్ స్టార్క్ వంటి ప్రపంచ స్థాయి బౌలర్లను ఎదుర్కోవడం ఏమాత్రం సులభం కాదు. కానీ ముకుల్ ఏమాత్రం బెదరకుండా తన బ్యాట్‌కు పనిచెప్పాడు. మైదానం నలుమూలలా సిక్సర్ల వర్షం కురిపించాడు. ముఖ్యంగా డెత్ ఓవర్లలో అతను ఆడిన తీరు చూస్తుంటే ఒక అనుభవం ఉన్న ఫినిషర్ ఆడుతున్నట్లుగా అనిపించింది. ముకుల్ చౌదరి ఎంఎస్ ధోనీకి వీరాభిమాని. "నేను చిన్నప్పటి నుండి ధోనీ భాయ్‌ని చూస్తూ పెరిగాను. మ్యాచ్‌ను చివరి వరకు తీసుకెళ్లి ఎలా ముగించాలో ఆయనను చూసే నేర్చుకున్నాను. నా బ్యాటింగ్ స్టైల్‌లో కూడా ఆయన ప్రభావం ఉంటుంది" అని ముకుల్ పేర్కొన్నాడు. లక్నో జట్టు డైరెక్టర్ టామ్ మూడీ కూడా ముకుల్ బ్యాటింగ్‌ను మెచ్చుకుంటూ.. అతను జట్టుకు దొరికిన అసలైన ఆణిముత్యం అని కొనియాడారు. ముకుల్ ప్రయాణం అంత సులభంగా సాగలేదు. రాజస్థాన్ దేశవాళీ క్రికెట్‌లో నిలదొక్కుకోవడానికి అతను ఎన్నో ఇబ్బందులు పడ్డాడు. కనీసం బ్యాట్ కొనుక్కోవడానికి కూడా ఇబ్బంది పడిన రోజులు ఉన్నాయని అతను గుర్తు చేసుకున్నాడు. అయితే తన ప్రతిభను గుర్తించిన లక్నో స్కౌట్స్, అతనికి ట్రయల్స్‌లో అవకాశం ఇచ్చారు. అక్కడ తన పవర్‌ఫుల్ హిట్టింగ్‌తో మెప్పించిన ముకుల్, ఇప్పుడు ఐపీఎల్ వేదికపై తన సత్తా చాటుతున్నాడు. ఒక్క ఇన్నింగ్స్‌తో ముకుల్ చౌదరి పేరు ఇప్పుడు సోషల్ మీడియాలో మారుమోగిపోతోంది. రిషభ్ పంత్ నేతృత్వంలోని లక్నో జట్టుకు ఇతను ఒక ప్రధాన అస్త్రంగా మారాడు. తన తండ్రి సరిహద్దులో దేశాన్ని రక్షిస్తే, తాను మైదానంలో పరుగుల వర్షం కురిపించి తండ్రి పేరు నిలబెడుతున్నానని ముకుల్ చెప్పిన మాటలు అభిమానుల హృదయాలను గెలుచుకుంటున్నాయి. మరిన్ని మ్యాచుల్లో ముకుల్ ఇలాగే రాణించి భారత జట్టులోకి రావాలని ఆశిద్దాం.

# ఈజీగా కోల్‌కతా ప్లేఆఫ్స్ చేరే ఛాన్స్..



ప్రస్తుత ఐపీఎల్ సీజన్‌లో రెండు బలమైన జట్లు అయిన కేకేఆర్, చెన్నై సూపర్ కింగ్స్ వరుస ఓటములతో సతమతమవుతున్నాయి. కోల్‌కతా ఆడిన నాలుగు మ్యాచ్‌ల్లో మూడింటిలో ఓడిపోగా, ఒక మ్యాచ్ వర్షం కారణంగా రద్దు కావడంతో కేవలం ఒక పాయింట్‌తో తొమ్మిదో స్థానంలో ఉంది. జట్టు ప్రదర్శన అభిమానులను నిరాశపరుస్తున్నప్పటికీ, రాబోయే మ్యాచ్‌ల్లో పుంజుకుంటే అద్భుతాలు చేసే అవకాశం ఉంది. ఇటీవల లక్నో సూపర్ జెయింట్స్ జట్టుతో జరిగిన పోరులో కోల్‌కతా విజయం అంచు వరకు వెళ్లి బోల్తా పడింది. గెలిచే స్థితిలో ఉన్న మ్యాచ్‌ను ముకుల్ చౌదరి అద్భుత ప్రదర్శనతో కేకేఆర్ చేతుల నుంచి లాగేసుకున్నాడు. ఈ మూడు వికెట్ల తేడాతో వచ్చిన ఓటమి ఆ జట్టు ప్లేఆఫ్ అవకాశాలను మరింత సంక్లిష్టంగా మార్చింది. ప్రస్తుతం కోల్ కతా జట్టు ఖాతాలో 10 మ్యాచ్‌లు మాత్రమే మిగిలి ఉన్నాయి. ఈ టోర్నీలో మొత్తం 10 జట్లు పాల్గొంటున్నాయి. ఒక్కో జట్టు 14 మ్యాచ్‌లు ఆడాలి. కోల్ కతా ప్లేఆఫ్స్ బెర్తు దక్కించుకోవాలంటే మిగిలిన 10 మ్యాచ్‌ల్లో కనీసం 8 మ్యాచ్‌లలో ఖచ్చితంగా గెలవాల్సి ఉంటుంది.



# తమ్ముడికి హ్యాండిచ్చిన సారా టెండూల్కర్..



భారత క్రికెట్ దిగ్గజం సచిన్ టెండూల్కర్ తనయ సారా టెండూల్కర్ లక్నోలో సందడి చేసింది. ఐపీఎల్ 2026 సీజన్‌లో భాగంగా గుజరాత్ టైటాన్స్, లక్నో సూపర్ జెయింట్స్ మధ్య ఆదివారం జరిగే మ్యాచ్ కోసం ఆమె లక్నోకు వచ్చినట్లు తెలుస్తోంది. లక్నో ఎయిర్‌పోర్ట్‌లో సారా టెండూల్కర్‌ను చూసిన మీడియా ప్రతినిధులు.. ఎవరికి సపోర్ట్ చేస్తారంటూ ఆమెను ప్రశ్నించారు. గుజరాత్ టైటాన్స్ జట్టుకా..? లేక తన తమ్ముడు అర్జున్ టెండూల్కర్ ప్రాతినిధ్యం వహిస్తున్న లక్నో సూపర్ జెయింట్స్ టీమ్‌కు మద్దతు తెలుపుతారా? అని ప్రశ్నించారు. సారా టెండూల్కర్ మాత్రం సమాధానం చెప్పకుండా చిరునవ్వుతో వారికి దూరంగా వెళ్లిపోయింది. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్ కాగా.. నెటిజన్లు తమదైన శైలిలో కామెంట్ చేస్తున్నారు. తన ప్రియుడు శుభ్‌మన్ గిల్ కోసమే సారా టెండూల్కర్ లక్నోకు వచ్చిందని, గుజరాత్ టైటాన్స్‌కే మద్దతు తెలుపుతుందని కామెంట్ చేస్తున్నారు. తమ్ముడు జట్టు అయిన లక్నో సూపర్ జెయింట్స్‌కు సపోర్ట్ చేసేందుకు అతను ఏమైనా తుది జట్టులో ఆడుతాడా? అని ప్రశ్నిస్తున్నారు. శుభ్‌మన్ గిల్ కెప్టెన్సీలోని గుజరాత్ టైటాన్స్‌కు మద్దతు తెలిపేందుకే సారా లక్నోకు వచ్చిందని, లేకుంటే తన తమ్ముడు ప్రాతినిథ్యం వహిస్తున్న లక్నో సూపర్ జెయింట్స్‌కు మద్దతు తెలుపుతానని మీడియాకు తెలిపేదని ఫ్యాన్స్ అంటున్నారు. ఏది ఏమైనా సొంత తమ్ముడికి సారా టెండూల్కర్ షాకిచ్చిందని, తమ్ముడు అర్జున్ టెండూల్కర్ కంటే ప్రియుడు శుభ్‌మన్ గిల్ ఎక్కువయ్యాడని కామెంట్ చేస్తున్నారు. సారా టెండూల్కర్, శుభ్‌మన్ గిల్ పీకల్లోతు ప్రేమలో ఉన్నట్లు గత కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. అయితే ఈ ఇద్దరూ తమ ప్రేమ విషయంపై ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. ఈ వార్తలను కూడా ఖండించలేదు. ఐపీఎల్ 2026 సీజన్‌లో అర్జున్ టెండూల్కర్ లక్నో సూపర్ జెయింట్స్‌కు ప్రాతినిథ్యం వహిస్తున్నాడు. వరుసగా రెండు మ్యాచ్‌ల్లో గెలిచిన లక్నో ఆదివారం సొంతగడ్డపై గుజరాత్ టైటాన్స్‌తో తలపడనుంది. శుక్రవారం సారా టెండూల్కర్ లక్నో ఎయిర్‌పోర్ట్‌లో కనిపించడంతో ఈ మ్యాచ్ కోసమే సారా వచ్చిందని అంతా అనుకుంటున్నారు. కానీ ఆమె రాకపై ఎలాంటి క్లారిటీ లేదు. బహుషా అర్జున్ సతీమణి, తన మరదలుకు తోడుగా వచ్చి ఉంటుందని, అనవసర పుకార్లు పుట్టించవద్దని సచిన్ ఫ్యాన్స్ కోరుతున్నారు.

# ఆర్సీబీకి కొత్త రోల్ మోడల్ సత్తా వైభవ్ సూర్యవంశీ!

వైభవ్ సూర్యవంశీ.. భారత క్రికెట్ ఆకాశంలో ధ్రువతారలా మెరుస్తున్న 15 ఏళ్ల వండర్ కిడ్. ఒక్క ఏడాదిలోనే ప్రపంచ క్రికెట్ చూపు తనవైపు తిప్పుకున్న ఈ కుర్రాడు ప్రస్తుతం రాజస్థాన్ రాయల్స్ జట్టులో ఉన్నాడు. అయితే భవిష్యత్తులో వైభవ్ ఏ జట్టుకు ఆడనున్నాడు? రాజస్థాన్‌లోనే కొనసాగుతాడా లేక మరేదైనా పెద్ద టీమ్ అతడిని ఎగరేసుకుపోతుందా? అన్న చర్చ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అయ్యింది. ముఖ్యంగా వైభవ్ తర్వాతి మకాం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు కావచ్చని వినిపిస్తున్న వార్తలు ఫ్యాన్స్‌లో ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. బీహార్ రాజధాని పాట్నాలో జెనెక్స్ అకాడమీ నడుపుతున్న మనీష్ ఓజా దగ్గరే వైభవ్ క్రికెట్ ఓనమాలు నేర్చుకున్నాడు. వైభవ్ టాలెంట్ గురించి మనీష్‌కు తెలిసినంతగా ఎవరికీ తెలియదు. తాజాగా టీవీ9కి ఇచ్చిన ఎక్స్‌క్లూజివ్ ఇంటర్వ్యూలో మనీష్ ఓజా ఒక ఆసక్తికరమైన విషయాన్ని వెల్లడించారు. భవిష్యత్తులో విరాట్ కోహ్లీ ఐపీఎల్ నుంచి తప్పుకుంటే, ఆర్సీబీకి ఒక కొత్త రోల్ మోడల్ కావాలని, ఆ స్థానాన్ని భర్తీ చేసే సత్తా వైభవ్ సూర్యవంశీకి మాత్రమే ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. బ్రాండ్ వాల్యూ పరంగా కోహ్లీ ఇమేజ్‌ను కొనసాగించే సత్తా వైభవ్‌కు ఉందని ఆయన చెప్పుకొచ్చారు. 2028 సీజన్ కంటే ముందు జరిగే మెగా వేలంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు వైభవ్ కోసం సర్వశక్తులు ఒడ్డుతుందని కోచ్ మనీష్ ఓజా జోస్యం చెప్పారు. "ప్రతి టీమ్‌కు ఒక బ్రాండ్ అంబాసిడర్ కావాలి. రాజస్థాన్ రాయల్స్‌లో వైభవ్, యశస్వి బ్యాటింగ్ చేసినంత సేపు టీవీ చూసి తర్వాత ఆపేసే వారు చాలా మంది ఉన్నారు. చెన్నైలో ధోనీ తర్వాత టీమ్‌ను ఎవరు చూస్తారు? అందుకే ఆర్సీబీ తన భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వైభవ్‌ను కొనుగోలు చేసేందుకు ఎంతకైనా తెగిస్తుంది" అని ఆయన వ్యాఖ్యానించారు. కోచ్ మాటలు వినడానికి ఆసక్తికరంగా ఉన్నా.. క్షేత్రస్థాయిలో ఇది అంత సులభం కాదు. ఏ జట్టు అయినా తమ వద్ద ఉన్న అత్యుత్తమ ఆటగాళ్లను వదులుకోవడానికి ఇష్టపడదు. ముఖ్యంగా రాజస్థాన్ రాయల్స్ వైభవ్ సూర్యవంశీ లాంటి అరుదైన ప్రతిభను వెలికితీసి అతనికి గుర్తింపు తెచ్చింది. మెగా వేలం నిబంధనల ప్రకారం ప్రతి టీమ్ 4 నుంచి 6 మంది ఆటగాళ్లను రిటైన్ చేసుకునే అవకాశం ఉంటుంది. రాజస్థాన్ ఖచ్చితంగా వైభవ్‌ను రిటైన్ చేసుకునేందుకే మొగ్గు చూపుతుంది. వైభవ్ కూడా ఒకవేళ తనకు తానుగా రిలీజ్ చేయమని కోరితే తప్ప, అతను జట్టును వీడే అవకాశం లేదు. ప్రస్తుతం వైభవ్ సూర్యవంశీ వయస్సు కేవలం 15 ఏళ్లే. అంటే అతని ముందు సుదీర్ఘమైన కెరీర్ ఉంది. 2027 చివరిలో జరిగే మెగా వేలం నాటికి వైభవ్ మరింత రాటుదేలే అవకాశం ఉంది. అప్పుడు అతని ధర రూ.10 నుంచి 12 కోట్ల పైమాటే ఉంటుందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మరి ఆర్సీబీ ఆశలు నెరవేరుతాయా? లేదా రాజస్థాన్ తన స్టార్ ప్లేయర్‌ను భద్రంగా కాపాడుకుంటుందా? అనేది వేచి చూడాలి.



# అరుంధతి చౌదరికి స్వర్ణం



భారత క్రీడారంగంలో మరో ధ్రువతార మెరిసింది. అడ్డంకులు ఎన్ని ఎదురైనా, సంకల్పం బలంగా ఉంటే విజయం వరిస్తుందని రాజస్థాన్‌కు చెందిన బాక్సర్ అరుంధతి చౌదరి నిరూపించారు. మంగోలియాలోని ఉలాన్‌బాటర్ వేదికగా జరిగిన ఆసియా బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో ఆమె స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుని దేశ ఖ్యాతిని ఖండాంతరాలకు చాటారు. ముఖ్యంగా మూడేళ్ల పాటు గాయంతో పోరాడి, రింగుకు దూరమైన తర్వాత ఆమె సాధించిన ఈ విజయం క్రీడాకారులకు గొప్ప స్ఫూర్తినిస్తోందనే చెప్పాలి. అరుంధతి గెలుపుతో ఆమె స్వగ్రామమైన కోటలో పండుగ వాతావరణం నెలకొంది. మంగోలియాలో జరుగుతున్న ఆసియా బాక్సింగ్ ఎలైట్ ఛాంపియన్‌షిప్‌లో అరుంధతి చౌదరి అద్భుతమైన ఫామ్‌ను కనబరిచారు. గురువారం 70 కేజీల ఫైనల్ మ్యాచ్‌లో ఆమె ప్రత్యర్థి బక్త్? సెడిష్? (కజకిస్థాన్?)పై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించి 4-1 స్కోరుతో ఘనవిజయం సాధించారు. కజకిస్థాన్ వంటి బలమైన దేశాల నుంచి వచ్చిన బాక్సర్లను ఓడించి పసిడి పతకాన్ని ముద్దాడటం సామాన్యమైన విషయం కాదు. నిఖత్ జరీన్, లవ్లీనా బోర్గోహైన్ వంటి వరల్డ్ ఛాంపియన్లతో కూడిన భారత జట్టులో అరుంధతి తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నారు. అరుంధతి ప్రయాణం పూల బాట ఏమీ కాదు. మణికట్టుకు తీవ్రమైన గాయం కావడంతో ఆమె దాదాపు మూడేళ్ల పాటు బాక్సింగ్ రింగుకు దూరమయ్యారు. ఈ క్రమంలో ముంబయిలో ఆమెకు రెండు సార్లు శస్త్రచికిత్సలు జరిగాయి. వైద్యుల పర్యవేక్షణలో ఉంటూ మానసిక ధైర్యాన్ని కోల్పోకుండా ఆమె చేసిన పోరాటాన్ని ఆమె తండ్రి సురేష్ చౌదరి వనవాసంతో పోల్చారు. గాయం నుంచి కోలుకున్న కేవలం ఆరు నుంచి ఎనిమిది నెలల కాలంలోనే ఆమె మళ్లీ ఫామ్?లోకి రావడం విశేషం. పట్టుదలే ఆమెను మళ్లీ ఛాంపియన్‌గా మార్చింది. అరుంధతి స్వర్ణం గెలిచిన వార్త తెలియగానే కోటలోని ఆమె నివాసం వద్ద కోలాహలం మొదలైంది. ఈ విజయం గురించి ఆమె తల్లిదండ్రులు మాట్లాడుతూ ఎంతో భావోద్వేగానికి గురయ్యారు. "నా కూతురు రాజస్థాన్‌కు మాత్రమే కాదు, దేశం మొత్తానికి గర్వకారణంగా నిలిచింది" అని తండ్రి సురేష్ చౌదరి ఆనందం వ్యక్తం చేశారు. ఆసియా స్థాయిలో ఇంతటి పోటీని ఎదుర్కొని గెలవడం గర్వంగా ఉందన్నారు. ఆమె తల్లి సునీతా చౌదరి మాట్లాడుతూ నేటి కాలంలో కుమారుల కంటే కుమార్తెలే దేశానికి ఎక్కువ కీర్తిని తీసుకువస్తున్నారని గర్వంగా చెప్పారు.

శనివారం, ఏప్రిల్11, 2026 | హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక | 12


# తెలుగులో క్రేజీ బ్యూటీ..

సినిమాల్లో ఎంతో మంది హీరోయిన్స్ తక్కువ సినిమాలతోనే ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నారు. మంచి సినిమా పడితే స్టార్స్ గా మారిపోవాలని హీరోయిన్స్ ప్రయత్నిస్తున్నారు. దాంతో మంచి ఛాన్స్ దొరికితే తమ టాలెంట్ మొత్తం చూపించడానికి, అలాగే ఎలాంటి సాహసమైన చేయడానికి హీరోయిన్స్ రెడీ అవుతున్నారు.వరుసగా సినిమాలు చేసి ఆ తర్వాత అవకాశాలు లేక సోషల్ మీడియాతోనే గడిపేస్తున్న హీరోయిన్స్ చాలా మంది ఉన్నారు. వారిలో ఈ అమ్మడు ఒకరు. ఈ చిన్నది చేసింది 12 సినిమాలు కానీ హిట్స్ మాత్రం ఒకటి రెండు మాత్రమే.. హిందీలోనూ ట్రై చేసింది కానీ .. అక్కడా లాభం లేకుండా పోయింది.వరుసగా సినిమాలు చేసి ఆ తర్వాత అవకాశాలు లేక సోషల్ మీడియాతోనే గడిపేస్తున్న హీరోయిన్స్ చాలా మంది ఉన్నారు. వారిలో ఈ అమ్మడు ఒకరు. ఈ చిన్నది చేసింది 12 సినిమాలు కానీ హిట్స్ మాత్రం ఒకటి రెండు మాత్రమే.. హిందీలోనూ ట్రై చేసింది కానీ .. అక్కడా లాభం లేకుండా పోయింది.అవకాశాలు లేక తన గ్లామర్ తో దర్శక నిర్మాతలను ఆకర్షిస్తున్న ఈ అమ్మడు ఎవరో కాదు.. తెలుగులో చేసిన మొదటి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. తన అందం, అభినయంతో కట్టిపడేసింది. కానీ



ఆతర్వాత అంతగా సక్సెస్ అందుకోలేకపోయింది. వరుసగా సినిమాలు చేసినప్పటికీ అంతగా హిట్స్ అందుకోలేదు.అవకాశాలు లేక తన గ్లామర్ తో దర్శక నిర్మాతలను ఆకర్షిస్తున్న ఈ అమ్మడు ఎవరో కాదు.. తెలుగులో చేసిన మొదటి సినిమాతోనే మంచి విజయాన్ని అందుకుంది. తన అందం, అభినయంతో కట్టిపడేసింది. కానీ ఆతర్వాత అంతగా సక్సెస్ అందుకోలేకపోయింది. వరుసగా సినిమాలు చేసినప్పటికీ అంతగా హిట్స్ అందుకోలేదు.ఆమె ఎవరో కాదు బోల్డ్ బ్యూటీ సీరత్ కపూర్. శర్వానంద్ హీరోగా నటించిన రన్ రాజా రన్ సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది.ఆతర్వాత ఈ అమ్మడు బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో మెప్పించింది. ఆతర్వాత తెలుగులో ఎక్కడా కనిపించలేదు ఈ చిన్నది.ఆమె ఎవరో కాదు బోల్డ్ బ్యూటీ సీరత్ కపూర్. శర్వానంద్ హీరోగా నటించిన రన్ రాజా రన్ సినిమాతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది.ఆతర్వాత ఈ అమ్మడు బ్యాక్ టు బ్యాక్ సినిమాలతో మెప్పించింది. ఆతర్వాత తెలుగులో ఎక్కడా కనిపించలేదు ఈ చిన్నది.ఈ ముద్దుగుమ్మకు అనుకున్నంతగా గుర్తింపు రాలేదు. దీంతో అవకాశాలు సైతం తగ్గిపోయాయి. స్పెషల్ సాంగ్స్ కూడా చేసింది కానీ అంతగా గుర్తింపు రాలేదు. అయితే ఈ హీరోయిన్ ఇప్పుడు సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ అయ్యింది. బాలీవుడ్ ఇండస్ట్రీలో కొరియోగ్రాఫర్ గా చేసిన సీరత్ కపూర్.. ఆ తర్వాత నటనపై ఆసక్తితో హీరోయిన్ గా అడుగుపెట్టింది.ఈ ముద్దుగుమ్మకు అనుకున్నంతగా గుర్తింపు రాలేదు. దీంతో అవకాశాలు సైతం తగ్గిపోయాయి. స్పెషల్ సాంగ్స్ కూడా చేసింది కానీ అంతగా గుర్తింపు రాలేదు. అయితే ఈ హీరోయిన్ ఇప్పుడు సోషల్ మీడియాలో ఫుల్ యాక్టివ్ అయ్యింది. బాలీవుడ్ ఇండస్ట్రీలో కొరియోగ్రాఫర్ గా చేసిన సీరత్ కపూర్.. ఆ తర్వాత నటనపై ఆసక్తితో హీరోయిన్ గా అడుగుపెట్టింది.

# వదినపై రూ.2 కోట్ల పరువు నష్టం దావా వేసిన హన్సిక.



సినీ నటి హన్సిక మోత్వానీ కుటుంబంలో తలెత్తిన అంతర్గత విభేదాలు ఇప్పుడు మరోసారి కోర్టు మెట్లెక్కాయి. తనపై, తన కుటుంబ సభ్యులపై అసత్య ఆరోపణలు చేస్తూ, తమ ప్రతిష్టను భంగపరుస్తున్నారనే కారణంతో హన్సిక తన వదిన నాన్సీ జేమ్స్‌పై రూ.2 కోట్ల పరువు నష్టం దావా వేశారు. ఈ వ్యవహారం ప్రస్తుతం చిత్ర పరిశ్రమలో హాట్ టాపిక్‌గా మారింది.హన్సిక సోదరుడు ప్రశాంత్ మోత్వానీ భార్య నాన్సీ జేమ్స్ గత కొంతకాలంగా సోషల్ మీడియా వేదికగా హన్సిక కుటుంబంపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. తన అత్తగారి ఇంట్లో గృహహింసకు గురయ్యానని, మానసిక వేధింపులు ఎదుర్కొన్నానని ఆమె పలుమార్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆరోపణలు నెట్టింట వైరల్ కావడంతో హన్సిక ఇమేజ్‌పై ప్రభావం పడింది.హన్సిక సోదరుడు ప్రశాంత్ మోత్వానీ భార్య నాన్సీ జేమ్స్ గత కొంతకాలంగా సోషల్ మీడియా వేదికగా హన్సిక కుటుంబంపై తీవ్ర విమర్శలు చేస్తున్నారు. తన అత్తగారి ఇంట్లో గృహహింసకు గురయ్యానని, మానసిక వేధింపులు ఎదుర్కొన్నానని ఆమె పలుమార్లు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆరోపణలు నెట్టింట వైరల్ కావడంతో హన్సిక ఇమేజ్‌పై ప్రభావం పడింది.ఈ ఆరోపణలను హన్సిక వర్గం తీవ్రంగా ఖండించింది. కేవలం డబ్బు వసూలు చేయాలనే దురుద్దేశంతోనే నాన్సీ ఇలాంటి తప్పుడు ప్రచారం చేస్తున్నారని హన్సిక కోర్టును ఆశ్రయించారు. తమ సెలబ్రిటీ హోదాను అడ్డం పెట్టుకుని బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడుతున్నారని ఆమె ఆరోపించారు.ఈ ఆరోపణలను హన్సిక వర్గం తీవ్రంగా ఖండించింది. కేవలం డబ్బు వసూలు చేయాలనే దురుద్దేశంతోనే నాన్సీ ఇలాంటి తప్పుడు ప్రచారం చేస్తున్నారని హన్సిక కోర్టును ఆశ్రయించారు. తమ సెలబ్రిటీ హోదాను అడ్డం పెట్టుకుని బ్లాక్‌మెయిలింగ్‌కు పాల్పడుతున్నారని ఆమె ఆరోపించారు. సోషల్ మీడియాలో నాన్సీ పోస్ట్ చేసిన వీడియోలు తన తల్లిని, కుటుంబాన్ని మానసిక వేదనకు గురిచేశాయని ఆమె పేర్కొన్నారు. ఈ కేసును విచారించిన న్యాయస్థానం నాన్సీ జేమ్స్‌కు కీలక ఆదేశాలు జారీ చేసింది. హన్సిక కుటుంబంపై ఎలాంటి అవమానకర వ్యాఖ్యలు చేయవద్దని హెచ్చరించింది. సోషల్ మీడియాలో నాన్సీ పోస్ట్ చేసిన వీడియోలు త సోషల్ మీడియాలో నాన్సీ పోస్ట్ చేసిన వీడియోలు తన తల్లిని, కుటుంబాన్ని మానసిక వేదనకు గురిచేశాయని ఆమె పేర్కొన్నారు. ఈ కేసును విచారించిన న్యాయస్థానం నాన్సీ జేమ్స్‌కు కీలక ఆదేశాలు జారీ చేసింది. హన్సిక కుటుంబంపై ఎలాంటి అవమానకర వ్యాఖ్యలు చేయవద్దని హెచ్చరించింది.అంతేకాకుండా, ఇప్పటికే సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేసిన వివాదాస్పద వీడియోలను, పోస్ట్‌లను తక్షణమే తొలగించాలని స్పష్టం చేసింది. హన్సిక సోదరుడు ప్రశాంత్ కూడా ఈ విషయంలో తన చెల్లెలికి మద్దతుగా నిలుస్తూ, తన భార్య చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని తెలిపారు.ˇన తల్లిని, కుటుంబాన్ని మానసిక వేదనకు గురిచేశాయని ఆమె పేర్కొన్నారు. ఈ కేసును విచారించిన న్యాయస్థానం నాన్సీ జేమ్స్‌కు కీలక ఆదేశాలు జారీ చేసింది. హన్సిక కుటుంబంపై ఎలాంటి అవమానకర వ్యాఖ్యలు చేయవద్దని హెచ్చరించింది.అంతేకాకుండా, ఇప్పటికే సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేసిన వివాదాస్పద వీడియోలను, పోస్ట్‌లను తక్షణమే తొలగించాలని స్పష్టం చేసింది. హన్సిక సోదరుడు ప్రశాంత్ కూడా ఈ విషయంలో తన చెల్లెలికి మద్దతుగా నిలుస్తూ, తన భార్య చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని తెలిపారు. ప్రస్తుతం ఈ న్యాయపోరాటం కొనసాగుతోంది. కోర్టు తుది తీర్పు ఏమిటి? నాన్సీ జేమ్స్ దీనిపై ఎలా స్పందిస్తారు? అనేది వేచి చూడాలి. అంతేకాకుండా, ఇప్పటికే సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేసిన వివాదాస్పద వీడియోలను, పోస్ట్‌లను తక్షణమే తొలగించాలని స్పష్టం చేసింది. హన్సిక సోదరుడు ప్రశాంత్ కూడా ఈ విషయంలో తన చెల్లెలికి మద్దతుగా నిలుస్తూ, తన భార్య చేస్తున్న ఆరోపణల్లో వాస్తవం లేదని తెలిపారు. ప్రస్తుతం ఈ న్యాయపోరాటం కొనసాగుతోంది. కోర్టు తుది తీర్పు ఏమిటి? నాన్సీ జేమ్స్ దీనిపై ఎలా స్పందిస్తారు? అనేది వేచి చూడాలి.




# రామ్ గోపాల్ వర్మకు ఏమైంది. షాకింగ్ లుక్‌లో సంచలన దర్శకుడు

సంచలన దర్శకుడు రామ్ గోపాల్ వర్మ తన సినిమాలతో ఎంతో మంది అభిమానులను సొంతం చేసుకున్నారు. ఆర్జీవీ తన సినిమాలతో యూత్ ను తెగ ఆకట్టుకున్నాడు. ఆర్జీవీ సినిమాలు వస్తున్నాయంటే చాలు ఫ్యాన్స్ పూనకాలతో ఊగిపోతారు. ఒకప్పుడు ఆర్జీవీ సినిమాలకు ఇండస్ట్రీని ఊపేశాయి. కానీ ఇప్పుడు ఆయన ట్రాక్ మార్చి సినిమాలు చేస్తున్నారు. రామ్ గోపాల్ వర్మ బయోపిక్ కథలను తెరకెక్కించి ప్రేక్షకులను మెప్పించారు. అలాగే కొన్ని బోల్డ్ సినిమాలను కూడా తెరకెక్కించిఆకట్టుకుంటున్నారు. శివ సినిమాతో ఇండస్ట్రీని షేక్ చేసిన ఆర్జీవీ.. మళ్లీ అలాంటి సినిమా చేసి మెప్పించాలని ఆర్జీవీ ఫ్యాన్స్ కోరుకుంటున్నారు. తాజాగా ఆర్జీవీ 63వ పడిలోకి అడుగుపెట్టారు.జోడీ సెట్.. పెద్ది సినిమాలో చరణ్‌తో స్పెషల్ సాంగ్ చేసేది ఈ అమ్మడేనటఏప్రిల్ 7న ఆర్జీవీ 63వ పుట్టిన రోజు జరుపుకున్నారు. ఇదిలా ఉంటే ఆర్జీవీ తాజా లుక్ అభిమానులకు షాక్ ఇస్తుంది. అప్పుడు ఫుల్ ఎనర్జీతో , స్టైలిష్ లుక్ లో కనిపించే ఆర్జీవీ.. తాజాగా షాకింగ్ లుక్ లో కనిపించారు. ఫిట్ గా ఉండే రామ్ గోపాల్ వర్మ.. బక్క చిక్కిపోయి కనిపించారు. దాంతో అభిమానుల్లో ఆందోళన మొదలైంది. ఆర్జీవీ ఏదైనా డైట్ ఫాలో అవుతున్నారా.? లేక ఏదైనా హెల్త్ ఇష్యూస్ ఉన్నాయా.? అని అభిమానులు చర్చించుకుంటున్నారు.రామ్ గోపాల్ వర్మ లేటెస్ట్ లుక్ కు సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. కాగా ఏప్రిల్ 7న ఆర్జీవీ పుట్టిన రోజున పలువురు సినీ ప్రముఖులు, అభిమానులు, నెటిజన్లు ఆయనకు బర్త్ డే విషెస్ తెలిపారు. మరో వైపు ఆర్జీవీ కూడా తన పుట్టిన రోజు సందర్భంగా ఎక్స్ లో ఒక ఇంట్రెస్టింగ్ పోస్ట్ షేర్ చేశారు. ఈ రోజు నేను నా చావుకు మరో ఏడాది దగ్గరయ్యానంటూ పోస్ట్ చేశారు. అందువల్ల మీకు సంతోషం కలిగించే మరే ఇతర కారణాల కోసమైతే తప్ప.. ఈ రోజును వేడుకలా జరుపుకోవద్దు! ధన్యవాదాలు.. అంటూ రామ్ గోపాల్ వర్మ రాసుకొచ్చారు.



# డెకాయిట్ సినిమా రివ్యూ

అణగారిన వర్గానికి చెందిన యువకుడు హరి దాస్ అలియాస్ రోమియో (అడివి శేష్).. అగ్ర వర్ణానికి చెందిన సరస్వతి అలియాస్ జూలియట్ (మృణాల్ ఠాకూర్) గాఢంగా ప్రేమించుకుంటారు. ఒకరికొకరు ప్రాణంగా బతుకుతున్న క్రమంలో, అనుకోని పరిస్థితుల్లో ఓ హత్య కేసులో హరి జైలు పాలవుతాడు. ఆశ్చర్యకరంగా హరినే ఆ నేరం చేశాడని నమ్మించి అతనికి శిక్ష పడేలా చేస్తుంది సరస్వతి. ప్రాణంగా ప్రేమించిన అతన్ని ఆమె ఎందుకు జైలుకు పంపింది..? తనను మోసం చేసిన సరస్వతిపై హరి ఎలా పగ తీర్చుకున్నాడు..? అసలు సరస్వతి గతం ఏంటి..? చివరికి వీళ్ళ జీవితాలు ఎలాంటి మలుపు తిరిగాయి..? అన్నదే ఈ చిత్ర కథ..కథనం:అడివి శేష్ సినిమా అంటే రొటీన్ గా ఉండదనే నమ్మకం ఉంది. డెకాయిట్ విషయంలో ఇదే జరిగింది. శేష్ గత సినిమాలతో పోలిస్తే ఇది వీక్ సినిమా కానీ నిరాశ పరచదు. కథ పరంగా రొటీన్ ఇది.. కానీ స్క్రీన్ ప్లే కాస్త కొత్తగా ఉంది. ముఖ్యంగా మొదటి అరగంట చాలా నచ్చింది. ఎమోషన్స్ తో కూడిన ఒక బలమైన పాయింట్ ను దర్శకుడు షానియల్ డియో ఎంచుకున్నాడు. ఫ్లాష్ బ్యాక్ ఎపిసోడ్స్, హీరోయిన్ కోణంలో వచ్చే సన్నివేశాలను తెరపై బాగా ప్రెజెంట్ చేశాడు. అయితే కథనంలో వచ్చే ట్విస్టులు ఆశించిన స్థాయిలో థ్రిల్ చేయవు.ఆర్ట్ ఫిల్మ్ తరహాలో సాగడం వల్ల రెగ్యులర్ మాస్ ప్రేక్షకులకు ఈ సినిమా ఏ మేరకు కనెక్ట్ అవుతుందనేది చూడాలి.శేష్ గత సినిమాల్లో మేజర్ ప్లస్ స్క్రీన్ ప్లే.. కానీ డెకాయిట్ లో ఆ పేస్ మిస్ అయింది. క్లైమాక్స్ ఏదో ట్రై చేశారు కానీ పాతికేళ్ల నాటి శ్రీకాంత్ సినిమా గుర్తుకొస్తుంది. అడివి శేష్ ఫస్ట్ టైమ్ కమర్షియల్ హీరోగా ట్రై చేశాడు.. కానీ వీటికంటే డిఫరెంట్ సినిమాలే ఈయనకు బాగా సూట్ అవుతాయి. సెకండ్ హాఫ్ లో గ్రాఫ్ కాస్త పడిపోయినప్పటికీ, అక్కడక్కడా కొన్ని సన్నివేశాలు స్లో అయినా.. క్లైమాక్స్ లోని ఎమోషనల్ సీన్స్ తో కథనాన్ని ముగించిన తీరు మెప్పిస్తుంది. లాజిక్స్ పక్కనపెడితే మేకింగ్ అండ్ టేకింగ్ పరంగా దర్శకుడు సక్సెస్ అయ్యాడు. కాకపోతే ప్రకాష్ రాజ్, అనురాగ్ కశ్యప్ లాంటి స్టార్ కాస్ట్ ఉన్నా కూడా పెద్దగా వాడుకోలేదు.నటీనటులు:అడివి శేష్ తన మార్క్ నటనతో ఈ సినిమాను భుజాన వేసుకున్నాడు. రెండు విభిన్నమైన గెటప్స్ లో అదరగొట్టాడు. యాక్షన్ సీన్స్, డైలాగ్ డెలివరీ, బాడీ లాంగ్వేజ్ తో తన పాత్రకు ప్రాణం పోశాడు. మృణాల్ ఠాకూర్ హోమ్లీ లుక్ లో అందంగా కనిపించడమే కాకుండా, తన నటనతో ఎమోషన్స్ ను అద్భుతంగా పలికించింది. వీరిద్దరి మధ్య కెమిస్ట్రీ తెరపై చాలా నేచురల్ గా పండింది. బాలీవుడ్ డైరెక్టర్ అనురాగ్ కశ్యప్ నటన చాలా రియలిస్టిక్ గా ఉండి సర్ ప్రైజ్ చేస్తుంది. విలక్షణ నటుడు ప్రకాష్ రాజ్ తన అనుభవాన్ని రంగరించిమెప్పించగా, సునీల్ తదితరులు తమ పాత్రల పరిధి మేర నటించి ఆకట్టుకున్నారు.టెక్నికల్ టీం:భీమ్స్ సిసిరోలియో సంగీతం సినిమాకు మరో ప్లస్ పాయింట్. ముఖ్యంగా క్లైమాక్స్ ఎమోషనల్ సీన్స్ లో ఆయన ఇచ్చిన బ్యాక్ గ్రౌండ్ స్కోర్ సినిమా స్థాయిని పెంచింది. సాంకేతికంగా సినిమా చాలా రిచ్ గా ఉంది. దనుష్ భాస్కర్ అందించిన సినిమాటోగ్రఫీ ఈ చిత్రానికి ప్రధాన బలం. ప్రతి ఫ్రేమ్ చాలా కలర్ ఫుల్ గా, కథలోని మూడ్ కి తగ్గట్టుగా సాగింది. కోదాటి పవన్ కళ్యాణ్ ఎడిటింగ్ పర్వాలేదు. సుప్రియ యార్లగడ్డ, సునీల్ నారంగ్ ల నిర్మాణ విలువలలో ఎక్కడా రాజీ పడలేదు, ప్రొడక్షన్ వాల్యూస్ చాలా బాగున్నాయి.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com